RNI No. APTEL/2008/23088

తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

EDITOR :Boorla Venkatesham KARIMNAGAR VOLUME:18 ISSUE:127 SATURDAY ,OCTOBER 17,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :127 శనివారం, అక్టోబర్ 17, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



ఎమ్మెల్సీ పోరులో ముక్కోణపు వ్యూహం.!



కాంగ్రెస్ ముందడుగు.. బిఆర్ఎస్, బిజెపిల వ్యూహాత్మక వేచిచూత..!

ఎత్తులకు పైఎత్తులు.. పట్టభద్రుల ఓటరు నాడిపైనే ప్రధాన పార్టీల దృష్టి.!

తెలంగాణ పత్రిక ప్రత్యేక రాజకీయ విశ్లేషణ స్పెషల్ స్టోరీ:

తెలంగాణ రాజకీయాల్లో రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమరం రోజురోజుకూ మరింత ఆసక్తికరంగా మారుతోంది. శాసనమండలిలో తమ బలాన్ని నిరూపించుకోవడానికి ప్రధాన రాజకీయ పక్షాలైన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలు సరికొత్త వ్యూహాలకు పదును మిగతా2లో



తెలంగాణకు మరో దిగ్గజ కంపెనీ

- సీఎం రేవంత్ రెడ్డితో సమావేశమైన హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ప్రతినిధులు
- జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్లతో ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదన
- ఈ కేంద్రం ద్వారా 4,275 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడి
- అనుమతులు వేగంగా జారీ చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్
- తెలంగాణలో కార్ల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని హ్యుందాయ్‌కు ఆహ్వానం

తెలంగాణ పత్రిక :తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రాబోతోంది. ప్రపంచ ప్రసిద్ధ ఆటోమొబైల్ దిగ్గజం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా, రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్ల వ్యయంతో అత్యాధునిక రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ మిగతా2లో

రాష్ట్రంలో కరవు ఛాయలు



తాగు, సాగునీటి ఎద్దడిపై సర్కార్ ప్రత్యామ్నాయ ప్రణాళికలు..!

సింగూర్‌లో డిసెంబర్ వరకే సరిపడా నిల్వలు!

నీటి లభ్యత ఉన్న చోట ఒక తడి నీరు

మిషన్ భగీరథ కోసం అదనపు పంపులు

మెట్రో పాలిటన్‌లో 3 లక్షల కనెక్షన్లపై ప్రభావం

తెలంగాణ పత్రిక :ఎల్‌నినో కారణంగా తెలంగాణలో రానున్న రోజుల్లో తీవ్ర నీటి ఎద్దడి తప్పేలా లేదు! దీంతో గడ్డు పరిస్థితులను ఎదుర్కొనేందుకు వివిధ 2లో



విదేశీ బొగ్గు కొనుగోళ్లలో కుంభకోణం జరుగుతోంది

బీఆర్ఎస్ నేత కేటీఆర్ ధ్వజం

తెలంగాణ పత్రిక ప్రతినిధి: విదేశీ బొగ్గు కొనుగోళ్లపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. తాము విచారణకు సిద్ధమన్నారు. బొగ్గు వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రభుత్వానికి ముందు చూపు లేని కారణంగానే కరెంటు, నీటి సమస్య వచ్చిందని ఆరోపించారు. నర్సంపేట పర్యటనలో ఉన్న కేటీఆర్.. నిన్న బీఆర్ఎస్ పార్టీపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలపై స్పందించారు. సింగరేణిలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కుంభకోణాలకు పాల్పడిందని ఆరోపించారు. విదేశీ బొగ్గు కొనుగోళ్లపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. నర్సంపేట నియోజకవర్గ నేతల సమావేశంలో మాట్లాడిన కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. సింగరేణిలో చేసిన మిగతా2లో

రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేసేలా కాంగ్రెస్ వైఖరి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపాటు..!



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:

రాజ్యాంగం ప్రసాదించిన ప్రజాస్వామ్య హక్కులను ప్రతిపక్ష పార్టీలు దుర్వినియోగం చేస్తున్నాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. దేశంలో అరాచకం సృష్టించేందుకు, కేంద్ర ప్రభుత్వాన్ని దెబ్బతీసేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. పది నెలల్లో మోదీ ప్రభుత్వం కూలిపోతుందని దుష్ప్రచారం చేస్తున్నారని కిషన్ రెడ్డి ఆక్షేపించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ప్రజలు ఇచ్చిన తీర్పును మిగతా2లో



ఉత్తర తెలంగాణ ప్రజల చిరకాల కల సాకారం దసరా కానుకగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఓపీ సేవలు ప్రారంభం..!

దశలవారీగా సేవల విస్తరణ

ఎంజీఎం ఆసుపత్రిపై తగ్గనున్న రోగుల ఒత్తిడి

సరిహద్దు రాష్ట్రాల పేదలకూ కొండంత అభయం

తెలంగాణ పత్రిక ప్రతినిధి వరంగల్:


నాణ్యమైన, ఉచిత వైద్యం కోసం హైదరాబాద్ వైపు ఆశగా చూడాల్సిన అవసరం లేకుండా, వరంగల్‌లోనే కార్పొరేట్ స్థాయి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందించేందుకు బృహత్తర ఆసు పత్రి భవనం సిద్ధమైంది. విజయా దశమి పండుగ సందర్భంగా ఈ నెల 20వ తేదీ నుంచి పరిమిత స్థాయిలో ఔట్ పేషెంట్ ఓపీ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. తొలి దశలో పలు ముఖ్యమైన వైద్య విభాగాల ద్వారా సేవలు ప్రారం భించి, డిసెంబర్ నాటికి ఆసుపత్రిని పూర్తి స్థాయిలో ప్రారంభించాలనే సుదూర లక్ష్యంతో యంత్రాంగం వేగంగా అడుగులు వేస్తోంది. ఇరవై నాలుగు అంతస్తులు.. రెండు వేల రెండు వందల ఎనిమిది పడకల అత్యాధునిక వైద్య నిలయం వరంగల్, హనుమ కొండ జంట నగరాల నడిబొ డ్డున పాత సెంట్రల్ జైలు ప్రాం గణంలోని సుమారు 56 ఎకరా ల విశాలమైన స్థలంలో ఈ మహోన్నత ఆసుపత్రి రూపుదిద్దు కుంది. దాదాపు 1,150 కోట్ల రూపాయల భారీ వ్యయంతో 24 అంతస్తుల మేర నిర్మించిన ఈ భవనంలో మొత్తం 2,208 పడకలను 2లో



వరంగల్ ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికలు: జనసేన ప్రచారాన్ని ప్రారంభించిన పవన్ కల్యాణ్..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:

తెలంగాణలో జనసేన పార్టీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేసింది. ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ 'జనసేన గ్రాడ్యుయేట్ ఎక్స్‌ప్రెస్ ప్రచార రథాన్ని' హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ప్రారంభించారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం కోసం ఈ రథాన్ని వినియోగించనున్నారు. మిగతా2లో



దసరా రద్దీ దృష్ట్యా 7 వేల ప్రత్యేక బస్సులు నడుపుతున్నాం

- రేపటి నుంచి ఈ నెల 19వ తేదీ వరకు అదనపు బస్సులు
- పండుగ అనంతరం రద్దీ దృష్ట్యా ప్రత్యేక సర్వీసులు సిద్ధం చేసినట్లు వెల్లడి
- ప్రత్యేక సర్వీసుల వివరాల కోసం టోల్ ఫ్రీ నెంబర్లలో సంప్రదించాలని సూచన

వివరాలు2లో

కల్వకుంట్ల కుటుంబాన్ని గతంలో తిట్టి.. ఇప్పుడు పొగడ్తలా?

బీఆర్ఎస్ నేత జీవన్ రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆగ్రహం

పార్టీ మారగానే కల్వకుంట్ల కుటుంబం మంచిదైపోయిందా అని ప్రశ్న

బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి పార్టీ మారినంత మాత్రాన... ఒకప్పుడు ఆయన తీవ్రంగా విమర్శించిన కల్వకుంట్ల కుటుంబం ఇప్పుడు మంచిదైపోయిందా? అని ప్రశ్నించారు.



2

ఖైరతాబాద్ ఉపఎన్నికలో బలమైన అభ్యర్థిని నిలబెడతాం

- ఖైరతాబాద్ ఉపఎన్నికలో తమ పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుందన్న కవిత
- రేవంత్ పాలన పక్కన పెట్టేశారని విమర్శ
- రాబోయే ఏడెనిమిది నెలల పాటు ప్రజల్లోనే ఉంటామని వెల్లడి



తెలంగాణ పత్రిక : తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఖైరతాబాద్ అసెంబ్లీ ఉపఎన్నికపై స్పందించారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికలో తమ పార్టీ 2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

ఎమ్మెల్సీ పోరులో ముక్కోణపు వ్యూహం.!

తెలంగాణ రాజకీయాల్లో రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమరం రోజురోజుకూ మరింత ఆసక్తికరంగా మారుతోంది. శాసనమండలిలో తమ బలాన్ని నిరూపించుకోవడానికి ప్రధాన రాజకీయ పక్షాలైన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలు సరికొత్త వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికలు ముఖ్యంగా విద్యాధికులు, నిరుద్యోగులు, ఉద్యోగుల ఓట్లతో ముడిపడి ఉన్నందున ఈ పోరును ప్రధాన పార్టీలన్నీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి.

అభ్యర్థుల ప్రకటనలో అధికార పార్టీ ముందడుగు

రాబోయే ఎమ్మెల్సీ సమరంలో అధికార కాంగ్రెస్ పార్టీ అందరికంటే ముందే అభ్యర్థులను ఖరారు చేసి ప్రచార రేసులో ఒక అడుగు ముందుకు వేసింది. ముందస్తుగానే క్షేత్రస్థాయిలోకి వెళ్లి ఓటర్లతో మమేకం కావడం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణను పట్టభద్రులకు వివరించడం ద్వారా ఎన్నికల వాతావరణాన్ని తమకు అనుకూలంగా మలచుకోవచ్చనే ఆలోచనతో కాంగ్రెస్ అధిష్టానం ఉంది. అభ్యర్థుల ఎంపికతోనే సరిపెట్టకుండా, నియోజకవర్గాల వారీగా ప్రచార ప్రణాళికలను సైతం వేగవంతం చేసేందుకు సిద్ధమవుతోంది.

బిఆర్ఎస్, బిజెపిల నప్పెన్స్ వ్యూహం

మరోవైపు బిఆర్ఎస్, బిజెపి పార్టీలు అభ్యర్థుల ఎంపిక విషయంలో జాగ్రత్తగా అడుగులు వేస్తున్నాయి. ప్రత్యర్థి పార్టీల వ్యూహాలను, సామాజిక సమీకరణాలను, స్థానిక బలాబలాలను నిశితంగా పరిశీలించిన తర్వాతే తమ అభ్యర్థులను బరిలోకి దించాలని యోచిస్తున్నాయి. బిఆర్ఎస్ తన కేడర్ బలాన్ని, క్షేత్రస్థాయి నిర్మాణాన్ని నమ్ముకుని ఓటర్ల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తోంది. ఇక బిజెపి పట్టభద్రులు, యువతలో ఉన్న తన పట్టును నిలబెట్టుకుంటూ ప్రత్యామ్నాయ శక్తా ఎదిగేందుకు సరైన అభ్యర్థి కోసం కసరత్తు పూర్తిచేస్తోంది.

ఎవరి లెక్కలు వారివే.. తుది తీర్పు ఓటరుదే!

ఎమ్మెల్సీ ఎన్నికల సరళి సాధారణ ఎన్నికల కంటే భిన్నంగా ఉంటుంది. ఇక్కడ పార్టీ గుర్తు కంటే అభ్యర్థి వ్యక్తిగత ప్రతిష్ట, సామర్థ్యం, సమస్యలపై స్పందించే తీరు అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంటాయి. కాంగ్రెస్ పార్టీ ముందుగానే పోటీకి దిగి ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేస్తుంటే, బిఆర్ఎస్, బిజెపిలు సరైన సమయంలో సరైన అభ్యర్థిని రంగంలోకి దించి దెబ్బకొట్టాలని భావిస్తున్నాయి. మూడు ప్రధాన పార్టీల మధ్య పోటీ తీవ్రంగా మారనున్న నేపథ్యంలో, పట్టభద్రులు ఎవరి వైపు మొగ్గు చూపుతారనేది ఆసక్తికరంగా మారింది. ప్రచార వ్యూహాలు, ఆకర్షణీయమైన హామీలు ఎలా ఉన్నప్పటికీ, అంతిమంగా పట్టభద్రుల ఓటర్లు ఇచ్చే తీర్పే ఈ ముక్కోణపు పోరులో తుది విజేతను నిర్ణయించనుంది..

తెలంగాణకు మరో దిగ్గజ కంపెనీ..

తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రాబోతోంది. ప్రపంచ ప్రసిద్ధ ఆటోమొబైల్ దిగ్గజం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా, రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్ల వ్యయంతో అత్యాధునిక రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్ అండ్ డీ) కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు ద్వారా సుమారు 4,275 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. శుక్రవారం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ఇంజినీరింగ్ ఎండీ చాంగ్యో చో నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. ఈ భేటీ సందర్భంగా తమ పెట్టుబడి ప్రణాళికలను సీఎంకు వారు వివరించారు. జహీరాబాద్‌లో నెలకొల్పబోయే ఆర్ అండ్ డీ కేంద్రం స్వరూపం, దాని ద్వారా లభించే ఉపాధి కల్పన వివరాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలియజేశారు. హ్యుందాయ్ ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన అనుమతులను వెంటనే జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఇదే క్రమంలో, తెలంగాణలో కార్ల తయారీ ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేయాలని హ్యుందాయ్ ప్రతినిధులను ఆయన ఆహ్వానించారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అత్యంత అనుకూల వాతావరణం ఉందని, ప్రభుత్వ పరంగా అన్ని రకాల సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు. ఈ భారీ పెట్టుబడితో జహీరాబాద్ ప్రాంతం ఆటోమొబైల్ హబ్‌గా మరింత అభివృద్ధి చెందనుండంటంతో పాటు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు గణనీయంగా మెరుగుపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.

రాష్ట్రంలో కరవు ఛాయలు

ఎల్?నినో కారణంగా తెలంగాణలో రానున్న రోజుల్లో తీవ్ర నీటి ఎద్దడి తప్పేలా లేదు! దీంతో గడ్డు పరిస్థితులను ఎదుర్కొనేందుకు వివిధ శాఖల నుంచి ప్రత్యామ్నాయ మార్గాల ప్రణాళికలను ప్రభుత్వం సేకరించింది. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తలెత్తిన పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తోంది. వర్షాభావం కారణంగా సుమారు 11.18 లక్షల ఎకరాల్లోని పంటలు చేతికందే అవకాశం లేదనే అంచనాల నేపథ్యంలో? వివిధ శాఖల పరిధిలోని పరిస్థితుల నివేదికలను సేకరించి, ప్రత్యామ్నాయ చర్యలను అమలు చేసేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేసింది. గురువారం పలు శాఖల అధికారులు రాష్ట్రంలోని కరవు పరిస్థితులపై సర్కారుకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చి, పలు ప్రత్యామ్నాయాలు ప్రతిపాదించారు. గతేడాది 69.19 లక్షల ఎకరాల్లో సాగు చేసిన వరి, ఈ సంవత్సరం 57.04 లక్షల ఎకరాలకు తగ్గింది. నీటి ఎద్దడి కారణంగా పత్తి, వరి పంటలపై తీవ్ర ప్రభావం పడింది. నల్గొండ జిల్లాలో అత్యధికంగా 3.59 లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లగా, జోగులాంబ గద్వాల జిల్లాలో 1.45 లక్షల ఎకరాలు, నాగర్‌కర్నూల్ జిల్లాలో 1.42 లక్షలు, రంగారెడ్డి జిల్లాలో 1.29 లక్షల ఎకరాలపై ప్రభావం పడింది. ముఖ్యంగా 8.93 లక్షల ఎకరాల్లో పత్తి, 1.20 లక్షల ఎకరాల్లో వరి పంటలపై తీవ్ర ఒత్తిడి పడుతోంది. ఈ పరిస్థితులను అధిగమించేందుకు సూక్ష్మ సేద్యం, నూనె గింజలు, పప్పుధాన్యాల విత్తనాలపై రాయితీలు, ఉద్యానవన పంటలకు మద్దతు, కిసాన్ మేళాల నిర్వహణ తదితరాల కోసం రూ.1,986.89 కోట్ల నిధులు అవసరమని అధికారులు ప్రతిపాదించారు. దీంతో పాటు పశుసంవర్ధక శాఖ నుంచి రూ.86.39 కోట్లు అవసరమని పేర్కొన్నారు.

సింగూర్‌లో డిసెంబర్ వరకే సరిపడా నిల్వలు!

కృష్ణా బేసిన్? ప్రాజెక్టుల్లో మొత్తం 270 టీఎంసీల నిల్వ సామర్థ్యానికి గాను, ప్రస్తుతం 78.5 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. అంటే 71 శాతం లోటు ఉంది. గోదావరి నదీ పరివాహక ప్రాజెక్టుల్లో 145.7 టీఎంసీలకు 34 శాతంలో లోటుతో 96.0 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ముఖ్యంగా 29.91 టీఎంసీల సామర్థ్యం ఉన్న సింగూరు జలాశయంలో ప్రస్తుతం కేవలం 3.924 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. ఇది డిసెంబర్ వరకు మాత్రమే సరిపోతుందని అంచనా. రాష్ట్రంలోని మొత్తం చెరువుల్లో 40 శాతం వాటిలో నాలుగో వంతు కంటే తక్కువ నీరు ఉంది.

నీటి లభ్యత ఉన్న చోట ఒక తడి నీరు

ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అందుబాటులో ఉన్న నీటిని ప్రధానంగా తాగునీటి అవసరాలకు కేటాయించాలని, మిగులు ఉన్న చోట మాత్రం పంటలకు ఒక తడి సాగునీరు అందించాలని అధికారులు ప్రతిపాదించారు. సింగూరు, ఎస్సార్?ఎస్పీ, కాళేశ్వరం, మిడ్ మానేరు, జూరాల, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నుంచి నీటి విడుదలను వాయిదా వేయాలని సూచనలు చేశారు. డిండి, ఎస్సార్?ఎస్పీ ప్రాజెక్టుల పరిధిలోని ఎత్తిపోతల ద్వారా నీటి నిల్వను పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. అంతేకాకుండా టెలిమెట్రీలను ఏర్పాటు చేయాలని, కృష్ణా నది నుంచి రాష్ట్రానికి దక్కాల్సిన నీటి వాటాను పొందేందుకు ప్రయత్నాలు చేయాలని నిర్ణయించారు.

మిషన్ భగీరథ కోసం అదనపు పంపులు

రాష్ట్రంలో 34 జలాశయాల ద్వారా 24,001 గ్రామీణ ఆవాసాలకు, 145 పట్టణ స్థానిక సంస్థలకు నీటిని సరఫరా చేస్తున్నారు. సింగూరు జలాశయంలో నీటి నిల్వ 3.92 టీఎంసీలకు పడిపోవడంతో అదనపు పంపులను ఏర్పాటు చేసేందుకు రూ.84.14 కోట్ల వ్యయంతో ఓ ప్రత్యామ్నాయ ప్రణాళికను సిద్ధం చేశారు. ఏడాది పొడవునా తాగునీటి అవసరాలను తీర్చడానికి అన్ని జలాశయాల్లో తగినంత నీటిని నిల్వ ఉంచాలని, అలాగే గ్రామాల్లోని చెరువుల్లో పశువుల కోసం తగినంత నీరు ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించారు. అంతేకాకుండా అత్యవసర నీటి సరఫరా అవసరాల కోసం ప్రతి జిల్లా కలెక్టర్ దగ్గర రూ.1 కోటి నిధిని అందుబాటులో ఉంచాలని ప్రతిపాదించారు.

మెట్రో పాలిటన్?లో 3 లక్షల కనెక్షన్లపై ప్రభావం

హైదరాబాద్ మెట్రోపాలిటన్ పరిధిలో 14.5 లక్షల నల్లా కనెక్షన్ల ద్వారా 1.30 కోట్ల మందికి తాగునీరు అందుతోంది. ఈ ఏడాది డిసెంబర్ నాటికి సింగూరు, మంజీరా జలాశయాల పరిధిలోని ప్రాంతాల్లో నీటి సరఫరా కొరత ఏర్పడి, సుమారు 3 లక్షల కనెక్షన్లపై ప్రభావం చూపే అవకాశం ఉందని అంచనా. దీన్ని దృష్టిలో ఉంచుకొని మొత్తం రూ.57.55 కోట్ల వ్యయంతో 9 ప్రత్యామ్నాయ ప్రణాళికల ఆమోదానికి ప్రతిపాదనలు రూపొందిస్తున్నారు..

విదేశీ బొగ్గు కొనుగోళ్లలో కుంభకోణం జరుగుతోంది బీఆర్ఎస్ నేత కేటీఆర్ ధ్వజం

విదేశీ బొగ్గు కొనుగోళ్లపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. తాము విచారణకు సిద్ధమన్నారు. బొగ్గు వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రభుత్వానికి ముందు చూపు లేని కారణంగానే కరెంటు, నీటి సమస్య వచ్చిందని ఆరోపించారు. నర్సంపేట పర్యటనలో ఉన్న కేటీఆర్.. నిన్న బీఆర్ఎస్ పార్టీపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలపై స్పందించారు. సింగరేణిలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కుంభకోణాలకు పాల్పడిందని ఆరోపించారు. విదేశీ బొగ్గు కొనుగోళ్లపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. నర్సంపేట నియోజకవర్గ నేతల సమావేశంలో మాట్లాడిన కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. సింగరేణిలో చేసిన సోలార్ పవర్ కుంభకోణాన్ని త్వరలో బయటపెడతానని కేటీఆర్ వెల్లడించారు. తెలంగాణలో సింగరేణి సంస్థను కాదని విదేశీ బొగ్గు తెచ్చేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కమీషన్లు వస్తాయనే ఆస్ట్రేలియా నుంచి బొగ్గు కొనుగోళ్లకు యత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. కొందామంటే కరెంట్ లేదని సీఎం అబద్దాలు చెబుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కరెంట్‌ను తాము రూ.3.90కి కొంటే కుంభకోణం అన్నారని, అదే విద్యుత్‌ను రూ.15 పెట్టి కొనాలని చూస్తున్న మీరు చేసిందేమిటన్నారు.

కాళేశ్వరం నుంచి నీరు ఎత్తిపోయాలని ఆర్నెల్ల ముందే విజ్ఞప్తి చేశామన్నారు. ఉన్న నీళ్లు కిందికి పోయాయని, పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాలమూరుకూ నీళ్లు తీసుకోపోలేకపోతున్నారని విమర్శించారు. ఆంధ్రాలో జలపండగ ఉంటే ఇక్కడ కరవు ఎందుకు ఉంటుందని ప్రశ్నించారు. రాజకీయాలు పక్కనపెట్టి ప్రజలు, రైతులను ఆదుకోవాలని హితవు పలికారు.

నీటి ఎద్దడికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం

రాష్ట్రంలో నెలకొన్న నీటి ఎద్దడికి ప్రకృతి వైపరీత్యాలు కారణం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని కేటీఆర్ విమర్శించారు. ఇది కాలం తెచ్చిన కరవు కాదని కాంగ్రెస్ తెచ్చిన కరవు అని ఎక్స్ వేదికగా ఆయన వ్యాఖ్యానించారు. ఈ ఏడాది జూన్ 1 నుంచి ఇప్పటివరకు 750 టీఎంసీలకు పైగా గోదావరి నీటిని, 250 టీఎంసీల కృష్ణా జలాలను దిగువకు విడుదల చేశారని ఆరోపించారు. గోదావరి జలాలను సమర్థంగా వినియోగించుకునే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని కేటీఆర్ విమర్శించారు. కన్నెపల్లి, దేవాదుల పంపులను సక్రమంగా వినియోగించి గోదావరిపై ఉన్న రిజర్వాయర్లు, చెరువులను నింపే అవకాశం ఉన్నా పట్టించుకోలేదని కేటీఆర్ ఆరోపించారు...

ఉత్తర తెలంగాణ ప్రజల చిరకాల కల సాకారం దసరా కానుకగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఓపీ సేవలు ప్రారంభం..!

ఆసియా ఖండంలోనే ప్రభుత్వ రంగంలో నిర్మితమైన అతిపెద్ద వైద్య సముదాయాలలో ఒకటిగా ఇది నిలవనుంది. అత్యాధునిక వైద్య పరికరాలు, అధునాతన ఆపరేషన్ థియేటర్లు, అత్యవసర చికిత్స విభాగాలు ఐసీయూ, నిర్ధారణ పరీక్షల కేంద్రాలను ఇక్కడ నెలకొల్పారు.

దశలవారీగా సేవల విస్తరణ

ప్రభుత్వ ఆదేశాల మేరకు తొలిదశలో రెండు అంతస్తులలో సుమారు 22 రకాల వైద్య విభాగాలకు సంబంధించిన ఓపీ సేవలను ప్రారంభించనున్నారు. ప్రారంభంలో ప్రతిరోజూ దాదాపు 3,000 మంది రోగులకు వైద్య సేవలు, అవసరమైన ఉచిత మందులు అందించేలా ప్రణాళిక రూపొందించారు. వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, సాంకేతిక నిపుణుల నియామకాలు వేగవంతంగా జరుగుతున్నాయి. వచ్చే డిసెంబర్ నాటికి అన్ని విభాగాలు, ఇన్ పేషెంట్ ఐపీ సేవలు, అత్యవసర చికిత్సలు పూర్తి స్థాయిలో ప్రాణం పోసుకోనున్నాయి.

ఎంజీఎం ఆసుపత్రిపై తగ్గనున్న రోగుల ఒత్తిడి

దశాబ్దాలుగా ఉత్తర తెలంగాణ జిల్లాలకు ఏకైక దిక్కుగా ఉన్న ఎంజీఎం ఆసుపత్రిపై రోగుల ఒత్తిడి విపరీతంగా పెరిగింది. నిత్యం వేలాదిగా వచ్చే రోగులతో ఎంజీఎం విభాగాలు తీవ్ర రద్దీని ఎదుర్కొంటున్నాయి. కొత్త సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సేవలు ప్రారంభం కావడం వల్ల ఎంజీఎంపై భారం గణనీయంగా తగ్గుతుంది. తీవ్రమైన వ్యాధులు, సంక్లిష్టమైన శస్త్రచికిత్సలు అవసరమైన రోగులను ఈ కొత్త ఆసుపత్రికి తరలించి నాణ్యమైన వైద్యాన్ని అందించడానికి మార్గం సుగమమవుతుంది.

సరిహద్దు రాష్ట్రాల పేదలకూ కొండంత అభయం

ఈ ఆసుపత్రి సేవలు కేవలం ఉమ్మడి వరంగల్ జిల్లాకే పరిమితం కాకుండా, పొరుగున ఉన్న కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల ప్రజలతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల పేద ప్రజలకు కూడా కొండంత అండగా నిలవనున్నాయి. గుండె, మూత్రపిండాలు, నాడులు, క్యాన్సర్ వంటి సంక్లిష్ట సమస్యలకు స్థానికంగానే అత్యున్నత స్థాయి వైద్యం లభించడం వల్ల రోగుల కుటుంబాలకు ప్రయాణ భారం, ఆర్థిక ఇబ్బందులు తప్పుతాయి. ప్రభుత్వ వైద్యరంగంలో సరికొత్త విప్లవానికి నాంది పలుకుతూ అందుబాటులోకి వస్తున్న ఈ ఆసుపత్రి, వేలాది నిరుపేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపనుంది...

వరంగల్ ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికలు: జనసేన ప్రచారాన్ని ప్రారంభించిన పవన్ కల్యాణ్..!

వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం కోసం ఈ రథాన్ని వినియోగించనున్నారు. ఈ స్థానంలో జనసేన అభ్యర్థిగా గడల శ్రీనివాసరావు బరిలో ఉన్నారు. మణికొండలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ నేతలు, సామాజిక సేవకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఇదే సమయంలో పార్టీలో చేరిన పలువురు క్రీడాకారులు, యువతకు పవన్ కల్యాణ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణలో పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించిన పవన్ కల్యాణ్, అందులో భాగంగానే ఇటీవల హైదరాబాద్‌లో ప్రధాన కార్యాలయాన్ని సైతం ప్రారంభించారు.

దసరా రద్దీ దృష్ట్యా 7 వేల ప్రత్యేక బస్సులు నడుపుతున్నాం

దసరా పండుగ వేళ ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) భారీ ఏర్పాట్లు చేసింది. పండుగ పూట సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు సర్వీసులను అందుబాటులోకి తీసుకువస్తోంది. దసరా రద్దీని దృష్టిలో ఉంచుకుని 7 వేల ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి వెల్లడించారు. దసరా పర్వదినం సందర్భంగా రద్దీ కొనసాగుతున్న దృష్ట్యా రేపటి నుంచి 19వ తేదీ వరకు అదనపు బస్సులు నడపాలని ఆర్టీసీ ఎండీ అధికారులను ఆదేశించారు.

కల్వకుంట్ల కుటుంబాన్ని గతంలో తిట్టి.. ఇప్పుడు పొగడ్తలా?:

బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి పార్టీ మారినంత మాత్రాన... ఒకప్పుడు ఆయన తీవ్రంగా విమర్శించిన కల్వకుంట్ల కుటుంబం ఇప్పుడు మంచిదైపోయిందా? అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సూటిగా ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి తీవ్రంగా స్పందించారు. ఈరోజు జగిత్యాల అర్బన్ కాలనీలో 33/11 కేవీ నూతన విద్యుత్ సబ్-స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం మంత్రి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. గతంలో కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు జీవన్ రెడ్డి... కేసీఆర్, కేటీఆర్‌తో పాటు కల్వకుంట్ల కుటుంబంపై తీవ్ర విమర్శలు చేశారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని ఆరోపించిన జీవన్ రెడ్డి... ఇప్పుడు పార్టీ మారగానే వారంతా సత్యవంతులుగా కనిపిస్తున్నారా? అని నిలదీశారు. విద్యుత్ సమస్యలపై సాధారణ ఆరోపణలు చేయడం కాదని, నీళ్లు లేక ఎండిపోయిన ఒక్క పొలాన్నయినా చూపించాలని జీవన్ రెడ్డికి సవాల్ విసిరారు. ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ, జీవన్ రెడ్డిని కేబినెట్‌లోకి తీసుకుంటామని స్వయంగా ముఖ్యమంత్రే ప్రతిపాదించిన విషయాన్ని గుర్తు చేసుకోవాలని చెప్పారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని, ఎల్ నినో ప్రభావంతో రైతులు నష్టపోకుండా ఉండేందుకు విద్యుత్ సరఫరాను రేవంత్ రెడ్డి స్వయంగా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఖైరతాబాద్ ఉపఎన్నికలో బలమైన అభ్యర్థిని నిలబెడతాం

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఖైరతాబాద్ అసెంబ్లీ ఉపఎన్నికపై స్పందించారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికలో తమ పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుందని, బలమైన అభ్యర్థిని నిలబెడతామని ఆమె ప్రకటించారు. దసరా రోజున ఒక ఎమ్మెల్సీ అభ్యర్థిని కూడా ప్రకటిస్తామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనను పక్కనపెట్టి రాజకీయాలపైనే దృష్టి సారిస్తున్నారని కవిత ఆరోపించారు. రాష్ట్రంలో రైతులు కరవుతో అల్లాడుతుంటే, ముఖ్యమంత్రి మాత్రం గోవా, ఢిల్లీ పర్యటనల్లో బిజీగా ఉన్నారని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు రాబోయే ఏడెనిమిది నెలల పాటు ప్రజల్లోనే ఉండి క్షేత్రస్థాయిలో పోరాడతామని కవిత స్పష్టం చేశారు.

రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేసేలా కాంగ్రెస్ వైఖరి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపాటు..!

రాజ్యాంగం ప్రసాదించిన ప్రజాస్వామ్య హక్కులను ప్రతిపక్ష పార్టీలు దుర్వినియోగం చేస్తున్నాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. దేశంలో అరాచకం సృష్టించేందుకు, కేంద్ర ప్రభుత్వాన్ని దెబ్బతీసేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. పది నెలల్లో మోదీ ప్రభుత్వం కూలిపోతుందని దుష్ప్రచారం చేస్తున్నారని కిషన్ రెడ్డి ఆక్షేపించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ప్రజలు ఇచ్చిన తీర్పును అవమానించేలా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. రెండు వేల ఇరవై తొమ్మిది వరకు ప్రధానమంత్రిగా మోదీ ఉండాలని ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చారని కిషన్ రెడ్డి అన్నారు. బంగ్లాదేశ్, శ్రీలంకలో చేసినట్లు ప్రభుత్వాన్ని కూల్చుతామని దింపుడుకళ్లం ఆశలు పెట్టుకున్నారని ఆక్షేపించారు. ప్రపంచమంతా ఆర్థిక సంక్షోభంలో ఉంటే భారత్ మాత్రం వేగంగా అభివృద్ధి చెందుతోందని కిషన్ రెడ్డి తెలిపారు. రాహుల్‌గాంధీ చేసే బెదిరింపులకు మోదీ సర్కారు భయపడదని స్పష్టం చేశారు. ధైర్యముంటే మోదీ ప్రభుత్వాన్ని పడగొట్టి చూపాలని రాహుల్‌గాంధీకి సవాల్ విసురుతున్నామన్నారు. అధికారంలోకి రావచ్చు పోవచ్చు కానీ వ్యవస్థలను నిర్వీర్యం చేయవద్దని ప్రతిపక్షాలకు హితవు పలికారు. విద్రోహశక్తులన్నీ ఏకమై విఫలమయ్యాయి దేశ విద్రోహ శక్తులన్నీ ఏకమైనా మోదీ ప్రభుత్వాన్ని ఏమీ చేయలేక విఫలమయ్యాయని కిషన్ రెడ్డి తెలిపారు. ప్రపంచ శక్తులు ఏకమైనా, దేశంలోని శక్తులు ఏకమైనా నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని ఏమీ చేయలేవన్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈ రాజకీయ తతంగం నడుపుతున్నారన్నారు. రాజకీయ పోరాటం చేసి మా తప్పిదాలను ఎండగట్టండి తప్పితే, రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేయవద్దని హితవు పలికారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోబాల్‌ను కూడా రాజకీయాల్లోకి లాగే ప్రయత్నం చేస్తున్నారని కిషన్ రెడ్డి ఆక్షేపించారు. శత్రు దేశాల గుండెల్లో ఆయన నిద్రపోతున్నారన్నారు. అజిత్ డోబాల్‌ను విమర్శిస్తే దేశ యువత రాహుల్‌గాంధీని క్షమించరని హెచ్చరించారు.

కోదాడలో విషాదం.. ప్రముఖ కెమిస్ట్రీ అధ్యాపకుడు వెంకటేశ్వరరావు కన్నుమూత

-మూడు దశాబ్దాలకు పైగా విద్యార్థులకు రసాయన శాస్త్ర బోధన.. 'కెమిస్ట్రీ'గానే సుపరిచితులు

సూర్యాపేట, అక్టోబర్ 16, తెలంగాణ పత్రిక, జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్:

కోదాడ పట్టణంలోని ఖ== డిగ్రీ కళాశాలలో మూడు దశాబ్దాలకు పైగా కెమిస్ట్రీ లెక్చరర్‌గా సేవలందించి, ఉద్యోగ విరమణ పొందిన ప్రముఖ అధ్యాపకుడు వెంకటేశ్వరరావు శుక్రవారం కన్నుమూశారు. ఆయన మృతి పట్ల పలువురు విద్యార్థులు, విద్యావేత్తలు, పరిచయస్తులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

బోధనలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు

రసాయన శాస్త్రాన్ని విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధించడంలో వెంకటేశ్వరరావు ప్రత్యే



క ప్రతిభ కనబరిచేవారు. తనదైన బోధనా శైలితో విద్యార్థుల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ఆయనను చాలామంది ఇంటి పేరుతో కాకుండా 'కెమిస్ట్రీ' అనే పేరుతోనే ఆప్యాయంగా పిలిచేవారు. కెమిస్ట్రీ బోధనలో ఆయనకున్న నైపుణ్యం, అంకిత భావం ఆయనకు ఈ ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయి. వయస్సు ఎనిమిది పదులు దాటినా కెమిస్ట్రీ బోధనపై ఆయనకున్న ఆసక్తి, విద్యార్థులకు విద్యను అందించాలనే తపన కొనసాగాయి. ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆయనకున్న నిబద్ధత ఎందరో విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచింది. దశాబ్దాల పాటు విద్యార్థులకు విద్యాబోధన చేసి, ఎంతోమంది జీవితాల్లో విజ్ఞాన వెలుగులు నింపిన వెంకటేశ్వరరావు మరణం విద్యారంగానికి తీరని లోటుగా పలువురు అభివర్ణించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని సంతాపం వ్యక్తం చేశారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి రూ.లక్ష కార్పస్ ఫండ్ అందజేత

-పోలీస్ శాఖ నుంచి అందాల్సిన అన్ని ప్రయోజనాలు త్వరగా అందేలా చర్యలు

-మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాన పత్రిక) 16 అక్టోబర్

రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందిన పోలీస్ కానిస్టేబుల్ మహిపాల్ భార్యకు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్., రూ.1,00,000 (ఒక లక్ష రూపాయలు) కార్పస్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మహిపాల్ కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ శాఖ తరఫున కుటుంబానికి



అందాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరితగతిన అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే, మహిపాల్ భార్య విద్యార్హతలను తెలుసుకుని, ఆమెకు ఉపాధి అవకాశాలు కల్పించే అంశంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కానిస్టేబుల్ మహిపాల్ కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, కుటుంబ సంక్షేమానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని ఎస్పీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్., ఇన్‌స్పెక్టర్లు సందీప్ రెడ్డి, శైలేందర్, కానిస్టేబుల్ మహిపాల్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా తీన్మార్ మల్లన్న పాదయాత్ర

-టిఆర్పి పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రవి పటేల్..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:

(తెలంగాణ పత్రిక) అక్టోబర్, 16

2028 ఎన్నికల్లో బీసీ ముఖ్యమంత్రి కావాలంటే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు ఐక్యంగా పోరాడాలి -- టీఆర్పీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ అన్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేపట్టిన బీసీ రాజ్యాధికార పాదయాత్రలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టీఆర్పీ అధ్యక్షుడు రవి పటేల్ పాల్గొని, తీన్మార్ మల్లన్నతో కలిసి పాదయాత్రలో నడిచారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రాజకీయ అధికారం సాధించడమే లక్ష్యంగా సాగుతున్న ఈ పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని రవి పటేల్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 14,500 కిలోమీటర్ల లక్ష్యంతో కొనసాగుతున్న ఈ పాదయాత్ర బీసీల రాజకీయ చైతన్యానికి ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో, ప్రతి గడపలో బీసీ రాజ్యాధికారం గురించి చర్చ జరుగుతోందని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రజలు తమ రాజకీయ భవిష్యత్తుపై ఆలోచిస్తున్నారని అన్నారు.

2028 ఎన్నికల్లో బీసీ ముఖ్యమంత్రి లక్ష్యంగా ఐక్య పోరాటం

స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలోనూ



బీసీ వర్గానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి పదవిని చేపట్టకపోవడం సామాజిక న్యాయంపై పునరాలోచన చేయాల్సిన పరిస్థితిని సూచిస్తోందని రవి పటేల్ అన్నారు. రాజకీయ అధికారంలో అన్ని సామాజిక వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం సాధ్యమవుతాయని పేర్కొన్నారు. గతంలో రాష్ట్రాన్ని పాలించిన ప్రభుత్వాల్లో అగ్రవర్ణ రాజకీయ ఆధిపత్యం కొనసాగిందని విమర్శిస్తూ, ఇకనైనా బీసీలతో పాటు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు రాజకీయంగా తగిన ప్రాధాన్యం కల్పించాలని డిమాండ్ చేశారు. 2028 ఎన్నికల్లో బీసీ ముఖ్యమంత్రి లక్ష్యంగా అన్ని అణగారిన వర్గాలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

మన ఓటు -- మన రాజ్యాధికారం

రాష్ట్రంలోని రాజకీయ అధికార పంపిణీపై ప్రజలు చర్చించుకుంటున్నారని, జనాభా ప్రాతిపదికన అన్ని సామాజిక వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని రవి పటేల్ అన్నారు. బీసీలు తమ ఓటు విలువను గుర్తించి, తమ హక్కులు, అభివృద్ధి, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాజకీయ నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. తీన్మార్ మల్లన్న పాదయాత్రకు ప్రతి గ్రామంలో ప్రజలు ఘన స్వాగతం పలుకుతూ మద్దతు తెలుపుతున్నారని, ఈ ప్రజా స్పందన బీసీ రాజ్యాధికార ఉద్యమానికి మరింత బలాన్ని ఇస్తోందని తెలిపారు. బీసీలకు విద్య, వైద్యం, ఉపాధి, సామాజిక గౌరవం, రాజకీయ అధికారం అందాలంటే సంఘటిత పోరాటం అవసరమని పేర్కొన్నారు.

బీసీ రాజ్యాధికారం సాధించే వరకు పోరాటం ఆగదు

రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు ఐక్యంగా నిలబడి ప్రజాస్వామ్య పద్ధతిలో తమ రాజకీయ హక్కులను సాధించుకోవాలని రవి పటేల్ పిలుపునిచ్చారు. తీన్మార్ మల్లన్న చేపట్టిన బీసీ రాజ్యాధికార పాదయాత్ర సామాజిక మార్పునకు, రాజకీయ చైతన్యానికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పాదయాత్రలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి టీఆర్పీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్‌తో పాటు మడెం సంతోష్, మధుకర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సరస్వతి కంప్యూటర్ ఇన్స్టిట్యూట్‌లో సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు

బొంరాస్ పేట్ (అక్టోబర్16) తెలంగాణ పత్రిక:

దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సరస్వతీ దేవి అవతారాన్ని పూజించే పవిత్రమైన రోజును పురస్కరించుకుని బొంరాస్పేట్‌లోని శ్రీ సరస్వతి కంప్యూటర్ ఇన్స్టిట్యూట్‌లో సరస్వతీ దేవికి ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఇన్స్టిట్యూట్‌లో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. విద్యకు అధిదేవతగా భావించే సరస్వతీ దేవిని పూజిస్తూ విద్యార్థులకు జ్ఞానం, విజ్ఞానం, ఏకాగ్రత, విద్యాభివృద్ధి కలగాలని



ప్రార్థించారు. విద్యార్థులు, ఇన్స్టిట్యూట్ సిబ్బంది భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ కె. సుధాకర్ మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, మంచి విలువలు, సంస్కారాలను అలవర్చుకోవాలని తెలిపారు. సరస్వతీ దేవి ఆశీస్సులతో ప్రతి విద్యార్థి విద్యారంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ పండుగలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి అక్టోబర్ 16 తెలంగాణ పత్రిక

చేర్కూర్ గ్రామంలో దుర్గా భవాని నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా లిలితెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మండల దీ=చా పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ పుట్టరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, జిల్లా నాయకులు నాగులు నాయక్, సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు, ఉప సర్పంచ్ కొండలు, మాజీ ఎంపీటీసీలు రాములు, లింగం, మాజీ సర్పంచ్ అంజి నాయక్, మాజీ ఉప సర్పంచులు నిరంజన్, నర్సింహా, శ్రీరాములు, వార్డు సభ్యులు సునీత, ఆనంద్, అశోక్, లాలయ్య, జంగయ్య, మాజీ వార్డు సభ్యులు మీసాల రాజు, సందీప్, శ్రీనివాస్ రెడ్డి,నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, సుభాష్, పోలె అశోక్, ప్రభాకర్, అంజి మాస్టర్, జహంగీర్, జంగయ్య, నర్సింహా, సతీష్, అనంతరములు, శ్రీను, బుచ్చిబాబు, రవి, కృష్ణ, శ్యాం, మణి, భరత్, శశిధర్, రామచంద్రయ్య, గాండ్ల జంగయ్య,



రామరాజు, పరశురాములు, శ్రీకాంత్ రెడ్డి, వంగూర్ లక్ష్మయ్య, వంశీ, శివశంకర్, అభి, శివ, గణేష్, సోను, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, యువకులు, హనుమాన్ యూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

సద్దుల బతుకమ్మ ఆడే మహిళల కోసం ఏర్పాట్లను చేస్తున్న సర్పంచ్ లింగంపల్లి సంజీవరావు, ఉప సర్పంచ్ గూడెపు విజయ

-వేణుమాధవ్, వార్డు సభ్యులు..




జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి : (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 16

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం గుండ్ల కర్తి గ్రామంలో అంజనేయ స్వామి టెంపుల్ ముందు సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను పరిశీలించిన గ్రామ సర్పంచ్ లింగంపల్లి సంజీవరావు, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు,బతుకమ్మ ఆడే మహిళలు ఆనందంగా జరుపుకోవాలని పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ ఆడే మహిళల కోసం హనుమాన్ టెంపుల్ ముందు సుమారుగా 6 లక్షల వ్యయంతో సీసీ ని ప్రారంభించినట్లు దీనికోసం వార్డు మెంబర్లు గ్రామ ప్రజల సహకారంతోనే చేశానని అయన అన్నారు. గ్రామ ప్రజలకు మండల ప్రజలకు సద్దుల బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గూడెపు విజయ- వేణుమాధవ్, వార్డు సభ్యులు గూడెపు నాగరాజు, చెలిక రజిత, కో రికల తిరుపతి, దాసరి వాసు, చెలిక సురేష్ పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం వెంటనే విడుదల చేయాలి

-ఎండిపోతున్న పంటలను కాపాడాలి.. జిల్లా కలెక్టర్‌కు బొల్లం మల్లయ్య యాదవ్ వినతి

సూర్యాపేట ।అక్టోబర్ 16 । తెలంగాణ పత్రిక । జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్





రైతులకు ప్రభుత్వం అందించాల్సిన నష్టపరిహారాన్ని వెంటనే విడుదల చేయాలని, నీటి కొరతతో ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సూర్యాపేట జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తూ, పంట నష్టాలతో ఇబ్బందులు పడుతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఇప్పటికే సాగు కోసం పెట్టుబడులు పెట్టిన రైతులు పంటలు ఎండిపోతుండటంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు.

రైతులకు తక్షణమే న్యాయం చేయాలి

పంట నష్టపోయిన రైతులను గుర్తించి అర్హులైన వారందరికీ నష్టపరిహారం త్వరితగతిన అందించాలని, ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని బొల్లం మల్లయ్య యాదవ్ కోరారు. రైతుల సమస్యలపై అధికారులు స్పందించి, వ్యవసాయ రంగానికి నష్టం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఆలస్యం చేయకుండా నష్టపరిహారం విడుదల చేసి, పంటలను కాపాడేందుకు తక్షణ కార్యాచరణ చేపట్టాలని ఆయన కోరారు.

మొబైల్ షాపులో చోరీ.. అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్!

-రూ.80 వేల విలువైన ఆరు స్మార్ట్‌ఫోన్లు స్వాధీనం.. నిందితుడు రిమాండ్‌కు తరలింపు

సూర్యాపేట । అక్టోబర్ 16 । తెలంగాణ పత్రిక । జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్



మఠంపల్లి: మండల కేంద్రంలోని ఓ మొబైల్ దుకాణంలో చోరీకి పాల్పడిన అంతర్రాష్ట్ర దొంగను మఠంపల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుడి వద్ద నుంచి సుమారు రూ.80 వేల విలువైన ఆరు స్మార్ట్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మఠంపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో సీఐ చలమందరాజు వెల్లడించారు. గుంటూరు జిల్లా దాచేపల్లికి చెందిన చక్రవర్తి అలియాస్ బాబు ఈ చోరీకి పాల్పడినట్లు గుర్తించామని తెలిపారు. నిందితుడు డ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు.

తాళం వేసిన ఇళ్లు, దుకాణాలే లక్ష్యం

తాళం వేసి ఉన్న ఇళ్లు, దుకాణాలను లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడే నిందితులపై పోలీసులు నిఘా కొనసాగిస్తున్నారని తెలిపారు. మొబైల్ దుకాణంలో చోరీకి సంబంధించిన కేసులో నిందితుడిని అరెస్టు చేసి, అతని వద్ద నుంచి ఆరు స్మార్ట్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నిందితుడిని అరెస్టు అనంతరం న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఎస్సై ప్రవీణ్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

జూలపల్లి గ్రామ పంచాయతీ పరిశుద్ధ కార్మికులకు దుస్తులు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్

కల్వకుర్తి అక్టోబర్ 16 తెలంగాణ పత్రిక



తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామ పరిశుద్ధ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు దసరా పండుగ వేళ గ్రామ పరిశుద్ధ కార్మికుల కుటుంబాలలో ఆనందాన్ని నింపాలనే ఉద్దేశంతో దుస్తులు అందజేశారు గ్రామ పరిశుభ్రతతో పాటు ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులను గౌరవించడం అభినందనీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు గ్రామ అభివృద్ధి లక్ష్యం కార్మికుల సంక్షేమమే ధ్యేయం అనే స్ఫూర్తితో గ్రామపంచాయతీ పాలకవర్గం ముందుకు సాగుతుందని తెలిపారు రాబోయే దసరా పండుగ ప్రతి కుటుంబంలో సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలు సిరి సంపదలు నింపాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఇంద్రకంటి శ్రీశైలం గౌడ్ వార్డు సభ్యులు రాఘవేందర్ ముదిరాజ్ అల్లాజీ గౌడ్ జగదీష్ గౌడ్ గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు ఏపిఎం రామస్వామి శ్రీశైలం రాములు గ్రామ కార్మికులు తదితరులు పాల్గొన్నారుద.

ఆర్ఎస్పీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అవగాహన సదస్సును ప్రారంభించిన కౌన్సిలర్ పాపిశెట్టి రామన్న

కల్వకుర్తి అక్టోబర్ 16 తెలంగాణ పత్రిక



ఆమనగల్ మండలం కేంద్రంలో రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల గురుంచి ఓటర్ నమోదు చెయ్యడం జరిగింది ప్రతి ఒక్క పట్టబద్రుడు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని 2023 సంవత్సరంలోపు డిగ్రీ పూర్తి చేసుకున్న అనేకమంది మహిళలు పురుషులు పాల్గొని ఓటర్ నమోదు చేసుకో వాలని ప్రముఖ సంఘ సేవకులు ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు కౌన్సిలర్ పాపిశెట్టి రామన్న అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ పి ఫౌండేషన్ బోర్డు డైరెక్టర్ అశ్విన్ కుమార్ మరియు బోర్డు మెంబర్స్ బండల్ల చందు, కొమ్ము కిరణ్ కుమార్, దొబ్బల భాస్కర్ కొప్పు మహేష్ సింగపాకుల రాము వసుపుల శ్రీకాంత్ యాదగిరి నాయకులు శ్రీను నాయక్ రాములు తదితరులు పాల్గొన్నారు

బతుకమ్మలు మల్లముచెరువులో వేసేదేలా

-మెదక్ మున్సిపల్ కమిషనర్ కు మహిళల సూటిప్రశ్న
-మల్లం చెరువు నిండా నాచు
-శుభ్రము చేయించడం బతుకమ్మ సంబరాలలో బాగము కాదా!




మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 16 అక్టోబర్

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రమంతట బతుకమ్మ సంబరాలు అట్టహాసంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్లకు అదేశాలు జారి చేసింది.తెలంగాణ మహిళల ఆత్మగౌరవము తెలంగాణ పండగలలో మహిళలు ఎంతో సంతోషముగా జరుపుకొనే పండగ బతుకమ్మ.జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ ప్రభుత్వా అదేశాల ననుసరించి జిల్లలోని మున్సిపల్ కమీషనర్లు వారి వారి మున్సిపల్ పరిదిలో మహిళలు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వ హించుకునేందుకు ఏర్పాట్లు చేయలని ఆదేశించారు.మెదక్ పట్టణములో ఇందుకు బిన్నముగ మున్సిపల్ కమీషనర్ ఎ ఒక చెరువునీ కాని మహిళలు బతుకమ్మ ఆడుకునే ప్రాంతాలను సందర్శించలేదనీ తెలుస్తుంది.మెదక్ పట్టణములో మల్లము చెరువు నిండా నాచు తో నిండి చెరువులో బతుకమ్మలను వేసిన కొంచెం దూరము కూడా వెళ్ళలేకుండ అలాగే వున్నాయ్.ఈ విషయములో మెదక్ పట్టణ మహిళలు అసంతృప్తి వ్యక్తం చేసారు.

సంగమేశ్వర్ గ్రామంలో కల్తీకల్లు జోరు

-కళ్ళు సేవించి రోడ్డు పక్కనే పడిపోతున్న యువకులు

కామారెడ్డి, అక్టోబర్ 16, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామంలో కళ్ళు ముస్తాదా రులు కల్లులో మత్తు పదార్థాలు కల్పడం మూలంగా కళ్ళు సేవించిన యువకులు రోడ్డు పక్కనే పడిపోతున్న సంఘటనలు చో టు చేసుకుంటు న్నాయిసంగమేశ్వర్ గ్రామ శివారులో కళ్ళు మత్తులో ఇద్దరు యువకులు రోడ్డు పక్కనే మత్తులో జోగుతూ కింద పడిపోయిన సంఘటన చోటుచేసుకుంది ముత్యంపేట్ ముత్యంపేట గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు సంగమేశ్వరులు కల్లు తాగి రోడ్డు పక్కనే బండి ఆపి మత్తులో పడుకొని ఉన్న సంఘటనను చూసి గ్రామస్తులు లేపి వారి వివరాలు కనుకొని వారి బంధువులకు ఫోన్ చేసి సమాచారాన్ని అందించారు. ఈ విషయాన్ని చూసిన గ్రామస్తులు కళ్ళు మత్తు అధిక మవడంతో వాళ్ల అక్కడికక్కడే పడిపోయినట్లు చెప్పుకుంటున్నారు మత్తులో యువత పాడవుతున్నట్లు గ్రామస్తులు వాపోయారు హల్లులోని మ త్తు ప్రాణాంతకంగా మారిన ప్రజలు పక్క గ్రామాలకు వెళ్లి త్రాగడం పట్ల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కల్తీ కళ్ళు అరికట్టాల్సిన ఎక్సైజ్ అధికారులు శ్రద్ధ చూపడం లేదని అధికారులు కల్తీకలను అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించిన ఎస్పీ డా.జి.జానకి షర్మిల

-గోదావరి ఘాట్లు, అక్షరాభ్యాస మండపాలు, క్యూలైన్లు, ట్రాఫిక్‌పై ప్రత్యేక నిఘు

నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక)



బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో మూల నక్షత్రం సందర్భంగా నిర్వహిస్తున్న మహా అక్షరాభ్యాస కార్యక్రమానికి భారీగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో నిర్మల్ జిల్లా పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసింది. ఆలయ పునర్నిర్మాణ పనుల కారణంగా ఈసారి ఉత్సవాలు బాలాలయంలో నిర్వహిస్తున్నారు. జిల్లా ఎస్పీ జి.జానకి షర్మిల,అమ్మవారిని దర్శించుకున్న అనంతరం అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్,, నిర్మల్ డీఎస్పీ పి. శ్రీనివాస్‌లతో కలిసి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. సుమారు 200 మంది పోలీసు సిబ్బందితో నిర్వహిస్తున్న బందోబస్తును సమీక్షించి, భక్తుల రద్దీకి అనుగుణంగా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. గోదావరి ఘాట్లు, అక్షరాభ్యాస మండపాలు, క్యూలైన్లు, ట్రాఫిక్, పార్కింగ్ ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. నీటి ప్రవాహం ఉధృతంగా ఉన్న ప్రాంతాల్లోకి భక్తులు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్నారులు, మహిళలు, వృద్ధుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.భక్తులు పోలీసుల సూచనలు పాటిస్తూ, వారికి సహకరించి ప్రశాంతంగా అమ్మవారిని దర్శించుకో వాలని, తమ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిం చుకోవాలని నిర్మల్ జిల్లా పోలీసు శాఖ విజ్ఞప్తి చేస్తోంది.

ప్రభుత్వ పాఠశాలకు ప్రింటర్ అందజేత

-విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం

రాయికల్ మండలం, తెలంగాణ పత్రిక, అక్టోబర్ 16.



జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ధర్మాజీపేట గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు రాయికల్ పట్టణానికి చెందిన సత్య హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ ఉదయ్ ప్రింటర్‌ను అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు విద్యా సంబంధిత కార్యక్రమాలు, పాఠశాల పరిపాలన పనులు సులభతరం కావాలనే ఉద్దేశంతో ప్రింటర్‌ను అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహకరించడం వల్ల విద్యార్థులకు మరింత మెరుగైన విద్యా సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలకు ప్రింటర్‌ను అందజేసిన డాక్టర్ ఉదయ్‌ను గ్రామ సర్పంచ్ వాకిటి గంగారెడ్డి అభినందనలు తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు అందించే సహకారం ఎంతో విలువైనదని పేర్కొన్నారు. ప్రింటర్‌ను అందించిన డాక్టర్ ఉదయ్‌కు పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాయితి సంజీవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జనార్ధన్, ఇటిక్యాల మాజీ సర్పంచ్ సామల వేణు, గొట్టం సుమన్, మేకల శ్రీను, సీఏ మేకుల సరిత, నరేందర్, రంజిత్, అరవింద్, రాకేష్, అభి కృష్ణతో పాటు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

బాలెంల గ్రామ స్టేజి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి

-ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్
-జాతీయ, ప్రధాన రహదారులపై మార్నింగ్ వాక్ అచేయొద్దు.. సురక్షిత ప్రాంతాలనే ఎంచుకోవాలి
-రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి..
అ ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి

సూర్యాపేట । అక్టోబర్ 16 । తెలంగాణ పత్రిక ।

జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్



సూర్యాపేట జిల్లా రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జనగామ హైవేపై బాలెంల గ్రామ స్టేజి వద్ద శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనాస్థలాన్ని జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ పరిశీలించి, ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానికులతో మాట్లాడి ఘటన వివరాలను సేకరించారు. గ్రామానికి చెందిన నాగరాజు, సైదులు, జానయ్య ముగ్గురు తెల్లవారుజామున రోడ్డుపై వాకింగ్ చేస్తుండగా వెనుక నుంచి వచ్చిన డీసీఎం వాహనం వారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నాగరాజు, సైదులు అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన జానయ్యను మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. ఈ ఘటనపై సూర్యాపేట రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. డీసీఎం డ్రైవర్ నిద్రమత్తులో ఉన్నాడా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. ప్రమాదానికి కారణమైన వాహనంతో పాటు డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

జాతీయ రహదారులపై మార్నింగ్ వాక్ ప్రమాదకరం

ప్రమాద స్థలాన్ని పరిశీలించిన అనంతరం ఎస్పీ కె. నరసింహ మాట్లాడుతూ.. ప్రజలు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా ఉదయం వేళల్లో మార్నింగ్ వాక్ చేసే వారు జాతీయ రహదారులు, ఆర్‌అండ్‌బీ రహదారులు, రద్దీగా ఉండే ప్రధాన రహదారులపై నడవడం ప్రమాదకరమని హెచ్చరించారు. మార్నింగ్ వాక్ కోసం మైదానాలు, పార్కులు, అందుబాటులో ఉన్న వెంచర్లు వంటి సురక్షితమైన ప్రదేశాలను ఎంచుకోవాలని సూచించారు. రోడ్డు దాటే సమయంలో ఇరువైపులా వాహనాల రాకపోకలను గమనించి అప్రమత్తంగా ఉండాలని, రహదారుల పక్కన ఉన్న గ్రామాల ప్రజలు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. శీతాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో తెల్లవారుజామున పొగమంచు, తక్కువ వెలుతురు కారణంగా ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. ప్రమాద సూచిక బోర్డులు, బ్లాక్ స్పాట్లు, తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాల వద్ద వాహనదారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

వాహనదారులు తప్పనిసరిగా పాటించాల్సిన నిబంధనలు


- ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో ప్రయాణించేవారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి.
- అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, రాంగ్‌రూట్‌లో ప్రయాణించడం మానుకోవాలి.
- డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించకూడదు.
- పొగమంచు, తక్కువ వెలుతురు ఉన్నప్పుడు వేగాన్ని తగ్గించి, ముందు వాహనానికి తగినంత దూరం పాటించాలి.

ప్రతి ప్రాణం విలువైనదే

సూర్యాపేట జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో "ూ==xఎజు-ూూxఎజు" కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పిస్తున్నామని ఎస్పీ తెలిపారు. రోడ్డు నిబంధనలను నిర్లక్ష్యం చేయడం వల్ల విలువైన ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. రోడ్డు భద్రత పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు. మన ప్రాణాలను కాపాడుకోవడంతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా భద్రత కల్పించడం ప్రతి ఒక్కరి కర్తవ్యమన్నారు. తొందరపాటు కంటే ప్రాణం ముఖ్యమని, కుటుంబ సభ్యులు తమ కోసం ఎదురుచూస్తుంటారనే విషయాన్ని గుర్తుంచుకొని సురక్షిత ప్రయాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలనలో డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐ రాజశేఖర్, స్థానిక ఎస్ఐ అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ యోగా క్రీడాకారులను సన్మానించిన మంత్రి పొన్నం

కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 15



లిజాతీయ పోటీలలో తెలంగాణ క్రీడాకారుల సత్తా ఇటీవల రాజస్థాన్ జైపూర్ లో జరిగిన 51 వ జాతీయస్థాయి యోగాసన స్పోర్ట్స్ చాంపియన్షిప్ పోటీలలో పథకాలు సాధించిన క్రీడాకారులను సన్మానించిన రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. శుక్రవారం ఉదయం మినిస్టర్స్ క్వార్టర్స్ లో క్రీడాకారులను సన్మానించి మంత్రి పొన్నం మాట్లాడుతూ రానున్న రోజుల్లో అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. దానికి తగు శిక్షణలో పూర్తిస్థాయిలో సాధన చేసి అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను విశ్వవ్యాప్తం చేయాలని కోరారు. జాతీయస్థాయిలో మేడ్చల్ జిల్లాకు చెందిన కట్టెకోల భవజ్ఞ (12 -14) బాలికల విభాగంలో కాంస్య పథకం సాధించి, గత రెండు దశాబ్దాల చరిత్రను తిరగేసిందని, అదే మాదిరిగా రంగారెడ్డి జిల్లాకు చెందిన చీ. వాసవి (08 -10) బాలికల విభాగంలో ఐదవ స్థానం సాధించింది, కరీంనగర్ కు చెందిన మరో క్రీడాకారుడు పి దీపక్ (14 -16) బాలుర విభాగంలో 5వ స్థానాన్ని కైవసం చేసుకోగా గత సంవత్సరం ఇతడు బంగారు పతకం సాధించినట్టు తెలంగాణ యోగా సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్. సిద్ధారెడ్డి తెలిపారు. గత 22 సంవత్సరాలలో మొదటిసారి జాతీయస్థాయిలో తెలంగాణ క్రీడాకారులు సత్తా చాటారని సిద్ధారెడ్డి తెలిపారు. విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు యోగ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు జాల మనోహర్ కుమార్, రాష్ట్ర యోగ సంఘం అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి, కరీంనగర్ నిజాంబాద్ జగిత్యాల పెద్దపల్లి జిల్లా యోగా అసోసియేషన్ కార్యదర్శులు గుంటి రామకృష్ణ, సిహెచ్. గంగాధర్, టీ. మనోజ్ కుమార్, పి. సాగర్ కోచులు సిహెచ్. జయశంకర్, పోలం సునీత, ఏ. ఆనంద కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల గోడు వినేదెవరు మంగపేట సమస్యలు తీర్చేదెవరు

-కరెంట్ కోతలతో పంటలకు ముప్పు.. బీటీ రోడ్డు ఏదీ? బస్టాండ్ పనులు ఎప్పుడో?

-కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత కుడుముల ధ్వజం

మంగపేట, అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక):

రైతు పంట పండాలంటే సమయానికి నీరు కావాలి.. ఆ నీరు అందాలంటే వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అవసరం. ప్రజలు సురక్షితంగా ప్రయాణించాలంటే గుంతలు లేని రహదారులు కావాలి.. ప్రయాణికులకు సౌకర్యాలు కలగాలంటే బస్టాండ్ పనులు పూర్తికావాలి. కానీ మంగపేట మండలంలో రైతుల విద్యుత్ సమస్యలు, పంట నష్టాలు, రహదారి దుస్థితి, బస్టాండ్ పనుల్లో జాప్యం వంటి అంశాలు చర్చనీయాంశంగా మారాయని బీఆర్ఎస్ నాయకులు విమర్శిస్తున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందంటూ బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని నిలదీశారు.

రైతులకు కరెంట్ కష్టాలు.. పంటలను కాపాడేదెలా?

వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందకపోతే రైతులు సాగు పనులను ఎలా కొనసాగిస్తారని కుడుముల లక్ష్మీనారాయణ ప్రశ్నించారు. విద్యుత్ కోతలతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయిన సందర్భాల్లో మరమ్మతులు ఆలస్యమైతే సాగుకు మరింత నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందించామని గుర్తుచేస్తూ, ప్రస్తుత ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రెండో పంట సాగుపై రైతుల్లో నెలకొన్న సందిగ్ధతను తొలగించి, సాగునీరు, విద్యుత్ సదుపాయాలపై ప్రభుత్వం స్పష్టమైన విధానం ప్రకటించాలని కోరారు. పంటలు నష్టపోయిన రైతులను గుర్తించి సమగ్ర సర్వే నిర్వహించాలని, అర్హులకు నిబంధనల ప్రకారం పరిహారం అందించాలని అన్నారు.

ఏటూరునాగారం--మంగపేట రహదారికి బీటీ రోడ్డు ఎప్పుడూ?

మండల ప్రజలు, వాహనదారులకు కీలకమైన ఏటూరునాగారం--మంగపేట ప్రధాన రహదారిపై ఇబ్బందులు తొలగించేందుకు అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. రహదారి పరిస్థితిని పరిశీలించి, అవసరమైన చోట మరమ్మతులు చేపట్టడంతో పాటు వెంటనే ఒక పొర బీటీ రోడ్డు నిర్మించాలని కోరారు.ప్రజలు నిత్యం ప్రయాణించే రహదారిపై సమస్యలు కొనసాగుతుంటే అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. పనులపై స్పష్టమైన ప్రణాళిక రూపొందించి, నిర్మాణానికి సంబంధించిన గడువును ప్రకటించాలని డిమాండ్ చేశారు.

బస్టాండ్ పనులు పూర్తయ్యేది ఎప్పుడు?

మంగపేట బస్టాండ్ పనులు ఆశించిన వేగంతో సాగడం లేదని, దీనివల్ల ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన విమర్శించారు. సంబంధిత అధికారులు పనుల పురోగతిని సమీక్షించి, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ అసంపూర్తి పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. ప్రజలకు ఉపయోగపడాల్సిన బస్టాండ్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావడంలో



జాప్యం ఎందుకు జరుగుతోందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని అన్నారు.

విద్యుత్ సమస్యలకు కారణాలేమిటి?

రాష్ట్రంలో విద్యుత్ కోతలకు గల కారణాలను ప్రభుత్వం ప్రజలకు వివరించాలని లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. విద్యుత్ ఉత్పత్తి, సరఫరా పరిస్థితితో పాటు థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గు నిల్వలు, సరఫరాపై స్పష్టత ఇవ్వాలని కోరారు. సమస్యలకు కారణాలను వెల్లడించడంతో పాటు, వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ఆచరణాత్మక చర్యలు చేపట్టాలని సూచించారు.

మంత్రి సీతక్క స్పందించాలి

ములుగు జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు, పంట నష్టాలు, రహదారుల దుస్థితి, అసంపూర్తి అభివృద్ధి పనులపై స్థానిక మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టి సారించాలని లక్ష్మీనారాయణ కోరారు. రైతులకు సక్రమంగా విద్యుత్ అందించడంతో పాటు, నష్టపోయిన రైతులను ఆదుకోవాలని,ఏటూరునాగారం--మంగపేట రహదారికి బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టి, బస్టాండ్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

హామీలు కాదు.. పరిష్కారాలు కావాలి!

ప్రజలకు హామీలు ఇవ్వడం మాత్రమే పాలన కాదని, క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించినప్పుడే పాలనకు సార్థకత ఉంటుందని లక్ష్మీనారాయణ అన్నారు. రైతుల సమస్యలను ఇకనైనా నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. లేనిపక్షంలో రైతులు, ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాన్ని ఉధృతం చేస్తుందని హెచ్చరించారు.ఈ సమావేశంలో మండల మాజీ ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, జిల్లా నాయకులు యడ్లపల్లి నర్సింహారావు, కర్రీ శ్యాంబాబు, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు కోరం సంతోష్, మహిళా మండల మాజీ అధ్యక్షురాలు కాటూరి సుగుణ, బోర్ నర్సాపురం మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రావుల రమణ, చల్లగురుగుల తిరుపతి, గుండారపు రమేష్, అమిలి చంద్రం, పంజాల సత్యం, యువజన నాయకులు కేక్కం జగదీష్, కర్రీ రామ్మోహన్, సామాజిక మాధ్యమాల విభాగం నాయకులు బీసా సాంబయ్య, గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో అండగా నిలిచిన సిద్ధన్నపేట!

-రాములు కుటుంబానికి గ్రామస్తుల ఆర్థిక చేయూత

-మానవత్వానికి నిలువుటద్దం పట్టిన గ్రామస్తులు

నంగునూరు, అక్టోబరు 16(తెలంగాణ పత్రిక):

కష్టం వస్తే కన్నీళ్లు తుడిచే చేతులే నిజమైన బంధువులు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే అసలైన మానవత్వం. కుటుంబ పెద్దను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఓ కుటుంబానికి సిద్ధన్నపేట గ్రామస్తులు కొండంత అండగా నిలిచారు. తమకు తోచినంత సాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. వారు అందించిన రూ.38,100 ఆర్థిక సహాయం ఆ కుటుంబానికి కేవలం డబ్బు మాత్రమే కాదు.. కష్టకాలంలో తామున్నామంటూ ఇచ్చిన భరోసా!

కష్టాలే తోడుగా సాగిన జీవితం

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామానికి చెందిన కాచగోని రాములు మూడు రోజుల కిందట అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మృతితో భార్య కళావతి కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది. ముగ్గురు కూతుళ్లకు తండ్రి లేని లోటు తీరనిదిగా మారింది. రాములు గతంలో గీత వృత్తిపై ఆధారపడి కుటుంబాన్ని పోషించేవాడు. ఆ ఆదాయం సరిపోకపోవడంతో ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లాడు. అక్కడ కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించాడు. మరోవైపు భార్య కళావతి స్వగ్రామంలో బీడీలు చుడుతూ కుటుంబానికి



చేదోడువాదోడుగా నిలిచింది.

రెక్కల కష్టంతో పిల్లల పెంపకం

ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా దంపతులు వెనుకడుగు వేయలేదు. తమ ముగ్గురు కూతుళ్లు మహంతి, ప్రత్యూష, శిరీషలను కష్టపడి పెంచి పెద్ద చేశారు. కుటుంబ భవిష్యత్తు కోసం శ్రమించారు. ఎలాగోలా అప్పులు చేసి కూతుళ్ల పెళ్లిళ్లు జరిపించారు. మూడేళ్ల క్రితం గల్ఫ్ నుంచి స్వగ్రామానికి తిరిగొచ్చిన రాములు మళ్లీ గీత వృత్తిని చేపట్టి జీవనం సాగించాడు. అయితే విధి మరో రూపంలో దెబ్బతీసింది.

అప్పులు చేసినా దక్కని ప్రాణం

సంవత్సరం కిందట రాములు అనారోగ్యానికి గురయ్యాడు. మెరుగైన వైద్యం కోసం అప్పులు చేసి చికిత్స చేయించారు. కొద్దిపాటి వ్యవసాయ భూమిని సైతం అమ్మి వైద్యం చేయించినా ఆరోగ్యం కుదుట పడలేదు. కొద్దిరోజులుగా మంచానికే పరిమితమ య్యాడు. చివరకు రెండురోజుల కిందట కన్నుమూ శాడు. కుటుంబ పెద్ద మరణంతో కళావతి కుటుంబం దుఃఖ సాగరంలో మునిగిపోయింది. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో సతమతమైన కుటుంబానికి ఈ ఘటన తీరని లోటును మిగిల్చింది.

ఆపదలో ఆదుకున్న గ్రామస్తులు

ఈ పరిస్థితిని చూసి చలించిపోయిన సిద్ధన్నపేట గ్రామస్తులు మానవతా దృక్పథంతో ముందుకొచ్చారు. రాములు కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. ఒక్కొక్కరూ తమకు తోచినంత విరాళం అందించారు. అలా మొత్తం రూ.38,100 జమ చేశారు. ఈ మొత్తాన్ని శుక్రవారం రాములు భార్య కళావతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కత్తుల నారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ బెదురు తిరుపతి, అన్న రాజయ్య, సిరికొండ భాస్కర్, బంక మహిపాల్, పాంటింగ్ తిరుపతి, బొల్లు తిరుపతి, ఎం.డి. ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు. కష్టకాలంలో తమ కుటుంబాన్ని ఆదుకున్న గ్రామస్తులకు ఆమె కృతజ్ఞతలు తెలిపింది.ఆపదలో ఆదుకున్న ఆపన్న హస్తాలు కన్నీటిలో మునిగిపోయిన కుటుంబానికి కొండంత ధైర్యాన్ని ఇచ్చాయి. రాములు తిరిగి రాకపోయినా, ఆయన కుటుంబానికి గ్రామస్తులు అందించిన ఆర్థిక సహాయం మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది. కష్టం వచ్చినప్పుడు మనుషుల మధ్య ఉండాల్సిన అనుబంధం, ఆప్యాయత ఇంకా బతికే ఉన్నాయని సిద్ధన్నపేట గ్రామస్తులు చాటిచెప్పారు.

చదువుల వరదాయినిగా వనదుర్గమ్మ


-ఏడుపాయల్లో వైభవోపేతంగా సాగుతున్న దేవి శరన్నవరాత్రోత్సవాలు

-గోకుల్ షెడ్ లో ప్రత్యేక పూజలో పాల్గొన్న భక్తులు


-నేడు లలితా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు వనదుర్గమ్మ దర్శనం

పాపన్నపేట, అక్టోబర్ 16:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండలం ఏడుపాయల్లో కొలువుదీరిన వనదుర్గమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజైన శుక్రవారం అమ్మవారు చదువుల తల్లి సరస్వతి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లని వస్త్రధారణలో, వీణ, హంసల అలంకరణతో అమ్మవారిని సుందరంగా




ముస్తాబు చేశారు. సరస్వతి దేవి అలంకరణలో వన దుర్గమ్మను దర్శించుకున్న భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. మమ్మేలు మాయమ్మ.. ఏడుపాయల వనదుర్గమ్మ అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. భక్తుల జయ జయ ధ్వానాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాల్లో



ఒకటిగా పేరుగాంచిన ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయంలో శరన్నవరాత్రి వేడుకలు ప్రత్యేక పూజలు, అమ్మవారి అలంకరణలతో సందడిగా సాగుతున్నాయి.

నేడు లలితా త్రిపుర సుందరి దేవిగా వన దుర్గమ్మ భక్తులకు దర్శనం

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు శనివారం సప్తమిని పురస్కరించుకొని వనదుర్గమ్మ లలితా



త్రిపుర సుందరీ దేవి రూపంలో భక్తులకు దర్శనమి వ్వనున్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని నారింజ రంగు వస్త్రాలతో అలంకరించనున్నట్లు ఆలయ అర్చకులు, సిబ్బంది తెలిపారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

శ్రీ సరస్వతి దేవి అలంకరణలో చండిక అమ్మవారు

పాలకుర్తి, అక్టోబర్ 16(తెలంగాణ పత్రిక):శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి



ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆరవ రోజు శ్రీ సరస్వతి దేవి అలంకరణలో చండి అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. అర్చకులు అమ్మవారికి పంచామృత అభిషేకం,కుంకుమార్చన, చండీ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, ఆలయ అర్చకులు,సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

భూ తగాదాల పరిష్కారానికి భూ రీసర్వే

-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 16

భూ తగాదాల పరిష్కారానికి భూమి రీసర్వే కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు అదనపు కలెక్టర్ నగేష్ వివరించారు.ఁశుక్రవారం నర్సాపూర్ నియోజకవర్గంలోనీ నర్సాపూర్ మండలంలోని తుల్జరంపేట, రామ చంద్ర పూర్ గ్రామాల్లోని భూ రీసర్వే గ్రామసభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ... భూ రికార్డులను ప్రక్షాళన చేసి ఇలాంటి భూ తగాదాలు లేకుండా ఉండేందుకే భూరీసర్వే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. భూ సమస్యల పరిష్కారానికై నిర్వహించే గ్రామసభ నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. గ్రామ సభలకు ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు పలి కి రిసర్వేకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి ల్యాండ్ సర్వే కిషన్, నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ,నర్సాపూర్ తహసిల్దార్ శ్రీని వాస్ , రెవెన్యూ అధికారులు,సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా ఖో ఖో జట్లకు క్రీడా దుస్తులు పంపిణీ చేసిన కరీంనగర్ డైరీ

కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 15



ఉమ్మడి కరీంనగర్ జిల్లా (పెద్దపల్లి జిల్లా మినహా) బాలబాలికల జూనియర్ ఖో ఖో జట్లకు కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులను పంపిణీ చేశా రు. రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహి స్తున్న 45వ రాష్ట్రస్థాయి జూనియర్స్ ఖో ఖో పోటీల్లో కరీంనగర్ జిల్లా జట్లు పాల్గొంటున్నాయి. ఈ జట్లకు కరీంనగర్ డైరీ చైర్మన్ చలిమెడ రాజేశ్వరరావు అసిస్టెంట్ మేనేజర్ విష్ణు చేతులమీదుగా ఈ క్రీడా దుస్తులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతలుగా నిలవాలన్నా రు. క్రీడాకారులకు, క్రీడలకు కరీంనగర్ డైరీ ఎల్లవేళలా సహాయ సహకారాలను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వై మహేందర్ రావు, జిల్లా సంఘ ఉపాధ్యక్షులు ఆర్ ఐ ఆ పోలీస్ కుమారస్వామి, రాష్ట్ర ఖో ఖో సంఘ రెఫ్రిస్ బోర్డ్ కన్వీనర్ వంగపల్లి సూర్యప్రకాష్, అంతర్జాతీయ రెఫరీ డాక్టర్ ఏ రవీందర్, జిల్లా సంఘ కోశాధికారి సిహెచ్ తిరుపతిరెడ్డి, సంఘ సభ్యులు కట్ట సంతోష్, బి శేఖర్, రాజబాబు,, కోచ్ లు వెంకటేష్, డప్పు రమేష్ సీనియర్ క్రీడాకారులు రాములు, యోగేష్ తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినె

ముక్తా దేవి ఆలయంలో సామూహిక కుంకుమార్చన



ముధోల్: 16అక్టోబర్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రమైన ముధోల్ లోని దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్క రించుకొని ముక్తాదేవి (గ్రామదేవత) ఆలయంలో సుమారు 50 మంది మహిళలచే సామూ హిక కుంకు మార్చన పూజలను శుక్రవారం నిర్వ హించారు.ఈ సందర్భంగా వేద పం డితులు ప్రణీత్ మహారాజ్ ఆధ్వ ర్యంలో వేదమంత్రోచ్చరణాల మధ్య గణపతి, గౌరీ, కలశ, కుంకుమార్చన పూజలను నిర్వహింప జేశారు.కుంకుమార్చన పూజలను మహిళలు భక్తి శ్రద్ధలతో చేశారు. దీంతో అమ్మవారి దయతో గ్రామస్తులందరూ అష్టశ్వ ర్యాలు ఆయురా రోగ్యాలతో ఉంటూ పంటలు సమృద్ధిగా పండాలని గ్రామ దేవతను వేడుకున్నారు.

దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి




జగిత్యాల అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక)

జగిత్యాల రూరల్ మండలంలోని నర్సింగపూర్, హబ్సిపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారి మండపాలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.గ్రామాల్లో మహిళలు, గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

జనగణన సిబ్బందికి కలెక్టరేట్లో శిక్షణ కార్యక్రమం


నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక)



జిల్లా ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో భారత జనాభా గణన -2027 కు సంబంధించి మున్సిపాలిటీ, తహసీల్దార్ కార్యాలయాల్లోని చార్జ్ క్లర్క్ లు, టెక్నికల్ అసిస్టెంట్లకు కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గురువారం రెండవ దశ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంబంధిత జనగణన సిబ్బందికి వివిధ అంశాల్లో క్షుణ్ణంగా శిక్షణ ఇచ్చారు. జనగణన ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండి, ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా ప్రక్రియను పూర్తి చేయాల న్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి గంగారెడ్డి, డైరెక్టరేట్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్ తెలంగాణ డి.వి. రమణ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఏలూరి కృష్ణమూర్తిని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

పాలకుర్తి,అక్టోబర్ 16(తెలంగాణ పత్రిక):



పాలకుర్తి మండలం శాతపురం గ్రామానికి చెందిన, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలూరి కృష్ణమూర్తి అనారోగ్యం కారణంగా శాస్త్ర చికిత్స చేసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,వారిని పరామర్శించి ధైర్యాన్ని కల్పించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారి వెంట బీఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా నాయకులు ఐలేని సుధాకర్ రెడ్డి, పార్టీ నాయకులు పశు లాది పోశయ్య, వార్డు సభ్యులు ఆనగంటి వెంకటేశ్వర్లు, బొందుగుల విజయ్ , గన్న కృష్ణమూర్తి, వల్లపు యాదగిరి, ఐలేని యాకం రెడ్డి, బీరెల్లి రవివర్మ, పసులాది రాజు, తోడేటి చిన్న యాకయ్య, వట్టిపల్లి శ్రీశైలం,బీరెల్లి ముత్తయ్య, వెంకన్న, యువ నాయకులు ఐలేని శ్రవణ్ రెడ్డి, పసులాది ఉపేందర్, పశులది మహేష్, తదితరులున్నారు.

సరస్వతి అమ్మవారి సాక్షిగా విద్యార్థులకు అక్షర కానుకలు

-యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శరన్నవ రాత్రులు
-పుస్తకాలు, పెన్నులు, పలకల పంపిణీ చేసిన బెదురు నర్సింలు
-విద్యార్థుల చేతుల్లో పుస్తకాలు.. భవిష్యత్తుకు విద్యా బాటలు!

నంగునూరు, అక్టోబరు 16(తెలంగాణ పత్రిక):



దేవీ శరన్నవ రాత్రుల్లో భాగంగా శుక్రవారం అమ్మవారి సరస్వతి అవతారం సందర్భంగా సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేట విద్యార్థులను ప్రోత్సహం అందించేందుకు యువసేన యూత్ అసోసియేషన్ ముందడుగు వేసింది. ఆధ్యాత్మిక వేడుకకు సేవా కార్యక్రమాన్ని జోడించింది. బెదురు నర్సింలు ఆర్థిక సాయంతో చిన్నారులకు చదువుపై ఆసక్తి పెంచేలా పుస్తకాలు, పెన్నులు, పలకలను పంపిణీ చేసింది. యువసేన యూత్ అసోసియేషన్ మూడో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బెదురు నర్సింలు విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పలకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బెదురు తిరుపతి పాల్గొన్నారు. సరస్వతి అమ్మవారి అవతారాన్ని పురస్కరించుకుని విద్యాసామగ్రి పంపిణీ చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థుల అభ్యున్నతికి విద్య ఎంతో కీలకమని ఈ కార్యక్రమం చాటి చెప్పింది. చిన్నారులకు అవసరమైన విద్యాసామగ్రిని అందించడం ద్వారా వారిలో చదువుపై ఆసక్తిని పెంపొందించే ప్రయత్నం చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు. మతపరమైన వేడుకలతో పాటు సామాజిక సేవకు ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు. యువత సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ కార్యక్రమం సందేశం ఇచ్చింది. యువసేన యూత్ అసోసియేషన్ మూడో వార్షికోత్సవం సందర్భంగా చేపట్టిన ఈ కార్యక్రమం విద్యార్థుల పట్ల సామాజిక బాధ్యతను చాటి చెప్పింది.

కుంకుమార్చనలు.. వెయ్యి దీపాల వెలుగులు!

-శరన్నవరాత్రి వేడుకల్లో భక్తిశ్రద్ధలు
-లిఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న సిద్ధన్నపేట, తిమ్మాయిపల్లి

నంగునూరు, అక్టోబరు 16(తెలంగాణ పత్రిక):



అమ్మవారి నామస్మరణ.. మహిళల కుంకుమ అర్చనలు. వెయ్యి దీపాల వెలుగులు.. భక్తుల సందడితో గ్రామాల్లో శరన్నవ రాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేటలో యువసేన ఆధ్వర్యంలో దుర్గమ్మ తల్లి సన్నిధిలో కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. తిమ్మాయిపల్లిలో రాక్ స్టార్ యూత్, రెడ్డి సంఘం ఆధ్వర్యంలో వెయ్యి దీపాల అలంకరణ చేపట్టారు. ఈ కార్యక్రమాలతో గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

సిద్ధన్నపేటలో కుంకుమార్చనలు

సిద్ధన్నపేటలో యువసేన ఆధ్వర్యంలో శుక్రవారం దుర్గమ్మ తల్లి సన్నిధిలో కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గ్రామానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కుంకుమార్చనలు నిర్వహిస్తూ భక్తి పారవశ్యంలో మునిగి పోయారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ప్రతి కుటుంబానికి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని అమ్మవారిని వేడుకున్నారు. మహిళల పూజలతో దుర్గామాత మండపం పరిసరాల్లో భక్తిభావం వెల్లివిరిసింది.

వెయ్యి దీపాల వెలుగుల్లో తిమ్మాయిపల్లి

నంగునూరు మండలం తిమ్మాయిపల్లిలో రాక్ స్టార్ యూత్, రెడ్డి సంఘం ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి అమ్మవారి మండపం సమీపంలో వెయ్యి దీపాలను వెలిగించారు. మహిళలు భక్తితో దీపాలు వెలిగించారు. దీపాల కాంతులతో



ఆలయ పరిసరాలు దేదీప్యమానంగా మారాయి. గ్రామంలోని మార్గాలు వెలుగులతో నిండిపోయాయి. ఈ దృశ్యం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దీపాల వెలుగులు, అమ్మవారి నామస్మరణతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ కార్యక్రమాలు భక్తిభావాన్ని చాటిచెప్పాయి. శరన్నవరాత్రి వేడుకలు గ్రామాల్లో భక్తులను ఒక్కచోట చేర్చి ఆధ్యాత్మిక సందడిని నింపాయి.

ఈశ్వరాలయంలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

-సరస్వతి దేవి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు
-భక్తిశ్రద్ధలతో ఘనంగా కుంకుమార్చన.. పల్లకి సేవ

పాపన్నపేట, అక్టోబర్ 16:(తెలంగాణ పత్రిక)



పాపన్నపేట మండలంలోని యూసుఫ్ పేట గ్రామంలో ఈశ్వరాలయ ప్రాంగణంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు శ్రీ సరస్వతి దేవి రూపంలో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు రమేష్ శర్మ మంత్రోచ్చరణల నడుమ అమ్మవారికి విశేష కుంకు మార్చన పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భజన పాటలతో భక్తుల జయ జయ ద్వానాల నడుమ అమ్మవారి పల్లకి సేవ కన్నుల పండువగా సాగింది. భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ



కమిటీ సభ్యులు, మహిళలు, చిన్నారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కృపాకటాక్షాలు పొందారు.

నార్సింగి మాజీ సర్పంచ్ కిష్టయ్య మృతి..పార్టీకి తీరని లోటు

-మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి.. అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబ సభ్యులకు పరామర్శ

పాపన్నపేట, అక్టోబర్ 16:(తెలంగాణ పత్రిక)



పాపన్నపేట మండలం నార్సింగి గ్రామ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు నీలగిరి కిష్టయ్య మృతి పార్టీకి తీరని లోటని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కిష్టయ్య అంత్యక్రియల్లో పాల్గొన్న ఆమె, ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కిష్టయ్య మృతి విషయం తెలుసుకున్న పద్మా దేవేందర్ రెడ్డి నార్సింగి గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కిష్టయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కుమ్మరి జగన్, సర్పం



చులు మల్లేశం, సాయి రెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కుబేరుడు, నాయకులు దుర్గయ్య, బాబాగౌడ్, గోపాల్, అనిల్ రెడ్డి, బద్రి మల్లేశం, ఏడుపాయల శ్రీనివాస్ గౌడ్, వెంకట్ రాములు, దండోల్ల సామెల్, నర్సింలు, మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కృషితో అంగన్వాడీ భవనం,కిచెన్ షెడ్ మంజూరు

జగిత్యాల అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక)

కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ కృషితో మెట్ పల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి అంగన్వాడీ భవనం, చెర్లకొండాపూర్ గ్రామంలో పాఠశాలకి కిచెన్ షెడ్కు నిధులు మంజూరు. మెట్పల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణానికి రూ.12 లక్షలు, చెర్లకొండాపూర్ గ్రామంలోని ఎంపీపీస్ పాఠశాలలో కిచెన్ షెడ్ నిర్మాణానికి రూ.5 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఇటీవల కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ని కలిసి ఆయా గ్రామాల్లో నెలకొన్న అవసరాలను వివరించి, అంగన్వాడీ భవనం మరియు పాఠశాలలో కిచెన్ షెడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు సంబంధిత అధికారులు ప్రతిపాదనలను పరిశీలించి నిధులు మంజూరు చేశారు.

పట్టా ఉన్నా.. హక్కు దక్కేనా

-22-ఏ భూముల చిక్కుముడి.. సామాన్యుడి ఆస్తికి భరోసా ఎప్పుడు?

-ప్రభుత్వ భూముల పరిరక్షణకు చట్టం..

-ప్రైవేటు యజమానులకు మాత్రం అవస్థలు!

-ప్రత్యేక కథనం -- 1





తెలంగాణ పత్రిక ప్రతినిధి, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 16:

జీవితకాలం కష్టపడి సంపాదించిన డబ్బుతో కొనుగోలు చేసిన స్థలం.. పిల్లల భవిష్యత్తు కోసం దాచుకున్న ఆస్తి.. అవసరానికి అమ్ముకుందామంటే రిజిస్ట్రేషన్‌కు అడ్డంకి! చేతిలో పట్టా, పాత రిజిస్ట్రేషన్ పత్రాలు ఉన్నా.. ప్రభుత్వ రికార్డుల్లో 22-ఏ నిషేధిత జాబితా పేరు కనిపిస్తే యజమాని పరిస్థితి ఏమిటి? తెలంగాణలో వేలాది ఎకరాల భూములకు సంబంధించిన ఈ సమస్య ఇప్పుడు సామాన్యుల ఆస్తి హక్కులపై చర్చకు దారితీస్తోంది.

అసలు ఏమిటీ 22-ఏ?

రిజిస్ట్రేషన్ చట్టం, 1908లోని సెక్షన్ 22-ఏ ప్రకారం నిర్దిష్ట వర్గాల ఆస్తుల రిజిస్ట్రేషన్లపై నిషేధాలు విధించవచ్చు. ప్రభుత్వ భూములు, చట్టపరమైన పరిమితులున్న ఇతర ఆస్తులను అక్రమ లావాదేవీల నుంచి కాపాడటం దీని ప్రధాన ఉద్దేశం. అయితే నిషేధిత జాబితాలో ప్రైవేటు ఆస్తి తప్పుగా చేరితే దాని ప్రభావం యజమానిపై పడుతుంది. ఆస్తిని విక్రయించాలన్నా, కొన్ని సందర్భాల్లో తనఖా పెట్టి రుణం పొందాలన్నా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. అయితే ప్రతి కేసులోనూ ఇదే పరిస్థితి ఉంటుందని చెప్పలేం. ఆస్తి పత్రాలు, నిషేధానికి కారణం, సంబంధిత చట్టపరమైన అంశాలే కీలకం.

ప్రభుత్వ గణాంకాలు ఏం చెబుతున్నాయి?

2026 సెప్టెంబరులో ప్రచురితమైన నివేదిక ప్రకారం, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో 22-ఏ జాబితాలో ఉన్న ప్రైవేటు భూముల విస్తీర్ణం 3,95,852 ఎకరాలుగా ఉందని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. 2026 ఆగస్టు 30 నాటికి అది 3,73,980 ఎకరాలకు తగ్గినట్లు పేర్కొన్నారు. అయితే విస్తీర్ణం తగ్గడం ఒక్కటే బాధితుల సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యాయని చెప్పడానికి సరిపోదు. ఎన్ని దరఖాస్తులు పరిష్కారమయ్యాయి? ఇంకా ఎన్ని కుటుంబాలు రిజిస్ట్రేషన్ కోసం ఎదురుచూస్తున్నాయి? అన్నది కీలకం. రేపటి కథనంలో.. ప్రభుత్వం ప్రకటించిన పరిష్కార మార్గాలు ఏమిటి? అర్హమైన ఇళ్లకు, ప్లాట్లకు రిజిస్ట్రేషన్ల అవకాశం ఎలా కల్పించనున్నారు? ఉత్తర్వులు వచ్చాక కూడా బాధితులకు ఎదురవుతున్న అసలు సమస్యలేమిటి?

కోటగిరిలో వైభవంగా శ్రీ శతచండి యాగం

-శ్రీ సార్వజనిక్ దేవి నవరాత్రి ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో.





కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 16.

కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ సార్వజనిక్ దేవి నవరాత్రి ఉత్సవ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో 25వ. రజతోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం నాడు విఠలేశ్వర్ మందిరం వద్ద శ్రీ శత చండీయాగంలో మాజీ జెడ్పిటిసి పుప్పాల శంకర్ దంపతులు, మాజీ సర్పంచ్ బీర్కూరు గంగాధర్ దంపతులు, మాశెట్టి నర్సయ్య సేట్ దంపతులు, కాయపల్లి బుగ్గరాజు దంపతులతో పాటు వివిధ జంటలు శ్రీ శత చండీయాగంలో పాల్గొని సరస్వతి దేవి రూపంలో దర్శనమిచ్చిన దేవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెయ్యి మంది పిల్లలతో సరస్వతి దేవి రూపంలో ఉన్న దేవికి ప్రత్యేక పూజలు చేసి పెన్నులు పుస్తకాలను పంపిణీ చేశారు. 16వ తేదీన మహాలక్ష్మి రూపంలో 17న దుర్గ మాత దేవి రూపంలో దర్శనమిస్తుందని వారు అన్నారు.. ఈ చండీయాగంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారన్నారు. ఈ సందర్భంగా శ్రీసార్వజనిక్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ .... 16, 17, 18 తేదీలలో మూడు రోజుల పాటు శ్రీ శత చండీయాగం నిర్వహిస్తూ, ప్రతినిత్యం అమ్మవారు బిక్షపరులచే మండపం వద్ద ప్రత్యేక పూజ ఆరతులు ఘనంగా జరుపబడుతున్నాయన్నారు. అనంతరం విఠలేశ్వర్ ఆలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని పత్తి సురేష్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సార్వజనిక్ దేవి నవరాత్రి ఉత్సవాల కమిటీ నిర్వాహకులు, మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్ కాపుగాండ్ల శ్రీనివాస్ బీమా సాయి రెడ్డి పత్తి సతీష్ విట్టల్ గోక శంకర్ దినేష్ రమేష్ సురేష్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

క్రమం తప్పకుండా కళ్యాణ లక్ష్మి షాది ముభారక్ చెక్కులు

-రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి..

-ఎల్ నినో ప్రభావంతో సాగునీటి కొరత..

-రైతన్నలు అందరూ సహకరించాలి..

-రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు









పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఆర్. కె గార్డెన్స్ లో పెద్దపల్లి పట్టణ మరియు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 63 మంది లబ్ధిదారులకు రూ. 63,07,308/- విలువైన కళ్యాణ లక్ష్మి షాది ముభారక్ చెక్కులను ప్రభుత్వ విప్, పెద్దపల్లి చింత కుంట విజయరమణ రావు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పంపిణి చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో క్రమ తప్పకుండా కళ్యాణ లక్ష్మి షాది ముభారక్ చెక్కులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఎల్ నినో ప్రభావంతో సాగునీటి కొరత ఏర్పడిందని రైతులందరూ గమనించాలని రైతన్నలందరూ ఆరు తడి పంటల పట్ల దృష్టి సారించాలని కోరారు. ఈ సీజన్లో రైతుల పంట పొలాలకు సాగునీరు అందించడం కోసం జిల్లా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు నేతృత్వంలో భారీ నీటి పారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పంట పొలాలకు సాగునీరు అందించడం జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుండి ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 5 లక్షల నుండి 10 లక్షల వరకు ఆరోగ్య శ్రీ పెంపు, రూ. 500 లకె గ్యాస్ సిలిండర్, నూతన రేషన్ కార్డులు, ఉచిత సన్న బియ్యం పంపిణీ మరియు తదితర సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని తెలిపారు. రైతన్నలు వరి సాగు కాకుండా ఇతర పంటలు వేసుకోవాలని ఆ పంటలను ప్రభుత్వం తరుపున కొనుగోలు చేసే బాధ్యత తనదే అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, తహసీల్దార్, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

జగిత్యాల నుండి నూకపల్లి అర్బన్ కాలనీకి ఐదు ట్రిపుల బస్ సర్వీస్

-ప్రారంభించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





జగిత్యాల, అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలోని ఇందిరమ్మ అర్బన్ హౌసింగ్ కాలనీలో 2 కోట్ల 77 లక్షలతో నిర్మిస్తున్న 33/11 సబ్ స్టేషన్ను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. అనంతరం నూకపల్లి అర్బన్ కాలనికి ఐదు ట్రిప్పులతో కూడిన ఆర్టిసి బస్సును ప్రారంభించారు. మంత్రి ఎమ్మెల్యే వెంట జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ డిసిసి అధ్యక్షుడు గాజంగి నందయ్య జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణిశ్రీనివాస్ ఆర్డిఓ మధుసూదన్ మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జెల్ల రవీందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి కౌన్సిలర్లు విద్యుత్ అధికారులు నాయకులు నూకపెల్లి అర్బన్ హౌసింగ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవార్లను దర్శించుకున్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

-నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు



జగిత్యాల అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక)

జగిత్యాల పట్టణంలో నిర్వహిస్తున్న అమ్మవారి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పట్టణంలోని పలు అమ్మవారి ఆలయాలను సందర్శించి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించడం, మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవడం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో భక్తులు నిర్వహిస్తున్న అమ్మవారి ఉత్సవాల్లో పాల్గొంటూ భక్తులకు అందుబాటులో ఉంటున్న అడువాల జ్యోతి లక్ష్మణ్‌ను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చెట్టి గంగాధర్, సిరికొండ పద్మ సింగారావు, పంబాల సుజాత రాము, భార్గవ్, మున్సిపట్ల లక్ష్మీనారాయణతో పాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

వల్మిడి రామాలయానికి శతగోపం బహుకరణ



పాలకుర్తి అక్టోబర్ 16(తెలంగాణ పత్రిక):

జనగామ జిల్లా పాలకుర్తి మండలం వల్మిడి గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి భక్తులు సుమారు రూ.2 లక్షల విలువైన శతగోపాలను బహుకరించారు. స్వామివారి సేవలో భాగంగా భక్తులు ఈ పవిత్ర కానుకను ఆలయానికి సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవస్థానానికి విలువైన శతగోపాలను అందించిన దాతల సేవను ఆలయ అధికారులు గ్రామ ప్రజలు మరియు భక్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ వెంకటరెడ్డి,ఆలయ అర్చకులు చక్రవర్తుల కళ్యాణ సుందరాచార్యులు ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

దుర్గాదేవి అమ్మవారికి పాత్రికేయ మిత్రుల ప్రత్యేక పూజలు

-పాపిరెడ్డి కాలనీలో నారికేళ నైవేద్యం సమర్పణలి



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక)

శ్రీ దుర్గా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన పాత్రికేయ మిత్రులు రాజా రవి, సురభి వెంకటేశ్వరరావు, బోయపాటి రాజేష్, అనిల్ బాబు, రామకృష్ణ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీ దుర్గాదేవి అమ్మవారికి నారికేళ నైవేద్యం సమర్పించి, లోకకల్యాణం, ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సమాజంలో శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని ప్రార్థించారు. నవరాత్రి ఉత్సవాలు భక్తిభావాన్ని, ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడంతో పాటు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పాత్రికేయ మిత్రుల రాకతో ఉత్సవ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు డి,యాదగిరి,బీ. శేఖర్,ఏమ్. నాగరాజు,బీ. మనోజ్ ,పి.వెంకటరెడ్డి, బీ,యాదయ్య, ఏ.ఖసీమ్ సాగర్, ఆర్,ఉపేందర్,ఎన్.అంజి,డీ. అంజి,సాయి,ఈ. గణేష్,వెంకటేశ్, వారికి ఆహ్వానం పలికి, అమ్మవారి ఆశీస్సులు అందుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు..

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బలం

ఆడబిడ్డలకు వరం కల్యాణలక్ష్మి పథకం

-ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్



ముధోల్: 16అక్టోబర్(తెలంగాణ పత్రిక)

పేదింటి ఆడబిడ్డలకు వరం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకమని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారా వు పటేల్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజర య్యారు.ఈ సందర్భంగా 58 కళ్యాణ లక్ష్మి, 30 షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదు గా లబ్ధిదారులకు అందజేసి మాట్లా డారు. ఇప్పటివరకు ముధోల్ నియో జకవర్గ వ్యాప్తంగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎలాంటి ఇబ్బందులు లేకుండా లబ్ధిదారుల కు దరఖాస్తు చేసుకున్న వెంటనే మంజూరు చేయించడం జరిగింద న్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో తులం బంగారం ఇస్తామని ఇప్ప టివరకు ఇచ్చిన దాఖలాలు లేవ న్నారు. అంతకుముందు మండల కేంద్రంలోని నిరుద్యోగ ఎస్సీ మహి ళలకు ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ చేశారు. నిరుద్యోగ ఎస్సి మహిళ లకు స్వయం ఉపాధి కల్పించేం దుకు వైష్ణవి యువభారత్ స్కిల్ అకాడమిక్-శ్రీ టెక్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ పొందిన మహిళలకు కుట్టుమిషన్లను అందించినట్లు పేర్కొన్నారు. దీంతో మహిళలు జీవనోపాధి పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు,నా యకులు ,ఆయా గ్రామాల సర్పంచ్ లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కనకదుర్గాదేవిని దర్శించుకున్న పాత్రికేయులు



రాయికల్ మండల అక్టోబర్ 16(తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని మహితాపూర్ గ్రామ శివారులోని శ్రీగిరి పర్వతంపై కొలువుదీరిన శ్రీ కనకదుర్గాదేవి అమ్మవారిని శుక్రవారం పలువురు పాత్రికేయులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాత్రికేయులు సింగిడి శంకరయ్య, వాసం లింబాద్రి,సింగాని శ్యాంసుందర్, గంగాధరిసురేష్, వెంకటేష్,కళ్యాణ్ , గంగాధర్,రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ జెండాలు పక్కనపెట్టి.. సమాజ అభ్యున్నతికి ఐక్యంగా కదలాలి

-రజకుల సంక్షేమమే లక్ష్యంగా పోరాడాలి

-రజక రిజర్వేషన్ సమితి అధ్యక్షుడిగా బండి మల్లేశం ఏకగ్రీవ ఎన్నిక

నంగునూరు, అక్టోబర్ 16(తెలంగాణ పత్రిక):

రాజకీయ పార్టీలకు అతీతంగా రజక సమాజ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ గణేశ్ పిలుపునిచ్చారు. జాతి ఐక్యతే బలమని, హక్కుల సాధనకు సంఘటిత పోరాటమే మార్గమని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన రజక సంఘం మండల కమిటీ ఎన్నికల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రపంచం ఎంతో అభివృద్ధి చెందుతున్నా రజకుల జీవితాల్లో ఆశించిన మార్పు రావడం లేదని విజయ గణేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్నా రజకుల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆరోపించారు. రజకుల సంక్షేమం కోసం ప్రతి రజక



బిడ్డ కృషి చేయాలని జిల్లా అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య కోరారు. రాజకీయాలకు అతీతంగా సమాజ అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. నవంబరు నెలలో నిర్వహించనున్న తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి నాలుగో మహా సభను విజయవంతం చేయాలని విజయ గణేశ్ కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా రజకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జాతి ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. రజకుల సంక్షేమం, హక్కుల సాధన కోసం సమష్టిగా కృషి చేయాలని నాయకులు పేర్కొన్నారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో నంగునూరు మండల అధ్యక్షుడిగా బండి మల్లేశం (సిద్ధన్నపేట) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా గుండెల్లి మల్లయ్య(ఖానాపూర్), సుంకరి మహాదేవ్ (ఘనపూర్) ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షు లుగా వర్కోలు బాగయ్య, పావురాల సాయి చరణ్, అనరాజు చందు (నంగునూరు) నియమితులయ్యారు. ప్రధాన కార్యద ర్శిగా పులిపాక సంపత్ (నాగరాజు పల్లి), కోశాధికా రిగా కంచర్ల రాజు (కోనాయిపల్లి), వర్కింగ్ ప్రెసిడ ెంట్‌గా నర్మెట లక్ష్మణ్ (ఆంక్షపూర్), కార్యదర్శిగా బస్వరాజు భాస్కర్ (కొండంరాజుపల్లి) నియమితుల య్యారు. యూత్ అధ్యక్షుడిగా అనురాజు మహేశ్ (సిద్ధన్నపేట), యూత్ ప్రధాన కార్యదర్శిగా రాచకొం డ రామ్ (బద్దిపడగ), యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా భాస్కర్ (ఆంక్షాపూర్) ఎంపికయ్యారు. జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడిగా బస్వరాజు రాములు (పాలమాకుల), జిల్లా కన్వీనర్‌గా అనరాజుల నాగరాజు (నంగు నూరు) నియమితులయ్యారు. ఈ కార్యక్రమ ంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దిటి రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల సత్య స్వామి, జిల్లా మీడియా కన్వీనర్ జూపల్లి నర్సింలు, మండలంలోని వివిధ గ్రామాల రజకులు పాల్గొన్నారు.

పంటలు కాపాడేందుకే ఎస్సారెస్పీ నీటి విడుదల

-ప్రభుత్వాన్ని ఒప్పించి సాగునీరు అందిస్తున్నాం.

-రైతుల ప్రయోజనాలే ముఖ్యం..

-ప్రతిపక్షాలది అనవసర రాద్ధాంతం.

-రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లిఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాలకు డి-83, డి-86 ప్రధాన కాల్వల ద్వారా సరఫరా అవుతున్న సాగునీటిని పెద్దపల్లి పట్టణంలోని చందపల్లి ప్రధాన కాలువ వద్ద శుక్రవారం రోజున స్థానిక నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పరిశీలించారు కాల్వల ద్వారా నీటి సరఫరా తీరును పరిశీలించి, పంటలకు చివరి తడులు అందించాల్సిన ప్రస్తుత పరిస్థితులపై ప్రభుత్వ విప్ విజయరమణ రావు వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ప్రస్తుత పరిస్థితుల్లో పంటలకు నీరు అందకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నేతృత్వంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని సంప్రదించి ఎస్సారెస్పీ నుంచి నీటి విడుదలకు అంగీకారం పొందినట్లు వివరించారు. నీటి లభ్యత





తక్కువగా ఉన్నప్పటికీ రైతుల అవసరాలకు ప్రాధా న్యం ఇచ్చి సాగునీరు అందించేందుకు ప్రభు త్వం చొరవ చూపిందన్నారు. రైతుల ప్రయోజనాలే తమకు ముఖ్యమని, వారి పంటలను కాపాడేందుకు నిరంత రం కృషి చేస్తామని ప్రభుత్వ విప్ విజయ రమణ రావు స్పష్టం చేశారు. సాగునీటి విషయంలో రైతుల కు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతుల సమస్య లను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉం దని, ఆదిశగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొ న్నారు. మరోవైపు, సాగునీటి అంశంపై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని ఆయన విమర్శిం చారు. వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోకుండా విమర్శలు చేయడం సరికాదన్నారు. రైతులకు నీరు అందిం చేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను గుర్తించా లని సూచించారు. రైతుల సంక్షేమం, పంటల పరిరక్షణే లక్ష్యంగా ముందుకు సాగుతామని ప్రభుత్వ విప్ విజయరమణ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, తహసీ ల్దార్, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, మున్సిపల్ కౌన్సిల ర్లు, పలు గ్రామాల సర్పంచులు,మండల పార్టీ అధ్య క్షులు, పట్టణ అధ్యక్షులు ప్రజాప్రతినిధులు, కాం గ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

-రామగుండంలో అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

-జనవరి 15 నాటికి నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలి

-నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పనులను ఫిబ్రవరి నాటికి పూర్తి చేయాలి

-జీవో 76 దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన అక్టోబర్ 25లోగా పూర్తి చేయాలి

-విద్యాసంస్థల్లో అదనపు తరగతి గదుల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి

-రామగుండం నగరంలో పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్-16 (తెలంగాణ పత్రిక)

రామగుండం నగరంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షసంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రామగుండం నగరంలో విస్తృతంగా పర్యటించారు. రామగుండం--లింగాపూర్ రహదారి నిర్మాణ పనులు, రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు, నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పనులు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నిర్వహణ, 36వ డివిజన్‌లో జరుగుతున్న జీవో 76 దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అలాగే రామగుండం ప్రభుత్వ జూనియర్ కళాశాల, శారదానగర్‌లోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల పనులను, మంథని మండలం చిల్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్‌ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,రామగుండం--లింగాపూర్ రహదారి నిర్మాణ పనులకు ఆటంకంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, నీటి పైపులైన్లను త్వరితగతిన మార్చేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విద్యుత్ స్తంభాల మార్పిడి, పైపులైన్ల తరలింపు పనులను వెంటనే చేపట్టి, రహదారి నిర్మాణ పనులు వేగంగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు జనవరి 15 నాటికి పూర్తి చేయాలిరామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మిస్తున్న నూతన ఆసుపత్రి భవన పనులను పరిశీలించిన కలెక్టర్, నిర్మాణ పనులను వేగవంతం చేసి జనవరి 15 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నూతన ఆసుపత్రి భవనాన్ని ప్రారంభించే దిశగా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు.నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని



సూచించారు.

నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మిస్తున్న నర్సింగ్ కళాశాల భవన పనులను పరిశీలించి, నిర్మాణ పనుల్లో వేగం పెంచి ఫిబ్రవరి నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారుభవన నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన వనరులను సమకూర్చుకొని పనులు నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

జీవో 76 దరఖాస్తుల పరిశీలన అక్టోబర్ 25లోగా పూర్తి చేయాలిలి

రామగుండం 36వ డివిజన్‌లో జరుగుతున్న జీవో 76 దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దరఖాస్తుల సంఖ్యను క్షేత్రస్థాయిలో ధ్రువీకరించడంతో పాటు, సంబంధిత భూములు సింగరేణి సంస్థకు చెందినవా లేదా అనే అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి, ధ్రువీకరణ ప్రక్రియను అక్టోబర్ 25లోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించి, రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఆసుపత్రిలోని సదుపాయాలను పరిశీలించారు. ఆసుపత్రిలో అన్ని రకాల స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులో ఉన్నందున శస్త్రచికిత్సల సంఖ్యను పెంచాలని సూచించారు. ప్రజలు శస్త్రచికిత్సల కోసం ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.రోగులకు నాణ్యమైన వైద్యం అందించడంతో పాటు ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పారిశు ధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

అదనపు తరగతి గదుల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి



రామగుండం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, శారదానగర్‌లోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల పనులను పరిశీలించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, పాఠశాలల్లో చేపడుతున్న మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ిఅదనపు తరగతి గదుల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని, నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు. మహిళా సమాఖ్యల సోలార్ ప్లాంట్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి మంథని మండలం చిల్లపల్లి గ్రామంలో గౌతమి మహిళా సమాఖ్య, రామగిరి మహిళా సమాఖ్యల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఒక మెగావాట్ సామర్థ్యం గల సోలార్ ప్లాంట్‌ను పరిశీలించారు. ప్రస్తుతం ప్లాంట్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని, రోజుకు 6,000 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు వివరించారు. అయితే ప్రత్యేక విద్యుత్ లైన్ అందుబాటులో లేకపోవడంతో ప్రస్తుతం రోజుకు సుమారు 4,500 యూనిట్ల విద్యుత్‌ను గుంజపడుగు సబ్‌స్టేషన్‌కు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.ప్రత్యేక విద్యుత్ లైన్ ఏర్పాటుకు సుమారు రూ.28 లక్షల అంచనా వ్యయం అవసరమవుతుందని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యేక విద్యుత్ లైన్ ఏర్పాటుతో సోలార్ ప్లాంట్ ద్వారా విద్యుత్ సరఫరా సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ పర్యటనలో టీజీ యం ఎస్ ఐ డి ఎస్ అధికారి విశ్వప్రసాద్,టీజీ ఈ డబ్ల్యూఐ డి ఎస్ ఏఈ రమేష్, ఈఈ రామకృష్ణ, అదనపు డీఆర్డీఏ అధికారి రవీందర్, డీఈ ప్రభాకర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జనగణన ప్రక్రియను ఖచ్చితత్వంతో, పకడ్బందీగా నిర్వహించాలి

-జనాభా గణనలో ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి వివరాలను నమోదు చేయాలి
-జనగణన మార్గదర్శకాలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి
-వర్క్ అండ్ టెక్నికల్ అసిస్టెంట్లకు జనగణనపై శిక్షణ కార్యక్రమం నిర్వహణ
-అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

పెద్దపల్లి,ప్రతినిధి అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక)





రానున్న రెండో విడత జనగణన ప్రక్రియను పకడ్బందీగా, ఖచ్చితత్వంతో నిర్వహించాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుసంబంధిత సిబ్బందికి సూచించారు. జనగణనలో భాగంగా ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి వివరాలను నిబంధనల ప్రకారం నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా విధులు నిర్వహించాలని తెలిపారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెండో విడత జనగణనకు సంబంధించి వర్క్ అండ్ టెక్నికల్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలలో ప్రారంభం కానున్న జనగణన ప్రక్రియలో భాగంగా, ఇప్పటికే గృహాల జాబితా తయారీ ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో తదుపరి చేపట్టనున్న జనాభా గణనకు సంబంధించి సిబ్బందికి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ, జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల రూపకల్పనకు కీలకమైన దని తెలిపారు. జనాభా గణనలో సేకరించే వివరాలు ఖచ్చితంగా ఉండేలా సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఇప్పటికే పూర్తయిన గృహాల జాబితా ప్రక్రియను ఆధారంగా చేసుకుని, కేటాయించిన ప్రాంతాల్లోని ప్రతి కుటుంబాన్ని గుర్తించి జనాభా గణన చేపట్టాలని తెలిపారు. ఎవరూ గణన నుంచి మినహాయించబడకుండా ప్రతి ఇంటిని సందర్శించి, కుటుంబ సభ్యుల వివరాలను నిర్దేశిత ప్రశ్నావళి, అధికారిక మార్గదర్శకాల ప్రకారం నమోదు చేయాలని సూచించారు. జనగణనలో భాగంగా ప్రజల నుంచి సేకరించే వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని, ఊహాజనిత సమాచారానికి తావివ్వకూడదని తెలిపారు. వివరాల నమోదు సమయంలో సందేహాలు తలెత్తితే సంబంధిత అధికారుల సూచనలు తీసుకోవాలని, సాంకేతిక పరికరాలు లేదా డిజిటల్ వ్యవస్థలను వినియోగించే సందర్భంలో శిక్షణలో సూచించిన విధానాలను అనుసరించాలని పేర్కొన్నారు.ప్రజల నుంచి సేకరించిన వ్యక్తిగత వివరాల గోప్యతను తప్పనిసరిగా కాపాడాలని, సమాచారాన్ని అనధికార వ్యక్తులతో పంచుకోకూడదని స్పష్టం చేశారు. జనగణనపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వారు సహకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జనగణన విధులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం జారీ చేసే మార్గదర్శకాలు, నిబంధనలు, నిర్దేశిత గడువులను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని, అప్పగించిన విధులను సమన్వయంతో నిర్వహించి జనగణన ప్రక్రియ విజయవంతమయ్యేలా కృషి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ , సి సెక్షన్ పర్యవేక్షకులు కోటేశ్వర్ , సెన్సెస్ ట్రైనర్ వర్షిత, సంబంధిత అధికారులు, వర్క్ అండ్ టెక్నికల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

యామిని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో పసికందుల మృతి

-నెల రోజుల్లో ఇద్దరు శిశువులు మృతి
-చెందారంటూ ఆరోపణలు.
-పట్టించుకోని డిఎంహెచ్వో.
-ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోని హాస్పిటల్ లను సీజ్ చేయాలని కలెక్టర్ ను కోరుతున్న ప్రజలు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 16



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని యామిని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా నెల రోజుల్లోనే ఇద్దరు పసికందులు మృతి చెందినట్లు వెలుగులోకి వచ్చింది. గుండాల మండలం అనంతోగు గ్రామానికి చెందిన పసికందు టేకులపల్లి మండలం చెందిన మద్రాస్ తండ గ్రామపంచాయతీకి చెందిన బట్టు దశరథు కుమార్తె దీక్షిత్ మృతి చెందినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఘటనలతో బాధిత కుటుంబాల్లో ఆవేదన వ్యక్తమవుతుండగా, ఆసుపత్రిలో వైద్య సేవలపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వైద్య సేవలపై విచారణ ఎప్పుడు?

ఒకే నెల వ్యవధిలో ఇద్దరు పసికందులు మృతి చెందినట్లు ఆరోపణలు రావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనలకు సంబంధించి వైద్య సేవల తీరుపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. వైద్యుల నిర్లక్ష్యం ఉందా? లేదా ఇతర వైద్యపరమైన కారణాలతో ఈ మరణాలు సంభవించాయా? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

జిల్లా అధికారుల స్పందన కోసం ఎదురుచూపులు.

ఈ వ్యవహారంపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్వో), జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ఆసుపత్రిలో తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. ఆసుపత్రి నిర్వహణ, వైద్యుల సేవలు, అత్యవసర వైద్య సదుపాయాలు, పసికందులకు అందించిన చికిత్సపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. విచారణలో నిర్లక్ష్యం లేదా నిబంధనల ఉల్లంఘనలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఆసుపత్రి గుర్తింపును సమీక్షించి, నిబంధనల ప్రకారం ఆసుపత్రి కార్యకలాపాలను నిలిపివేయాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజల ప్రాణాలతో చెలగాటం వద్దు!

వైద్యం కోసం ఆసుపత్రులకు వచ్చే పేద, మధ్యతరగతి కుటుంబాలకు భరోసా కల్పించాల్సిన బాధ్యత వైద్య రంగంపై ఉందని ప్రజలు పేర్కొంటున్నారు. ముఖ్యంగా పసికందుల మరణాలకు సంబంధించిన ఆరోపణలను అధికారులు తేలికగా తీసుకోకుండా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతున్నారు. నిజానిజాలు వెలికి తీసి హాస్పిటల్లో సీజ్ చేయాలని కలెక్టర్ ను ప్రజలు కోరుతున్నారు.

జనాభా గణన--2027 శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

-జనాభా గణనను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలి
-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్


కామారెడ్డి అక్టోబర్ 16, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాలో జనాభా గణన--2027 రెండవ దశకు సంబంధించి సెన్సెస్ ఛార్జ్ క్లర్క్లు, సాంకేతిక సహాయకులకు రెండు రోజుల శిక్షణా తరగతులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. అక్టోబర్ 16, 17 తేదీల్లో నిర్వహిస్తున్న ఈ శిక్షణలో జిల్లాలోని 25 మండలాలు, 4 మున్సిపాలిటీలకు చెందిన సిబ్బంది పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, జనాభా గణన అత్యంత కీలకమైన జాతీయ కార్యక్రమమని, ఇందులో ప్రతి వివరాన్ని ఖచ్చితత్వంతో నమోదు చేయాలని సూచించారు. శిక్షణా తరగతులను సిబ్బంది సద్వినియోగం చేసుకొని, జనాభా గణనకు సంబంధించిన విధివిధానాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సమయంలో నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. శిక్షణలో భాగంగా జనాభా గణనకు సంబంధించిన 40 రకాల ప్రశ్నలు, వాటి ద్వారా సమాచార సేకరణ విధానం, స్వీయ గణన ప్రక్రియ, సి.ఎం.ఎం.ఎస్. పోర్టల్లో చేపట్టాల్సిన సాంకేతిక ప్రక్రియలపై మాస్టర్ ట్రైనర్లు అవగాహన కల్పిస్తున్నారు. క్షేత్రస్థాయిలో సమాచార సేకరణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నిబంధనలను వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి రఘునందన్, జిల్లా గణాంకాల అధికారి కార్యాలయానికి చెందిన మాస్టర్ ట్రైనర్లు భుక్య రవికుమార్, ఏ.ఆర్. యుగంధర్ బాబు, సెన్సెస్ ఛార్జ్ క్లర్క్లు, సాంకేతిక సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

పద్మాజివాడి గ్రామంలో ఘనంగా బతుకమ్మ పండుగ

కామారెడ్డి, అక్టోబర్ 16, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ పద్మాజివాడి గ్రామంలో ఘనంగా బతుకమ్మ పండుగ గ్రామంలో చిన్న పెద్ద తేడా లేకుండా ఆడపడుచులందరూ పేర్చి పండుగ బతుకమ్మ పండుగ. ఈ సందర్భంగా చిన్నారి చాకలి హరిని మాట్లాడుతూ తంగేడు. గునుగు. చామంతి. వంటి లభించే పూలతో. బతుకమ్మను పేర్చడం ఈ పండుగలోనే ప్రత్యేకత. ప్రకృతిలోని సాజంగా లభించే పూలకు ప్రాధాన్యమివ్వడం ద్వారా మనుషులు తమ చుట్టూ ఉన్న పర్యావరణంతో ఎంతో సన్నిహితంగా ఉండేవారో . సంప్రదాయం గుర్తుచేస్తుంది. చెరువులు కుంటలు పంట పొలాలు. గ్రామీణ జీవనంతో ముడిపడిన బతుకమ్మ. ఎంగిలిపూల బతుకమ్మగా మొదలై. సద్దుల బతుకమ్మ సంబరాంగ ముగిసే తొమ్మిది రోజుల వైభవం మన సంస్కృతిని చాటి మన బతుకమ్మ పండుగ. చిన్నపెద్ద ఆటపాటలతో ఊరువాడ మారుమోగుతుంది. మహిళాలు ఒక్క దగ్గర చేరి పాటలు పాడడం ఆడడం మహిళలు తమ ఆనందాన్ని కాదు బాధలు ఆశలు ఆకాంక్షలను కూడా పంచుకుంటారు. బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు ఆత్మీయతకు ప్రత్యేకంగా నిలుస్తుందని అన్నారు. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. పూలను పూజిస్తే ప్రకృతిని ఆరాధించే ఈ పండుగ ప్రతి ఒక్కరిలో ఆనందాన్ని నింపుతుందని తెలిపారు చిన్నారులు మహిళలందరూ కుటుంబ సభ్యులకు కలిసి బతుకమ్మ పండుగను సంతోషముగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

పంటల కొనుగోలులో పారదర్శకత పాటించాలి

-రైతులకు మద్దతు ధర అందించాలి
-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక)

పంటల కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ, రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు పంటలు విక్రయించేందుకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని స్పష్టం చేశారు.శుక్రవారం భైంసా పట్టణంలోని మార్కెట్ యార్డును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పంటల కొనుగోలు ప్రక్రియ, తూకం విధానం, రైతులకు కల్పిస్తున్న సదుపాయాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ధాన్యం తూకంలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. రైతులకు నష్టం కలిగించేలా ఎవరైనా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అనంతరం పంటలు విక్రయించేందుకు వచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడి, కొనుగోలు ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేస్తూ కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడాలని ఆదేశించారు. ఈ తనిఖీలో తహసీల్దార్ శశిభూషణ్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీగిరి పర్వతానికి 108 మంది భక్తుల పాదయాత్ర

-చెర్ల కొండాపూర్ నుంచి కనకదుర్గాదేవి ఆలయానికి భక్తుల పాదయాత్ర



రాయికల్ మండల అక్టోబర్ 16(తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని చెర్ల కొండాపూర్ శ్రీ దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో పాదయాత్ర నిర్వహించారు. గ్రామం నుంచి మహితాపూర్ గ్రామ శివారులోని శ్రీగిరి పర్వతంపై కొలువుదీరిన కనకదుర్గాదేవి ఆలయం వరకు 108 మంది భక్తులు ఐదు కిలోమీటర్ల మేర పాదయాత్రగా చేరుకున్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పల్లికొండ శివ,ఉపాధ్యక్షుడు బజనవేని రాజారెడ్డి,ప్రధాన కార్యదర్శి ఇందూరి రాకేష్,కార్యదర్శి బెల్లాల తరుణ్, కోశాధికారి మానాల వెంకటేష్,గ్రామ సర్పంచ్ దేవుని రవి,ఉపసర్పంచ్ ఆర్మూరి లక్ష్మీనారాయణతో పాటు గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

ధర్మాజీపేట ప్రభుత్వ పాఠశాలకి ప్రింటర్ అందజేత

రాయికల్ మండల అక్టోబర్ 16(తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ధర్మాజీపేట గ్రామానికి చెందిన శ్రీ నవ దుర్గా సేవా సమితి వారు రాయికల్ పట్టణానికి చెందిన శ్రీ సత్య హాస్పిటల్ వారిని దుర్గ అమ్మవారి సేవకై ఆహ్వానించగా డాక్టర్ అందె ఉదయ్ కుమార్ హాజరైనారు. విద్యార్థులతోపాటు సరస్వతి పూజలో పాల్గొన్న డాక్టర్ ఉదయ్ కుమార్ అమ్మవారిని సేవించి తదనంతరం నవ దుర్గ సేవా సమితి మరియు ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ధర్మాజీపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకి స్కానర్ తో కూడిన కలర్ ప్రింటర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాకిటి గంగారెడ్డి, ఉప సర్పంచ్ సంజీవ్, ప్రధానోపాధ్యాయులు జనార్ధన్, మహిళా సంఘాల ప్రతినిధి మ్యాకల సరిత, నాయకులు సామల్ల వేణు, పంచాయతీ సెక్రటరీ రాజేంధర్ గ్రామస్తులు సుమన్, అరవింద్, నరేందర్, అభి కృష్ణ గ్రామ వార్డు సభ్యులు, గ్రామస్తులు శ్రీ సత్య హాస్పిటల్ యాజమాన్యం మరియు భవాని దీక్ష స్వాములు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

పిఎసిఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్ తండ్రి మృతి నివాళులర్పించిన భాస్కర్ రావు



మాడ్గులపల్లి//నల్గొండ//అక్టోబర్ 16:(తెలంగాణ పత్రిక):-

వేములపల్లి మాడ్గులపల్లి పిఎసిఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్ తండ్రి గంగయ్య (82) వృద్ధాప్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, చిర్ర మల్లయ్య యాదవ్, కట్టా మల్లేష్ గౌడ్, పుట్టల సందీప్ కుమార్, జేర్రిపోతుల రాములు గౌడ్, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, దైద జాన్సన్, మాతంగి సుదీర్, పగడాల చందు, ఉగ్గే మునిశ్వర్, నన్నేబోయిన మల్లయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ పాపిశెట్టి రామన్న



కల్వకుర్తి అక్టోబర్ 16 తెలంగాణ పత్రిక

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో ఆమనగల్ కౌన్సిలర్ పాపి శెట్టి రామన్న అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు భక్తితో అమ్మవారిని ప్రార్థించి ఆశీస్సులు పొందారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు దుర్గాదేవి కరుణ కటక్షాలు ప్రతి ఒక్కరు పై ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రజలకు దేవి శరన్నవరాత్రి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో రామన్న మిత్రమండలి సభ్యులు శీను నాయక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా ఏడవ రోజు బతుకమ్మ వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 16 తెలంగాణ పత్రిక:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను జిల్లా కేంద్ర గ్రంథాలయం, భద్రాద్రి కొత్తగూడెంలో ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ సంబరాల్లో భాగంగా ఏడవ రోజు యాపకాయల బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, గ్రంథాలయ కార్యదర్శి కె. కరుణ కుమారి, గ్రేడ్-2 గ్రంథపాలకురాలు ఎస్. లలిత కుమారి, జి. మణి మృదుల, గ్రంథాలయ ఇన్‌చార్జి నవీన్ కుమార్ పాల్గొన్నారు. అలాగే గ్రంథపాలకులు శ్రీనివాస్, నాగన్న, రవి, మధుబాబు, వాణి, రుక్మిణి, గీత, వినోద్, ఈశ్వరి తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.

చొప్పదండి పట్టణంలో ఉన్న మహాలక్ష్మి వైన్స్ పై సమస్యల విచారణ చేపట్టి లైసెన్సు రద్దు చేయాలి

కరీంనగర్ జిల్లా అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

చొప్పదండి పట్టణ కేంద్రంలోని మహాలక్ష్మి వైన్స్ తో పాటు రామడుగు మండల కేంద్రంలో ని మహాలక్ష్మి లైన్స్ నిర్వహణపై సమగ్ర విచారణ చేపట్టి నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపుల ద్వారా మద్యం విగ్రహాలు జరుపుతున్నారని సంబంధిత యజమానులపై చట్టపడిన చర్యలు చేపట్టాలని తెలియతో పాటు వైన్స్ లైసెన్స్ రద్దు చేయాలని కోరుతూ రూరల్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్కు తెలంగాణ జనతా పార్టీ బీడీఎస్యు నాయకులు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా తెలంగాణ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ మాట్లాడుతూ చొప్పదండి రామడుగు విడుదల ప్రాంతాల్లోని మహాలక్ష్మి వైన్స్ ల నుంచి బెల్ట్ షాపుల ద్వారా పెద్ద ఎత్తున మద్యం విక్రయాలు జరుగుతున్నాయని ఆరోపించారు ఎక్సైజ్ శాఖ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు బెల్ట్ షాపుల నిర్వహణ వల్ల ప్రజల ఇబ్బందులకు గురవుతున్నారని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో విచ్చలవిడిగా మద్యం



విక్రయాలు జరుగుతున్నాయని అధికారులు పట్టించుకోకుండా వాళ్లనే మద్యం అమ్ముతున్నారని అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు బెల్ట్ షాపులను తక్షణమే అరికట్టి అక్కడ నిలువ ఉంచిన మద్యశీనిబంధనల ప్రకారం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు అక్రమ మద్యం విక్రయాలకు పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు పిడిఎస్యు రాష్ట్ర కోశాధికారి అంగడి కుమార్ మాట్లాడుతూ ఆయా వయసుల పరిధిలో అక్రమ మద్యం విక్రయాలు జరుగుతున్నాయని ఆరోపించారు ఎక్సైజ్ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరపాలని కోరారు బెల్టు షాపుల నిర్వాహనకు ఎక్సైజ్ శాఖ నిబంధనలకు విరుద్ధంగా యజమానులు గ్రామాలలో బెల్ట్ షాపులకు సప్లై చేస్తున్నారని ఈ విషయంపై అధికారులు వాస్తవాలను నిర్ధారించాలని అన్నారు వైరస్సకు టెండర్లు పొందిన యజమానులే నిబంధనల ప్రకారం నిర్వాణ బాధ్యతలు చేపట్టాలని ఇతరుల ద్వారా అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నట్లయితే వాటిని అరికట్టాలని డిమాండ్ చేశారు సంబంధిత వైన్స్ ల నిర్వాణ బెల్ట్ షాపుల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే ప్రజల పక్షాన జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలంగాణ జనతా పార్టీ పిడిఎఫ్ నాయకులు హెచ్చరించారు వినతిపత్రం ఇచ్చిన వారిలో పాల్గొన్న వారు తెలంగాణ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఉతాడి శివరాజ్ పిడిఎస్యు రాష్ట్ర కోశాధికారి కుమార్ తెలంగాణ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కాశిపాక అజయ్ పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి గోపిని మల్లేష్ పట్టణ కార్యదర్శి మొగలిసేవ తదితరులు పాల్గొన్నారు

ఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలి

-ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి.
-ఢిల్లీలో యువత, విద్యార్థులపై నిర్బంధాలు ఆపాలి.
-డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్.
-ప్రజాస్వామ్య పరిరక్షణకు యువత ఉద్యమించాలి.
-కాళంగి హరికృష్ణ జిల్లా కార్యదర్శి
-డీవైఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మూడో మహాసభలో డిమాండ్





భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 16

దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును పరిరక్షించాల్సిన కేంద్ర ఎన్నికల సంఘం తీరుపై ప్రజల్లో తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని, ఎన్నికల ప్రక్రియలో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలపై కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డీవైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన పౌరుల ఓటు హక్కుకు నష్టం కలగకుండా చూడాలని, ఢిల్లీలో ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడుతున్న యువత, విద్యార్థులపై నిర్బంధాలను తక్షణమే నిలిపివేయాలని కోరారు. శుక్రవారం కొత్తగూడెంలోని టీచర్స్ భవన్‌లో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మూడో మహాసభ కు అధ్యక్షు వర్గంగా లిక్కి బాలరాజు , కుమార్ , చందర్రావులు అధ్యక్షత వహించగా మహాసభ ప్రారంభ సూచికగా డీవైఎఫ్ఐ జెండాను లిక్కి బాలరాజు ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కోట రమేష్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఓటు హక్కు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం యువత ఉద్యమిస్తోందని అన్నారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్)పై దేశవ్యాప్తంగా తీవ్ర చర్చ జరుగుతోందని, ఈ ప్రక్రియలో పెద్ద సంఖ్యలో ఓటర్ల పేర్లు తొలగించడంపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. అర్హులైన పౌరుల పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగిపోతే వారు తమ ప్రజాస్వామ్య హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దళితులు, మైనారిటీలు, గిరిజనులు, పేదలు సహా అన్ని వర్గాల ప్రజల ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని అన్నారు. ఓటర్ల జాబితా సవరణలో పారదర్శకత పాటించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఢిల్లీలో నిర్బంధాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధం

దేశ రాజధాని ఢిల్లీలో ఎన్నికల సంఘం తీరును నిరసిస్తూ, ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న ఆందోళనలపై ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకరంగా ఉందని కోట రమేష్ విమర్శించారు. అక్టోబర్ 10న జరిగిన నిరసన సందర్భంగా వేలాది మందిని పోలీసులు నిర్బంధించారని, అనంతరం కూడా నిరసనకారులు, ఉద్యమ నాయకులపై చర్యలు కొనసాగాయని అన్నారు. అక్టోబర్ 13న ఢిల్లీలో నిరసన తెలిపిన ఉద్యమ నాయకులను అదుపులోకి తీసుకోగా, అక్టోబర్ 14న ఇద్దరు నాయకులను ఐదు రోజుల న్యాయ నిర్బంధానికి పంపినట్లు వార్తలు వెల్లడించాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిందని, ఆ హక్కును అణచివేయడం ద్వారా ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పలేరని అన్నారు. నిరసనలకు అడ్డుకట్ట వేసేందుకు ఢిల్లీలో భద్రతా ఆంక్షలు విధించడం, నిరసన ప్రాంతాలకు వెళ్లకుండా అడ్డుకోవడం, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలిగించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. ఎన్నికల సంఘం తీరుపై ప్రశ్నలు లేవనెత్తుతున్న యువతను, విద్యార్థులను, ప్రతిపక్ష నాయకులను నిర్బంధించడం సమస్యకు పరిష్కారం కాదని అన్నారు. ఒకవైపు యువతకు ఉద్యోగాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమవుతుండగా, మరోవైపు ఓటు హక్కు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతున్న యువతను నిర్బంధించడం దుర్మార్గమని విమర్శించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రధాని మోదీ ప్రభుత్వం యువతకు తగిన ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలమైందని అన్నారు. యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగం, విద్యా సమస్యలపై దృష్టి సారించకుండా రాజ్యాంగ వ్యవస్థలపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లే పరిస్థితులకు కారణమవుతోందని విమర్శించారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా పనిచేయాలని, ఓటర్ల జాబితా సవరణపై తలెత్తిన సందేహాలకు సమాధానం చెప్పాలని, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించాలని కోట రమేష్ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు యువత, విద్యార్థులు, ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు యువత ఉద్యమించాలి: కాళంగి హరికృష్ణ

డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కాళంగి హరికృష్ణ మాట్లాడుతూ, నేటి యువత విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం పోరాడటంతో పాటు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును, ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు కూడా గొంతెత్తి ప్రశ్నిస్తోందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాల్సిన రాజ్యాంగబద్ధ సంస్థలు రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా పనిచేయాలని, ఎన్నికల సంఘం స్వతంత్రతను కాపాడటం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఢిల్లీలో నిరసనకారులపై జరుగుతున్న నిర్బంధాలు, ఉద్యమ నాయకుల అరెస్టులు, నిరసన ప్రదేశాలపై ఆంక్షలు ప్రజాస్వామ్య హక్కులపై ఆందోళనలను పెంచుతున్నాయని హరికృష్ణ అన్నారు. ఓటర్ల జాబితాలో పేర్లు తొలగించడంపై ప్రజలు ప్రశ్నిస్తే వారికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానికి, ఎన్నికల సంఘానికి ఉందని పేర్కొన్నారు. ప్రశ్నించే గొంతులను అణచివేయడం ద్వారా ప్రజాస్వామ్యంపై ప్రజల్లో ఉన్న అనుమానాలను తొలగించలేరని అన్నారు. బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను తన రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఉపయోగించుకుంటోందనే విమర్శలు ప్రజ ల్లో వ్యక్తమవుతున్నాయని, ఎన్ని కల ప్రక్రియపై పారదర్శకమైన విచారణ జరిపించి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలని డిమాండ్ చేశారు. ఓటు హక్కు కేవలం ఎన్నికల్లో ఓటు వేయడానికి మాత్రమే పరిమితం కాదని, అది ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యానికి పునాది అని అన్నారు. విద్యార్థులు, యువత తమ భవిష్యత్తు కోసం మాత్రమే కాకుండా దేశ భవిష్యత్తు కోసం కూడా ముందుకు రావాలని హరికృష్ణ పిలుపునిచ్చారు. నిరుద్యోగం, విద్యా సమస్యలు, ఉద్యోగాల కల్పనతో పాటు రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాలని, ఎన్నికల సంఘం స్వతంత్రతను కాపాడాలని, ఓటర్ల జాబితా సవరణలో పారదర్శకత సాధించాలని, ఢిల్లీలో నిర్బంధాలకు గురైన నిరసనకారుల హక్కులను గౌరవించాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రజాస్వామిక శక్తులన్నీ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు లిక్కి బాలరాజు, జిల్లా కార్యదర్శి కాళంగి హరికృష్ణ, జిల్లా నాయకులు లాకవత్ కుమార్, ధారావత్ శివ, చింతలపూడి శ్రావణి, కిషోర్, బాలాజీ, భూపేంద్ర, రాంబాబు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, మాజీ డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.డి. జలాల్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నాగకృష్ణ, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి షణ్ముఖ్ తదితరులు మహాసభకు సంఘీభావం తెలిపారు.

ఆరోగ్యకరమైన తల్లి--బిడ్డలతో ఆరోగ్య తెలంగాణ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం







-చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం
-అంగన్‌వాడీల ద్వారా పోషకాహార స్థాయిల మెరుగుదల
-ప్రైవేట్ ప్రీ-స్కూళ్లకు ధీటుగా అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన సేవలు
-ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 16 అక్టోబర్

కలెక్టరేట్ కార్యాలయంలో పోషణ్ మాసం ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ ప్రతిమసింగ్ వెల్లడి. పిల్లల ఆరోగ్యం, పోషణ, సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహార సేవలను నిరంతరం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్ జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో నిర్వహించిన 9వ జాతీయ పోషణ మాసం -- 2026 ముగింపు కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గణేశ్వర్, అడిషనల్ డిఆర్డిఓ సరస్వతి, మెదక్ రామయంపేట్ సిడిపిఓల తో కలిసి కలెక్టర్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..

ప్రతి కుటుంబం పోషకాహారంపై అవగాహన పెంపొందించుకోవాలని, పిల్లలు, గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలకు వయస్సు అవసరాలకు అనుగుణంగా సమతుల ఆహారం అందించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. 9వ జాతీయ పోషణ మాసం --లో భాగంగా నెల రోజుల పాటు పోషణ ప్రాముఖ్యత, పోషణ్ ట్రాకింగ్, జన ఆందోళన్, సమతుల ఆహారం , పోషకాహారం వంటి అంశాలపై గర్భిణీలు, బాలింతలు, తల్లిదండ్రులు, కిషోర బాలికలు , పిల్లలకు అవగాహన కల్పించారని తెలిపారు.. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు , కిషోర బాలికలకు అందించాల్సిన వివిధ రకాల పోషకాహారం గురించి వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహార సేవలు, వివిధ రకాల పోషకాహార పదార్థాల వినియోగం, పరిశుభ్రత, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల ప్రాధాన్యత పై తల్లిదండ్రులకు అవగాహన కల్గి ఉండాలన్నారు. ముఖ్యంగా 3--5 సంవత్సరాల పిల్లల్లో శారీరక, మానసిక, భాషా, మేధో , సృజనాత్మక అభివృద్ధికి అనుగుణంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్న ప్రీస్కూల్ కార్యక్రమాల గురించి వివరించడం జరిగిందన్నారు. అనంతరం 09 వ జాతీయ పోషకాహార మాసంలో ఉత్తమ సేవలందించిన అధికారులను అంగన్వాడి సిబ్బందిని కలెక్టర్ మెమెంటోలతో సత్కరించారు. అనంతరం కలెక్టర్ అంగన్వాడి పిల్లలు ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్స్‌ను సందర్శించి, వారు తయారు చేసిన ఆహారాన్ని రుచి చూసి అభినందించాను. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఉద్యోగులు, వైద్య శాఖ అధికారులు, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందేలా చర్యలు

-ప్రజల్లో ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పెంచాలి
-ఆసుపత్రుల్లో పటిష్ట అగ్నిప్రమాద నివారణ వ్యవస్థ ఉండాలి
-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక)

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయన్న నమ్మకం కలిగేలా అధికారులు, వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. శుక్రవారం భైంసా పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది వివరాలతో పాటు ప్రతిరోజూ నమోదయ్యే ఓపీ, ఇన్‌పేషెంట్ విభాగంలో చికిత్స పొందుతున్న రోగుల సంఖ్య, అందిస్తున్న వైద్య సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది నిర్దిష్ట సమయానికి విధులకు హాజరై రోగులకు నిరంతరాయంగా సేవలు అందించాలని



సూచించారు. ఆసుపత్రి నిర్వహణకు సంబంధించిన రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించిన కలెక్టర్, అన్ని వివరాలను పారదర్శకంగా నమోదు చేయాలని ఆదేశించారు. డయాలసిస్ కేంద్రం, నవజాత శిశువుల విభాగం, రక్త పరీక్షల గది, మందుల గదితో పాటు ఇతర విభాగాలను పరిశీలించారు. ఆయా విభాగాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు అవసరమైన రోగ నిర్ధారణ పరీక్షలను సకాలంలో నిర్వహించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వైద్య సేవలు, మందులు, ఇతర సౌకర్యాలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో పటిష్టమైన అగ్నిప్రమాద నివారణ వ్యవస్థ అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అగ్నిమాపక పరికరాలను పరిశీలించి, వాటి పనితీరు, గడువు తేదీలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆసుపత్రిలో 24 గంటలూ సీసీ కెమెరాలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ తనిఖీలో డీసీహెచ్ఎస్ కాశీనాథ్, తహసీల్దార్ శశిభూషణ్, మున్సిపల్ కమిషనర్ సంతోష్, ఇతర అధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధాన్యానికి రూ.5 వేల ధర కల్పించాలి

-సన్న రకం 12472 ధాన్యం కు రూ "లు 3800.
-కొత్తపల్లి సొసైటీ చైర్మన్ డాక్టర్ సునీల్ కుమార్ చౌదరి

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 16.

రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు, సన్నరకం వడ్లకు భవిష్యత్తులో క్వింటాలుకు రూ.5 వేల ధర చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్ డాక్టర్ వెనిగళ్ల సునీల్ కుమార్ చౌదరి అన్నారు.కోటగిరి మండల పరిధిలోని కొత్తపల్లి రాంపూర్, ఎక్లాస్‌పూర్ క్యాంప్ సుద్దులాం రాంపూర్ గ్రామాల్లో సన్నరకం 12472 ధాన్యాన్ని క్వింటాలుకు 3 వేల 800 రూపాయలు చొప్పున కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. రైతులు పండించిన పంటకు తగిన ధర లభించిన ప్పుడే వారి ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుందన్నారు.



సన్న రకం ధాన్యానికి క్వింటాలు కు రూ.5 వేల ధర లభిస్తే రైతులకు మరింత లాభదాయకంగా ఉంటుం దని అభిప్రాయ పడ్డారు. వేరే రాష్ట్రాల నుంచి వచ్చి తెలంగాణలో ధాన్యం కొనుగోలు చేసే వ్యాపారుల తోపాటు, కర్ణాటక మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు ధాన్యం ఎగుమతి చేసే వ్యాపారుల లావాదేవీల్లో రైతులకు భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలని సునీల్ కుమార్ చౌదరి సూచించారు. వ్యాపారులు ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత రైతులకు చెల్లింపుల విషయంలో



ఎలాంటి ఇబ్బందు లు తలెత్తకుండా తగిన భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.రైతులకు గిట్టుబాటు ధర, ధాన్యం విక్రయాల్లో భద్రత, వ్యాపార లావాదేవీల్లో కల్పించడమే లక్ష్యంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డాక్టర్ సునీల్ కుమార్ చౌదరి కోరారు. ఈ కార్యక్రమంలో కోటగిరి మండల సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు కోర్ర రవి నాయక్ రైతులు మెగావత్ పుండలిక్ కేతావత్ సురేష్ వడిత్య రామ్ కిషన్ మెగావత్ రమేష్ చిన్న బాబు హలవత్ రవి రైతులు తదితరులు ఉన్నారు.

యాసంగిలో వరికి బదులుగా తక్కువ నీటి అవసరమయ్యే పంటలు సాగు చేయాలి

-కోటగిరి మండల వ్యవసాయ అధికారి రాజు .

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 16.



రాబోయే యాసంగి సీజన్‌లో ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటి అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి రాజు కోటగిరి రైతులకు సూచించారు. వరి పంటకు అధిక మొత్తంలో నీరు అవసరమవుతుంది. రాబోయే రోజుల్లో వాతావరణ పరిస్థితుల కారణంగా నీటి లభ్యత తగ్గే అవకాశం ఉండటంతో పాటు, భూగర్భ జలమట్టాలు కూడా తగ్గే పరిస్థితులు ఏర్పడవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో వరి సాగు చేపడితే నీటి కొరత కారణంగా పంటకు నష్టం వాటిల్లి, రైతులు పెట్టిన పెట్టుబడిని కోల్పోయే ప్రమాదం ఉంది. అందువల్ల రైతులు ముందస్తు ప్రణాళికతో పంటల ఎంపిక చేసుకోవడం చాలా అవసరం. ఈ నేపథ్యంలో రైతులు లిశనగ, మినుము, పెసర, పొద్దుతిరుగుడులి వంటి తక్కువ నీటి అవసరమయ్యే పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ పంటలను స్థానిక నేలల స్వభావం, నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులు, మార్కెట్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని ఎంపిక చేసుకోవాలన్నారు. రైతులు అధిక నీటి అవసరమయ్యే వరి పంటను సాగు చేయడానికి ముందుగా అందుబాటులో ఉన్న నీటి వనరులను అంచనా వేసుకోవాలనీ అన్నారు. నీటి లభ్యతపై స్పష్టత లేకుండా వరి సాగు చేపట్టి అధిక పెట్టుబడులు పెట్టడం వల్ల ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. పరిస్థితులకు అనుగుణంగా తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు పెట్టుబడికి రక్షణ కల్పించుకోవచన్నారు. లిరైతులు గమనించవలసిన ముఖ్య సూచన:లి ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీటి వనరుల లభ్యతను దృష్టిలో ఉంచుకొని యాసంగిలో వరి సాగును నివారించి, తక్కువ నీటి అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలి. లిలిరైతులు నీటిని పొదుపుగా వినియోగించండి -- పెట్టుబడికి రక్షణ కల్పించుకోండి -- ప్రత్యామ్నాయ పంటల సాగుతో నష్టాలను నివారించుకోండి. అని రైతులకు కోరారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

-ప్రజల విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 16:

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల ప్రతినిధులు శుక్రవారం దుందిగల్ మున్సిపాలిటీ పరిధిలోని శంభీపూర్‌లో ఉన్న ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతున్నామని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

కొంపల్లి ఎన్‌సీఎల్‌లో శరన్నవరాత్రి వేడుకలు


-ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్




తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 16:

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొంపల్లి డివిజన్ పరిధిలోని ఎన్‌సీఎల్‌లో రవిచంద్ర శర్మ స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరాత్రి వేడుకలకు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఉత్సవాల్లో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన భరతనాట్యం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరిచిన చిన్నారులను కూన శ్రీశైలం గౌడ్ అభినందించారు. నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న రవిచంద్ర శర్మ స్వామిని ప్రత్యేకంగా ప్రశంసించారు. అనంతరం పండితులు కూన శ్రీశైలం గౌడ్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, నరేందర్ రెడ్డి, రాజుతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

వరద మిగిల్చిన శాపం.. నాలుగేళ్లుగా మారని రోడ్డు రూపురేఖలు





మొగులపల్లి, అక్టోబర్ 16(తెలంగాణ పత్రిక):

ప్రభుత్వాలు మారుతున్నా ములకలపల్లి -- కోర్కిశాల రోడ్డు రాత మాత్రం మారడం లేదు. 2022 నాటి భారీ వరదలకు ఈ ప్రధాన రహదారి కొట్టుకుపోయి నేటికి మూడేళ్లు గడుస్తున్నా బాగుచేసే నాథుడే కరువయ్యారు. ఈ మార్గంలో ఉన్న ఖ+దీఎ, తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు రోజూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిసున్నారు. హాస్టల్ విద్యార్థులను చూడటానికి వచ్చే తల్లిదండ్రులు, మహిళలు, వృద్ధులు గుంతలమయమైన ఈ బాటపై నడవలేక నిత్య నరకయాతన అనుభవిస్తున్నారు. అత్యవసర వేళల్లో అంబు లెన్స్ సైతం రాలేని దుస్థితి నెలకొంది. అధికారు లు వచ్చి చూసి వెళ్లడమే తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదు. విద్యార్థుల భద్రతను, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని స్థానిక ఎమ్మెల్యే, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలి. యుద్ధప్రాతిపదికన నిధులు మంజూరు చేసి ములకలపల్లి -- కోర్కిశాల రహదారిని నిర్మించాలని బాధితులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

ఎంసి ఎండి టైప్ క్వార్టర్ల కౌన్సిలింగ్ నిర్వహణ



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 16

సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమం లో భాగముగా కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలో పనిచేసే ఎన్‌సిడబల్యూఏ ఉద్యోగుల కొరకు బర్మాక్యాంప్ నందు నూతనముగా నిర్మించిన ఎంసి ఎండి టైప్ క్వార్టర్లను ఉద్యోగులకు కేటాయించుటకు శుక్రవారము నాడు సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ నందు క్వార్టర్స్ కౌన్సిలింగ్ ను నిర్వహించడం జరిగింది. ఈ క్వార్టర్స్ కౌన్సిలింగ్ లో మొత్తం 92 (ఎంసి-50 ఎండి-42) క్వార్టర్లకు గాను 299 మంది ఉద్యోగులు దరఖాస్తులు చేసుకొగా వారి యొక్క అర్హత, కేటగిరి, పదవిని బట్టి పూర్తి పారదర్శకతతో వారికి క్వార్టర్స్ కౌన్సిలింగ్ ను నిర్వహించి వారికి క్వార్టర్స్ ను కేటాయించటం జరిగింది. ఈ కార్యక్రమంలో డిజిఎం(పర్సనల్) బి.శివ కేశవ రావు, డివై.పిఎం కే.సునీల్ కుమార్, డివై.ఎఫ్ఎం సంధ్యా రాణి, ఎంటి(సివిల్) సాయి కిరణ్, జూనియర్ ఆసిస్టంట్ ఎం.మౌనిక, ఆఫీస్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది క్వార్టర్స్ కౌన్సిలింగ్ కు హాజరైన ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.

ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసిన నూతన ఎస్.ఐలు

పాలకుర్తి అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక):



పాలకుర్తి మండల నూతన ఎస్ఐగా ఊర సృజన్ కుమార్, దేవరుప్పుల మండల నూతన ఎస్ఐగా చింత రాజు బాధ్యతలు స్వీకరించిన అనంతరం పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో వారు మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు.


గోకారం గ్రామంలో రేపు భూ రీ-సర్వేపై గ్రామసభ

తెలంగాణ పత్రిక చారకొండ, అక్టోబర్ 16:

చారకొండ మండలం గోకారం గ్రామంలో భూ రీ-సర్వే ప్రక్రియలో భాగంగా (అక్టోబర్ 17, శనివారం) ఉదయం 10 గంటలకు గోకారం రైతు వేదికలో గ్రామసభ నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి తహశీల్దార్, రెవెన్యూ అధికారులు, మండల సర్వేయర్, జిల్లా స్థాయి సర్వే అధికారులు, ఇతర సంబంధిత అధికారులు హాజరుకానున్నారు.ఈ గ్రామసభకు గోకారం, చంద్రాయణపల్లి గ్రామాల రైతులతో పాటు, గోకారం గ్రామ శివారులో భూములు కలిగి ఉన్న ఎర్రవల్లి గ్రామ రైతులు హాజరుకావాలని నిర్వాహకులు కోరుతున్నారు. అలాగే గోకారం, చంద్రాయణపల్లి గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.భూ రీ-సర్వే ద్వారా భూముల హద్దులు, విస్తీర్ణం, భూ రికార్డులకు సంబంధించిన అంశాలపై చర్చించడంతో పాటు, రైతులకు ఉన్న సందేహాలు, సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ గ్రామసభ ఉపయోగపడనుంది.కావున సంబంధిత గ్రామాల రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరై గ్రామసభలో పాల్గొని, భూ రీ-సర్వే ప్రక్రియ విజయవంతం కావడానికి సహకరించాలని కోరారు.

చెట్టుకు ఉరేసుకుని వ్యక్తి మృతి

పాలకుర్తి,అక్టోబర్ 16(తెలంగాణ పత్రిక):



పాలకుర్తి మండలం విసునూరు గ్రామానికి చెందిన బాలగాని కుమార్ (38) చెట్టుకు ఉరేసుకుని మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదం నెలకొంది. కుమార్ గతకొంత కాలంగా అనారోగ్య సమస్యలతో పాటు మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సమాచారం. ఈ క్రమంలో ఆయన మృతి చెందినట్లు స్థానికులు వెల్లడించారు. మృతుడికి భార్య ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. పండుగ వేళ ఆయన మృతితో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

నూతన ఎస్.ఐ ని కలిసిన భాజపా నాయకులు

పాలకుర్తి అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక):



పాలకుర్తి మండలానికి నూతనంగా విచ్చేసిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఊర సృజన్ కుమార్ ని శుక్రవారం రోజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి స్వాగతం పలికిన బిజెపి నాయకులు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకుడు దొంగరి మహేందర్,మండల అధ్యక్షుడు మారం రవికుమార్,మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ గర్జన నుంచి విప్లవాత్మక ప్రగతి వరకు: కేసీఆర్, కేటీఆర్ పాలనా శకంపై ప్రత్యేక కథనం

తెలంగాణ పత్రిక రాజకీయ విశ్లేషణ

స్పెషల్ స్టోరీ





తెలంగాణ చరిత్రలో కొన్ని పేర్లు కేవలం వ్యక్తులుగా మిగిలిపోవు. అవి ఒక మహా ఉద్యమానికి, అసా ధారణ రాజకీయ ప్రస్థానానికి, ఒక సువర్ణాధ్యా యానికి ప్రతీకలుగా నిలుస్తాయి. అలాంటి మహో న్నత పేర్లలో కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, కల్వకుంట్ల తారక రామారావుల పేర్లు చిరస్మరణీయంగా నిలుస్తాయి. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను పణంగా పెట్టి, కోట్ల మంది ప్రజలను ఒక తాటిపైకి నడిపించి, అసాధ్యమనుకున్న తెలంగాణను సాధించి చూపిన ఉద్యమ కేసరి కేసీఆర్. అదే రాష్ట్రం సిద్ధించిన తర్వాత, నూతన రాజధానిని, పారిశ్రామిక రంగాన్ని, ఐటీ సెక్టార్‌ను విశ్వవ్యాప్తంగా పరిచయం చేస్తూ అద్భుతమైన ప్రగతిని సాధించిపెట్టిన యువ కేరళ రత్నం కేటీఆర్. వీరిద్దరి రాజకీయ ప్రయాణం కేవలం ఒక పార్టీకి పరిమితమైనది కాదు, అదొక సరికొత్త అభివృద్ధికి, పరిపాలనా దక్షతకు నిలువెత్తు రూపం.

ఉద్యమ పునాది.. అరుదైన విజయాల ప్రస్థానం!

ఉమ్మడి రాష్ట్రంలో దశాబ్దాలుగా అణచివేతకు గురైన తెలంగాణ ప్రాంత నీళ్లు, నిధులు, నియామకాల ఆకాంక్షలను గొంతుకై మార్మోగించిన ఘనత కేసీఆర్‌దే. 2001లో కేవలం ఒక చిన్న గుప్పెడు మందితో ప్రారంభమైన తెలంగాణ రాష్ట్ర సమితి ఉద్యమం, కాలక్రమేణా కోట్లాది మంది ప్రజల గుండెల్లో నమ్మకంగా మారి, చివరకు ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిపెట్టింది. 2014 జూన్ 2న తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కేసీఆర్, నవ తెలంగాణ నిర్మాణంలో తనదైన ముద్ర వేశారు. సాగునీటి రంగంలో కాళేశ్వరం వంటి అద్భుత ప్రాజెక్టులను రికార్డు స్థాయిలో నిర్మించి, కోట్లాది ఎకరాలకు గోదావరి జలాలను పారించి ఎండిన నేలలను సస్యశ్యామలం చేశారు. రైతు బంధు, రైతు బీమా వంటి విప్లవాత్మక పథకాలను తీసుకువచ్చి దేశానికే మార్గదర్శిగా నిలిచారు. వ్యవసాయాన్ని పండుగ చేసిన నాయకుడిగా చరిత్రలో నిలిచిపోయారు.

ఐటీ, పారిశ్రామిక విప్లవం.. కేటీఆర్ దక్షత!

తెలంగాణను గ్లోబల్ మ్యాప్‌లో నిలపడంలో కేటీఆర్ పాత్ర అనన్యసామాన్యం. పరిశ్రమలు, ఐటీ, పురపా లక శాఖల మంత్రిగా ఆయన చూపిన చొరవ అసాధా రణం. ప్రపంచ దిగ్గజ కంపెనీలను హైదరాబాద్‌కు రప్పించడంలో, యువతకు లక్షలాది ఉద్యోగ అవకాశాలను సృష్టించడంలో ఆయన పడ్డ శ్రమ వెలకట్టలేనిది. హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దడంలో, ఫ్లైఓవర్లు, మెట్రో విస్తరణ, తాగునీటి సరఫరా వంటి మౌలిక వసతుల కల్పనలో కేటీఆర్ చూపిన పరిపాలనా దక్షత దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది. చేనేత రంగానికి అండగా నిలవడం, సిరిసిల్ల ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపిం చడంలో ఆయన చూపిన కృషి కార్మిక లోకానికి కొండంత భరోసానిచ్చింది.

ప్రజల గుండెల్లో చెరగని ముద్ర

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు అందాయి. మిషన్ భగీరథ ద్వారా ప్రతీ ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించిన ఘనత ఈ ప్రభుత్వానిదే. విద్యుత్ రంగంలో కోతల యుగానికి స్వస్తి పలికి, 24 గంటల నాణ్యమైన కరెంట్ అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సాగిన ఆ పాలన, తెలంగాణ చరిత్రలో ఒక సువర్ణయుగంగా నిలిచిపోతుంది. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమే కావచ్చు, కానీ ప్రజల హృదయాల్లో నాయకులు సంపాదిం చుకున్న స్థానం శాశ్వతం. తెలంగాణ ఆత్మగౌరవాన్ని విశ్వవ్యాప్తం చేసిన కేసీఆర్, రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించిన కేటీఆర్ ప్రస్థానం తెలంగాణ రాజకీయ చరిత్రలో ఎప్పటికీ స్వర్ణాక్షరాలతో లిఖించబడి ఉంటుంది...

వేములవాడలో అంగరంగ వైభవంగా ఏడో రోజు సద్దుల బతుకమ్మ సంబరాలు





వేములవాడ, అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ వ్యాప్తంగా తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుగుతుండగా, రాజన్న సిరిసిల్ల జిల్లా పుణ్యక్షేత్రమైన వేములవాడలో మాత్రం అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం ఏడో రోజునే సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా ముగిశాయి. ఈ రోజు వేములవాడ పట్టణంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రంగురంగుల పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలతో గౌరమ్మను కొలిచారు.ఐవేములవాడ రాజరాజేశ్వర స్వామి క్షేత్రంలో కొలువైన సప్తమాతృకల ఆరాధన సంప్రదాయం ప్రకారం కేవలం ఏడు రోజులకే ఇక్కడ సద్దుల బతుకమ్మ వేడుకను ముగించడం శతాబ్దాలుగా వస్తున్న ఆనవాయితీ. ఏడో రోజు బతుకమ్మను సాధారణంగా వేపకాయల బతుకమ్మ అని పిలుస్తారు. ఈ రోజున మహిళలు గౌరమ్మకు ప్రత్యేక ప్రసాదాలైన సద్దులను సమర్పించి, బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేశారు. ఈ ప్రత్యేక సంప్రదాయం వల్ల వేములవాడ ఆడబిడ్డలు తమ పుట్టింట్లో ఏడు రోజులు పండుగను ముగించుకుని, మిగిలిన రెండు రోజులు తమ మెట్టినింటి ప్రాంతాల్లో కూడా బతుకమ్మ వేడుకల్లో పాల్గొనే వీలు కలుగుతుందని స్థానిక పెద్దలు చెబుతారు. మొత్తంగా వేములవాడ పట్టణం నేడు బతుకమ్మ పూలతో, ఆడబిడ్డల ఆనంద కోలాహలంతో కళకళలాడింది.

సరైన జీవనశైలితో వెన్ను నొప్పికి చెక్

-సెల్‌ఫోన్ గ్యాడ్జెట్ల మితిమీరిన వాడకంతో మెడ నడుము నొప్పులు

-మెడికవర్ న్యూరో సర్జన్ డాక్టర్ రాజీవ్ రెడ్డి

జగిత్యాల, అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక):

మారుతున్న జీవనశైలి శారీరక శ్రమ తగ్గడం కూర్చునే భంగిమలో లోపాలు సెల్‌ఫోన్లు ఇతర గ్యాడ్జెట్ల మితిమీరిన వినియోగం కారణంగా మెడ నడుము నొప్పుల సమస్యలు పెరుగుతున్నాయని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి న్యూరో సర్జన్ డాక్టర్ రాజీవ్ రెడ్డి పేర్కొన్నారు. వరల్డ్ స్పైన్ డే సందర్భంగా శుక్రవారం జగిత్యాల ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూరో సర్జన్ డాక్టర్ సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ సరైన జీవనశైలి క్రమం తప్పని వ్యాయామం తగిన జాగ్రత్తలతో వెన్నుముక సమస్యలను చాలా వరకు నివారించవచ్చని అన్నారు. వయస్సుతో సంబంధం లేకుండ చాలా మంది మెడ నడుము నొప్పులతో బాధపడుతున్నారనికొన్ని సందర్భాల్లో మెడ భాగంలోని వెన్నుముక నరాలపై ఒత్తిడి పడటంతో తీవ్రమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వివరించారు. రోజూ వ్యాయామం చేయడం కూర్చునేటప్పుడు నిలబడేటప్పుడు సరైన పద్ధతిని పాటించడం ఎక్కువ సేపు ఒకే స్థితిలో కూర్చోకుండ మధ్యమధ్యలో కదలడం ఫోన్ ల్యాప్‌టాప్ వినియోగాన్ని పరిమితం చేయడం ద్వారా వెన్నుముక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. వెన్నుముక శస్త్ర చికిత్సలంటే భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. ఆధునిక వైద్య సాంకేతికతతో మినిమల్లీ ఇన్వేసివ్ సర్జరీ విధానంలో చిన్న గాటు ద్వారా శస్త్రచికిత్సలు నిర్వహించే అవకాశం ఉందన్నారు. రోగి ఆరోగ్య పరిస్థితిని బట్టి శస్త్రచికిత్స జరిగిన రోజే లేదా మరుసటి రోజు డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉంటుందని వివరించారు. ఇటువంటి ఆధునిక చికిత్సా సదుపాయాలు కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ఈ సమావేశంలో డాక్టర్ వినయ్ కుమార్ క్రిటికల్ కేర్ నిపుణులు డాక్టర్ ఉపేందర్ రెడ్డి మార్కెటింగ్ హెడ్ కోట కరుణాకర్ దాసరి చంద్రశేఖర్ మనోజ్ కుమార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

అర్బన్ హౌసింగ్ కాలనీలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

-మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

-2.77 కోట్లతో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన





జగిత్యాల అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక)

జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీలో రూ. 2.77 కోట్ల నిధులతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, కాలనీలో నివసిస్తున్న ప్రజలకు విద్యుత్, రవాణా, కమ్యూనికేషన్ తదితర అన్ని మౌలిక సదుపాయాలు దశలవారీగా కల్పిస్తామని తెలిపారు. అర్హులైన కుటుంబాలు గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రయోజనం పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కాలనీలో దేవాలయం, మసీదు, చర్చి ఏర్పాటు చేయడంతో పాటు సెల్‌ఫోన్ సిగ్నల్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, కాలనీలో విద్యుత్ సరఫరా మెరుగుపరిచేందుకు సబ్‌స్టేషన్ నిర్మాణం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు బస్సు సర్వీసు ప్రారంభించామని, కాలనీలోని సమస్యలను సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అర్బన్ హౌసింగ్ కాలనీలో రూ. 2.77 కోట్లతో నిర్మించనున్న విద్యుత్ సబ్‌స్టేషన్ పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. గృహజ్యోతి పథకానికి అర్హత ఉన్నప్పటికీ ఉచిత విద్యుత్ ప్రయోజనం పొందని కుటుంబాలు దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని, అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్, రవాణా, కమ్యూనికేషన్ వంటి సదుపాయాలను మెరుగుపరుస్తూ కాలనీ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్, విద్యుత్, హౌసింగ్ శాఖల అధికారులు, తహసీల్దార్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

పూలను దైవాలుగా కొలిచే పండుగ బతుకమ్మ కలెక్టర్



-గౌరీమాతకు పూజలు నిర్వహించిన మహిళా ఉద్యోగులు

-మహిళల ఆటపాటలతో సందడిగా మారిన కలెక్టరేట్..

-కలెక్టరేట్ లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలులి

-బతుకమ్మ సంబరాలలో అద్భుతంగా పూలతో డిఆర్డిఓ బతుకమ్మకు ప్రథమ స్థానం

-ద్వితీయ స్థానం జిల్లా సంక్షేమ శాఖ

-పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ అదనపు కలెక్టర్ నగేష్, , జిల్లా అధికారులు, మహిళలు

-బతకమ్మ, పండుగ ఔన్నత్యాన్ని భావితరాలకు తెలియపరచాలి కలెక్టర్

-మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 16 అక్టోబర్

మెదక్ జిల్లా సమీకృ కలెక్టరేట్ సముదాయలం లో బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ వేడుకకు అట్టహాసపు ఏర్పాట్లు చేశారు. మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ అదనపు కలెక్టర్ నగేష్, ఇతర జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు జిల్లా యంత్రాంగం భాగస్వాములైన ఈ



వేడుకతో కలెక్టరేట్ ప్రాంగణం సరికొత్త శోభతో ఉట్టిపడింది. రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఒక చోటకు చేర్చి, గౌరీ మాతను స్తుతిస్తూ మహిళలు లయబద్ధంగా చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మహిళలు ఆలపించిన గేయాల బతుకమ్మ ప్రాశస్త్యాన్ని చాటి చెప్పాయి. ప్రకృతిని ఆరాధించే ఈ వేడుక ఔన్నత్యం ఆవిష్కృతం అయ్యేలా, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది అనే తేడా లేకుండా మహిళా ఉద్యోగులు, ఐ కే పీ, మెప్మా మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ వేడుకకు వన్నెలద్దారు. . కలెక్టర్, అదనపు కలెక్టర్ గౌరీమాతకు సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ, పూల పండుగ ప్రాధాన్యతను ఇనుమడింపజేశాయి. సాయంత్రం 4 గంటలకు గంటల నుండి రాత్రి వరకు కూడా ఏమాత్రం అలసట చెందకుండా మహిళలు ఎంతో హుషారుగా బతుకమ్మ ఆడుతూ, తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. దేదీప్యమానమైన విద్యుత్ దీపాల వెలుగులలో, అందంగా అలంకరించుకుని నూతన దుస్తుల్లో బతుకమ్మలతో తరలి వచ్చిన అతివలతో కలెక్టరేట్ ప్రాంగణం అంతా సరికొత్త శోభను సంతరించుకుని అందమైన దృశ్యాన్ని ఆవిష్కరింపజేసింది. బతుకమ్మ ఆటపాటలతో ఎటు



చూసినా సందడి వాతావరణం కనిపించింది.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. మహిళలను శక్తి స్వరూపిణులుగా గౌరవించే గొప్ప సంస్కృతి తెలంగాణ సొంతమని అన్నారు .పూలను దైవాలుగా కొలుస్తూ ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.తీరొక్క రంగు రంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను చేతబూని మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అని అభినందించారు బతుకమ్మల చుట్టూ సంప్రదాయబద్ధంగా ఆడిపాడుతూ సందడి చేయడం జరిగిందన్నారు. బతుకమ్మ, బోనాలు పండగల ఔన్నత్యాన్ని భావితరాలకు తెలియపర చాలని, తెలిపారు. కలెక్టరేట్‌లో ఏటా బతుకమ్మ వేడు కలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని అధికారులు పేర్కొన్నారు. ఈ వేడుకలకు విచ్చేసి విజయవంతం చేసిన ప్రజాప్రతినిధులకు, మహిళలకు జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలలో అన్ని శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

నవ మహిళా సాధికార కేంద్రంలో యోగ్యత పత్రాల బహూకరణ



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 16

నవ లిమిటెడ్ ,పాల్వంచ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాలలో భాగంగా ఏర్పాటు చేసిన నవ మహిళా సాధికార కేం ద్రం నందు టాలీ డిటిపి కోర్సులలో శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు యోగ్యత పత్రాల బహూకరణ కార్యక్రమానికి ఎస్.శంభుప్రసాద్, డీఈఓ, భద్రాద్రి కొత్తగూడెం,ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా డిటిపిలో శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థి సత్య, మాట్లాడుతూ నవ మహిళా సాధికార కేంద్రం తమలాంటి వారికి ఎందరికో ఉచిత శిక్షణ అందిస్తూ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుందని, ఇక్కడ నేర్చుకున్న శిక్షణ ద్వారా చదువుకుంటూనే పార్ట్ టైం జాబ్ చేస్తున్నాను అని తెలిపారు. మహిళా సాధికార కేంద్ర ప్రతినిధి ఎం.శ్రీనివాసరావు, మాట్లాడుతూ 1975లో నవ



భారతి సంస్థ ప్రారంభించిన నాటి నుండి సంస్థ అభివృద్ధి తో పాటు పరిసర ప్రాంతాలలో మౌలిక వసతులకు ఆనాడే శ్రీకారం చుట్టింది అని తెలిపారు, పరిసర ప్రాంతలలోని ప్రభుత్వ పాఠశాలలో కంటి పరీక్షలు,దంత పరీక్షలు నిర్వహించటం జరిగింది అనీ తేలిపారు. ఈ మహిళా సాధికార కేంద్రంలో ఇప్పటివరకు 5500 మందికి పైగా వివిధ కోర్సులలో శిక్షణ పూర్తి చేసుకున్నారని తెలిపారు. ముఖ్య అతిథి ఎస్. శంభుప్రసాద్ మాట్లాడుతూ కంప్యూటర్ పరిజ్ఞానాన్ని వినియోగించుకొని మహిళలు భవిష్యత్తులో మరింత ముందుకు వెళ్లాలని, ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల కల్పనలో మహిళలు ఆర్థికంగా ఎదగడానికి నవ లిమిటెడ్ చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డి. సుధాకర్,హెడ్ – సి ఎస్ ఆర్, పి.రమేష్, డి జి ఎమ్ మెకానికల్ ఆపరేషన్స్, నవ భారత్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ ఏం.వి.కే.ప్రసాద్, నవ మహిళా సాధికార కేంద్రం సిబ్బంది శిరీష ,దివ్య,అరుణ విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్న శంకరంపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

-అధ్యక్షుడిగా అరుణ్ కుమార్ యాదవ్.. ప్రధాన కార్యదర్శిగా గిర్కుల యాదగిరి

-జర్నలిజం విలువలను కాపాడుతూ జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతాం



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట, అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక):

చిన్న శంకరంపేట మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని మండల కేంద్రంలోని స్థానిక రాధేశ్యాం ఫంక్షన్ హాల్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా సలేంద్రి అరుణ్ కుమార్ యాదవ్, గౌరవ అధ్యక్షుడిగా మంచోళ్ల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా గిర్కుల యాదగిరిని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం వివరాలు:అధ్యక్షుడు: సలేంద్రి అరుణ్ కుమార్ యాదవ్, గౌరవ అధ్యక్షుడు: మంచోళ్ల ప్రభాకర్
,ప్రధాన కార్యదర్శి: గిర్కుల యాదగిరి,ఉపాధ్యక్షులు,కుమ్మరి నవీన్ కుమార్,ఉషనగళ్ళ మురళి,కోశాధికారి: కోడూరి నరేష్ గౌడ్,కార్యదర్శి: మాల భూమయ్య,ప్రచార కార్యదర్శి: మాసాయిపేట లక్ష్మణ్,కార్యవర్గ సభ్యులు: పడిగాడి సందీప్,మూధ రవీందర్ ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు అరుణ్ కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి గిర్కుల యాదగిరి మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం మరింత బాధ్యతను పెంచిందన్నారు. జర్నలిజం విలువలను కాపాడుతూ సమాజంలో జరిగే పరిణామాలను ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ప్రజల ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. న్యాయం వైపు నిలబడి, అన్యాయానికి తావులేకుండా వృత్తిపరమైన బాధ్యతలను నిర్వర్తిస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టుల హక్కులు, పరిరక్షణ కోసం కృషి చేయడంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి పోరాడుతామని స్పష్టం చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

ఘనంగా సమాచార హక్కు రక్షణ చట్టం 2005 పదో ఆవిర్భావ దినోత్సవం

-పది సంవత్సరాల ప్రస్థానంలో ఎన్నో విజయాలు.. ప్రజలకు విస్తృత సేవలందించిన ఆర్టీఐ కార్యకర్తలు



కోదాడ, అక్టోబర్ 16 । తెలంగాణ పత్రిక । జిల్లా ప్రతినిధి

భట్టు సంతోష్ తోళా నాయక్

కోదాడ పట్టణంలోని ఎంఎస్ జూనియర్ కళాశాలలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 పదో ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సూర్యాపేట జిల్లా గౌరవ అధ్యక్షుడు బత్తిని నాగేశ్వరరావు, నియోజకవర్గ అధ్యక్షుడు గడ్డం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్టీఐ కార్యకర్తలు పాల్గొని చట్టం ప్రాధాన్యతను, ప్రజలకు అందించిన సేవలను వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా ఆర్టీఐ కార్యకర్తలు ప్రజలకు, ప్రభుత్వ అధికారులకు మధ్య వారధిగా పనిచేస్తూ అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేశారని పేర్కొన్నారు. అవినీతి రహిత సమాజ నిర్మాణం కోసం పాటుపడటంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందేలా కీలక పాత్ర పోషించారని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టానికి సంబంధించిన బోర్డుల ఏర్పాటుకు కృషి చేయడం, చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను చేపట్టినట్లు వెల్లడించారు. గ్రామస్థాయి వరకు సమాచార హక్కు చట్టం విధివిధానాలను తీసుకెళ్లేందుకు కార్యకర్తలు విశేషంగా కృషి చేస్తున్నారని అన్నారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ఆర్టీఐ సొసైటీ సభ్యులు పాల్గొంటున్నారని తెలిపారు. అనంతరం సమాచార హక్కు రక్షణ చట్టం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి, ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్, గెల్లా పవన్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

స్వప్రయోజనాల కోసమే రిలే దీక్షలు

- మండల ఇంటిగ్రేటెడ్ భవనాల నిర్మాణం కోసం రూ.13 కోట్ల నిధులు
-చారకొండ మండల అభివృద్ధికి ఎమ్మెల్యే వంశీకృష్ణ కృషి
- డీసీసీ ప్రధాన కార్యదర్శి బలరాం గౌడ్

తెలంగాణ పత్రిక చారకొండ అక్టోబర్ 16:

మండల కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించాలని జెఎసి పేరుతో ఒకరిద్దరు నేతల స్వప్రయోజనాల కోసమే రిలే దీక్షలు అని డీసీసీ ప్రధాన కార్యదర్శి జమ్మికింది బలరాం గౌడ్ విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చారకొండ మండలం 2016 లో ఏర్పాటు అయితే గత ప్రభుత్వం 7 ఏళ్ళు అధికారంలో ఉండి కూడ ఏమి చేయలేకపోయారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ చారకొండపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మండల



కార్యాలయాలు అన్ని ఒకేచోట ఉంటే ప్రజలకు సౌకర్యార్థం ఉంటుందని, ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల సముదాయాల ఏర్పాటుకు రూ.13 కోట్లు ప్రతిపాదించి మంజూరు కూడా చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యాలయాల నిర్మాణానికి 5 ఎకరాలు భూమి కావాల్సి ఉందని, స్థలం సేకరిస్తే పనులు ప్రారంభం అవుతుందని తెలిపారు. ఇదే కాకుండా గత ప్రభుత్వంలో బైపాస్ నిర్మించి గ్రామానికి తీరని అన్యాయం చేశారని, కానీ ఎమ్మెల్యే గ్రామంలో నుంచి సెంట్రల్ లైటింగ్ తో నాలుగు వరుసల రహదారి నిర్మించాలనే సంకల్పంతో రూ.56 కోట్లు మంజూరు చేయించడం జరిగిందని, దానికి సంబంధించిన ప్రొసీడింగ్ కూడా వచ్చిందని అన్నారు. గత ప్రభుత్వంలో గ్రామాన్ని అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురి చేస్తే మెదపని నోర్లు ప్రస్తుతం శాశ్వతమైన అభివృద్ధి పనులు చేయడానికి ఎమ్మెల్యే ప్రయత్నిస్తుంటే కొంత మంది తమ ఉనికి కోసం అరాటపడుతూ అడ్డుకోవడానికి ప్రయత్నాలు చేస్తే ప్రజలు హర్షించరని హితవు పలికారు. జేఏసి అంటే అన్ని వర్గాలు, అన్ని పార్టీలు భాగస్వామ్యం ఉండాలని కానీ ఒకరిద్దరు మాత్రం తామే జెఎసి అని ప్రకటించుకుని రిలే దీక్షలు చేయాలనుకోవడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే అని అన్నారు. రాజకీయాలకు తావు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, సహకరించడం పోయి వ్యతిరేకించడం సరికాదని అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా మండల ఇంటిగ్రేటెడ్ కార్యాలయ భవనాల నిర్మాణం, గ్రామంలో నుంచి నాలుగు వరుసల రహదారి నిర్మాణం జరుగుతుందని అన్నారు.

వాసవి క్లబ్ బిబిపేట ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



కామారెడ్డి ,అక్టోబర్ 16, (తెలంగాణ పత్రిక జిల్లా పత్రిక జిల్లా ప్రతినిధి)

అట్ల బతుకమ్మ సందర్భంగా కామారెడ్డి జిల్లా బిబిపేట మండల కేంద్రంలోని వాసం క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారంశ్రీ నగరేశ్వర కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో వాసవి క్లబ్ , వాసవి క్లబ్ మహిళలకు మరియు ఆర్యవైశ్య సంఘం మహిళలకు బతుకమ్మ సంబరాల సందర్భంగా బ్రతకమ్మల పోటీ నిర్వహించారు ఇట్టి పోటీలో చాలా బతుకమ్మలను న్యాయ నిర్ణీతలు బహుమతులు నిర్ణయించారు మొదటి బహుమతి ఇల్లెందుల లతా ఆంజనేయులు రెండవ బహుమతి బా శెట్టి పద్మ నాగేశ్వర్ కన్సోలేషన్ బహుమతి ఏర్రం విజయ శేఖర్ రెండవ కన్సోలేషన్ బహుమతి బిబిపేట గ్రామ సర్పంచ్ ఉప్పల సాత్విక సాయినాథ్ గారులకు రావడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు మురికి శ్రీనివాస్ కార్యదర్శి, రెడ్డి శెట్టి శ్రీనివాస్, వైస్ గవర్నర్ భాశెట్టి నాగేశ్వర్, వెంకటేశం తదితర వాసవి మహిళలు అందరూ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.ం

బిచ్కుంద మున్సిపాలిటీలో నూతన బార్ కేటాయింపునకు లక్కీ డ్రా

-జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి ,అక్టోబర్ 16 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కలెక్టర్ఆధ్వర్యంలో పారదర్శకంగా లక్కీ డ్రా ప్రక్రియ కామారెడ్డి జిల్లాలోని బిచ్కుంద మున్సిపాలిటీలో నూతన బార్ కేటాయింపునకు సంబంధించి శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారు. నూతన బార్ కేటాయింపునకు మొత్తం 90 దరఖాస్తులు అందినట్లు జిల్లా ఆబ్కారీ అధికారి బి. ముకుంద రెడ్డి తెలిపారు. లక్కీ డ్రా ద్వారా ఎల్లారెడ్డికి చెందిన అతినారపు భైరవ స్వామి విజేతగా నిలిచినట్లు పేర్కొన్నారు. లక్కీ డ్రాలో టోకెన్ నంబర్ 1కు బార్ కేటాయింపు లభించినట్లు వెల్లడించారు. ఈ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా ఆబ్కారీ అధికారి తెలిపారు.

దుర్గామాత ఆలయంలో అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 16:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్‌లో ఉన్న శ్రీ దుర్గామాత అమ్మవారి దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మిర్యాల గూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో ఉండాలని ఆకాంక్షించారు. దుర్గాదేవి కరుణ కటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు ప్రజలకు దేవి రాత్రి శుభాకాంక్షలు తెలిపారు. దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూజలు, అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు...

రిపోర్టర్లపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఎస్ఐ పై క్రిమినల్ చర్యలు, సస్పెండ్ చేయాలి

-రాష్ట్ర గవర్నర్, మానవ హక్కుల కమిషన్ కు జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎన్నం కిషన్ రెడ్డి ఫిర్యాదు.

జగిత్యాల, అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక)

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎస్సైపై వార్త కథనాలు రాస్తే కక్ష పూరితంగా వ్యవహరించి ఇద్దరు రిపోర్టర్లపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్సై శ్రీకాంత్ పై విచారణ జరిపి ఆయనను సస్పెండ్ చేయడమే కాకుండా, క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ గవర్నర్, మానవహక్కుల కమిషన్ చైర్మన్ కు జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి పిర్యాదు చేశారు. ఎస్సైని సస్పెండ్ చేయాలనీ కోరుతూ మెయిల్ ద్వారా జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎన్నం కిషన్ రెడ్డి శుక్రవారం రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ లకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ఇద్దరు



రిపోర్టర్లు శేఖర్, సంపత్ లను ఎస్ఐ శ్రీకాంత్ అక్రమంగా నిర్బంధించి థర్డ్ డిగ్రీ ప్రయోగించారని, అధికార దుర్వినియోగం, లంచాల వసూళ్లపై వార్తలు రాసినందుకే కక్షపూరితంగా ఈ దాడి జరిగిందని ఆయన ఆరోపించారు.ఇది పత్రికా స్వేచ్ఛపై దాడి మాత్రమే కాక మానవ హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందని, రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛ (ఆర్టికల్ 19(1)(ఖ)) కు విరుద్ధమని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.అయితే ఎస్సై శ్రీకాంత్ ను జిల్లా ఎస్పీ కార్యలయానికి అటాచ్ చేసి చేతులు దులుపుకోవద్దని,ఈ ఘటనపై సుమోటోగా కేసు నమోదు చేసి సమగ్ర విచారణ జరిపి, బాధ్యుడైన ఎస్ఐ పై శాఖాపరమైన, క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆయన పిర్యాదులో కోరారు.బాధిత విలేకరులకు న్యాయం, రక్షణ కల్పించాలని కిషన్ రెడ్డి గవర్నర్, మానవహక్కుల కమిషన్ చైర్మన్ లను కోరారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. జర్నలిస్టుల రక్షణ చట్టం అమలు దిశగా ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని ఫిర్యాదులో కోరినట్లు ఆయన తెలిపారు.ఫిర్యాదుతో పాటు దినపత్రికల్లో వచ్చిన వార్త క్లిప్పింగులను జతపరిచినట్లు కిషన్ రెడ్డి వివరిశీచారు.

భక్తిశ్రద్ధలతో సామూహిక సహస్ర కుంకుమార్చన



-సరస్వతీ దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు
-తిమ్మాయిపల్లిలో వైభవంగా శరన్నవరాత్రి వేడుకలు

సంగుసూరు, అక్టోబరు 16(తెలంగాణ పత్రిక):


మంగళ వాయిద్యాలు.. వేద మంత్రోచ్ఛారణలు.. మహిళల భక్తిపారవశ్యం.. కుంకుమార్చనలతో తిమ్మాయిపల్లి గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సరస్వతీ దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారికి సామూహిక సహస్ర కుంకుమార్చన నిర్వహించారు.

భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో రాక్ స్టార్ యూత్ అసోసియేషన్, రెడ్డి సంఘం ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితుడు అజయ్ శర్మ ఆధ్వర్యంలో మహిళలు, ఆడపడుచులు సామూహిక సహస్ర కుంకుమార్చనలో పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారికి కుంకుమ సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పురోహితుడు అజయ్ శర్మ మాట్లాడుతూ.. చదువుల తల్లి సరస్వతీ దేవి అనుగ్రహంతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తులందరిపై అమ్మవారి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాక్ స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యులు, రెడ్డి సంఘం నాయకులు, గ్రామ మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

అడవి జంతువుల వేటకై వెళ్లిన వ్యక్తి ఇంట్లో ఊహించని మలుపు

-తనిఖీల్లో వెలుగుచూసిన గంజాయి, మందుగుండు సామగ్రి

దమ్మపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 16



గ్రామ పంచాయతీ కొడిశెలగూడెం గ్రామానికి చెందిన పెనుబల్లి నాగులు అనే రైతు నాటు తుపాకీతో అడవుల్లో జంతువుల వేటకు వెళ్తున్నట్లు అటవీశాఖకు పక్కా సమాచారం అందింది. దీంతో అటవీశాఖ అధికారులు సిబ్బందితో కలిసి శుక్రవారం మధ్యాహ్నం సమయంలో నాగులు నివాసంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. నాటు తుపాకీ కోసం గాలింపు చేస్తుండగా, ప్యాక్ చేసి ఉన్న రెండు ప్యాకెట్లు అధికారులకు అనుమానాస్పదంగా కనిపించాయి. వాటి గురించి ఇంట్లో ఉన్న నాగులు భార్యను ఆరా తీయగా ఆమె సరైన సమాధానం చెప్పలేదు. అనుమానం వచ్చిన అధికారులు ఒక ప్యాకెట్‌ను విప్పి పరిశీలించగా అందులో గంజాయి ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది. వెంటనే అప్రమత్తమై ఇంట్లో క్షుణ్ణంగా శోధించగా మరో ప్యాకెట్ బయటపడింది. లభ్యమైన మొత్తం మూడు ప్యాకెట్లలో సుమారు 5 కిలోల గంజాయి ఉంటుందని సమాచారం. ఈ తనిఖీల్లో నాటు తుపాకీ నేరుగా లభించనప్పటికీ, అందులో ఉపయోగించే భారీ సామగ్రిని అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వేటకు ఉపయోగించే 52 చిన్న ఛ్రాలు, 28 పెద్ద ఇనుప ఛ్రాలు, ఒక మందుగుండు సీసా, టపాసుల మందు డబ్బా, వేటకు వాడే ప్రత్యేక హారన్, ఒక కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. ఈ విషయాన్ని ఎఫ్ఎస్ఈ భద్రయ్య ఉన్నతాధికారి అయిన ఎఫ్ఆర్ఓ శ్రీను దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఎఫ్ఆర్ఓ స్థానిక ఎస్సై రాజేష్ కుమార్‌కు సమాచారం అందించారు. స్వాధీనం చేసుకున్న గంజాయి, సామగ్రి అటవీశాఖ కార్యాలయానికి తరలించి అధికారులు పంచనామా నిర్వహిస్తున్నారు. పంచనామా అనంతరం తదుపరి చట్టపరమైన విచారణ నిమిత్తం కేసును స్థానిక పోలీసులకు అప్పగించనునట్లు తెలిసింది.

ఏడు రోజులకే సద్దుల బతుకమ్మ.. రాజగోపాలపేటలో ప్రత్యేక సంప్రదాయం

-ఆటపాటలతో మహిళల సందడి..
-పెద్ద చెరువులో బతుకమ్మల నిమజ్జనం

నంగునూరు, అక్టోబర్ 16(తెలంగాణ పత్రిక):





తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చారు. రంగు రంగుల పూల అందాలతో పండుగ శోభను నింపారు. బతుకమ్మల చుట్టూ చేరి ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేట గ్రామస్థులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మహిళల కోలాటాలు, బతుకమ్మ పాటలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

ఏడు రోజులకే సద్దుల బతుకమ్మ

రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ పండుగను తొమ్మిది రోజులపాటు నిర్వహించడం ఆనవాయితీ. అయితే రాజగోపాలపేటలో మాత్రం ఏడు రోజులకే సద్దుల బతుకమ్మ జరుపుకోవడం ప్రత్యేకతగా నిలుస్తోంది. తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయాన్ని గ్రామస్థులు కొనసాగిస్తున్నారు. తమ ఆచార వ్యవహారాలకు అనుగుణంగా పూల పండుగను ఉత్సాహంగా జరుపుకుంటున్నారు.

ఆటపాటలతో సందడి.. చెరువులో నిమజ్జనం

పలు రకాల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను మహిళలు గ్రామ కూడళ్లలో పెట్టి కేక పూజలు చేశారు. వాటి చుట్టూ తిరుగుతూ సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడారు. చప్పట్లు కొడుతూ లయబద్ధంగా ఆడారు. కుటుంబ సభ్యులు, గ్రామస్థులతో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా రాజగోపాలపేట పెద్ద చెరువు వద్దకు తీసుకెళ్లారు. చెరువు గట్టున భక్తిశ్రద్ధలతో బతుకమ్మలను ఆడిన అనంతరం నిమజ్జనం చేశారు.

ఫలహారాల పంపిణీ..

ఆత్మీయతకు ప్రతీక బతుకమ్మ వేడుకల అనంతరం మహిళలు, గ్రామస్థులు పరస్పరం ఫలహారాలు పంచుకున్నారు. ఆత్మీయతను చాటుకున్నారు. ఐకమత్యంతో పండుగను జరుపుకున్నారు. పూలను పూజిస్తూ ప్రకృతిని గౌరవించే బతుకమ్మ పండుగ గ్రామీణ జీవనంలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. రాజగోపాలపేటలో ఏడు రోజులకే సద్దుల బతుకమ్మ నిర్వహించే సంప్రదాయం గ్రామానికి ప్రత్యేక గుర్తింపును తెస్తోంది. ఇలాంటి వేడుకలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.

ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

-ప్రత్యేక పూజలు, హోమం, అన్నప్రసాద వితరణ..

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 16



చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయ ప్రాంగణంలో దేవి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు అమ్మవారు సరస్వతీ మాత రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అశోక్ గౌడ్, ఆకాష్ గౌడ్, అక్షయ్ గౌడ్, కుమ్మరి రాకేష్, భరత్ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో హోమ కార్యక్రమం నిర్వహించడంతో పాటు భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. చిన్న శంకరంపేట మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

నూతన ప్రెస్ క్లబ్ సభ్యులకు ఘన సన్మానం

ఇదే కార్యక్రమంలో నూతనంగా ఏర్పాటైన చిన్న శంకరంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అరుణ్ యాదవ్, ఉపాధ్యక్షులు కుమ్మరి నవీన్. మురళి .ప్రధాన కార్యదర్శి గిరికల యాదగిరి.గౌరవ అధ్యక్షుడు ప్రభాకర్, కోశాధికారి నరేష్ గౌడ్, కార్యదర్శి భూమయ్య, ప్రచార కార్యదర్శి లక్ష్మణ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు. మరియు మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ దుర్గామాత కృపతో గ్రామ ప్రజలతో పాటు ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు, ప్రతికూల పరిస్థితులు తొలగిపోయి, సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పుష్కలంగా పండాలని, రైతులు సంతోషంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. గ్రామంలో ప్రజలందరూ ఐకమత్యంతో ఉండాలని, అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. భక్తి, ఆధ్యాత్మిక వాతావరణంలో సాగిన ఈ ఉత్సవాలతో చిన్న శంకరంపేట మండల కేంద్రంలో పండుగ సందడి నెలకొంది.

అనారోగ్యంతో బాధపడుతూ ఓ ఐ సి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న అన్మాస్ పల్లి సర్పంచ్

నేనావత్ శీను నాయక్ సతీమణి నీ పరామర్శించిన కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జయపాల్ యాదవ్

కల్వకుర్తి అక్టోబర్ 16 తెలంగాణ పత్రిక





అనారోగ్యంతో హైదరాబాద్ ఓఐసి హాస్పిటల్ లో అన్మాస్పల్లి సర్పంచ్ నేనావత్ శీను నాయక్ సతీమణి చికిత్స పొందుతున్నారు ఈ విషయం తెలుసుకున్న కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జయపాల్ యాదవ్ శీను నాయక్ సతీమణి నీ పరామర్శించి ఆరోగ్య బాగోగులు తెలుసుకోవడం జరిగింది ఓవైసీ హాస్పిటల్ డాక్టర్ ప్రభాకర్ ను కలిసి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని కోరడం జరిగింది ఉప సర్పంచ్ ఖ్యాతిక మహేష్ యాదవ్ వార్డు నెంబర్లు ప్రశాంతు దేవ శివ సీనియర్ నాయకులు బ్రహ్మ శ్రీనివాస్ నరేష్ రాములు తదితరులు పాల్గొన్నారు

చొప్పదండి పట్టణంలో ని మహాలక్ష్మి వైన్స్ లైసెన్సు రద్దు చేయాలి

కరీంనగర్ జిల్లా అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)



చొప్పదండి పట్టణ కేంద్రంలోని మహాలక్ష్మి వైన్స్ రామడుగు మండల కేంద్రంలో ని మహాలక్ష్మి వైన్స్ ల పై నిర్వహణపై సమగ్ర విచారణ చేపట్టి నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయలు జరుపుతున్నారని సంబంధిత యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోని వైన్స్ లైసెన్స్ రద్దు చేయాలని కోరుతూ రూరల్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కి తెలంగాణ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చొప్పదండి రామడుగు విడుదల ప్రాంతాల్లోని మహాలక్ష్మి వైన్స్ ల నుంచి బెల్ట్ షాపుల ద్వారా పెద్ద ఎత్తున మద్యం విక్రయాలు జరుగుతున్నాయని ఆరోపించారు ఎక్సైజ్ శాఖ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు విచ్చలవిడిగా నడుస్తుండటంతో కల్తీ మద్యం సులభంగా అందుబాటులోకి వస్తోందన్నారు. నాణ్యత లేని మద్యం సేవించడం వల్ల ప్రజల ఆరోగ్యం క్షీణించడంతో పాటు అనేక మంది అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.మద్యం వ్యసనం కారణంగా కుటుంబాల్లో కలహాలు పెరగడం, మహిళలు, చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కోవడం, కుటుంబాల ఆర్థిక పరిస్థితి దెబ్బతినడం జరుగుతోందన్నారు. రోజువారీ కూలీలు, పేద కుటుంబాలకు చెందిన వ్యక్తులు తమ సంపాదనలో గణనీయమైన భాగాన్ని మద్యం కోసం ఖర్చు చేస్తుండటంతో కుటుంబాల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. అక్రమ బెల్ట్ షాపులను గుర్తించి వెంటనే మూసివేయడంతో పాటు నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి కుమార్ తెలంగాణ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కాశిపాక అజయ్ పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి గోపిని మల్లేష్ పట్టణ కార్యదర్శి మొగలిసేన తదితరులు పాల్గొన్నారు

జానకినగర్‌లో శ్రీ సరస్వతీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన కాళికా మాత

-భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు.. వైభవంగా ఐదో రోజు ఉత్సవాలు

సూర్యాపేట । అక్టోబర్ 16 । తెలంగాణ పత్రిక । జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్





సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం జానకినగర్ గ్రామంలో సుమారు 250 సంవత్సరాల చరిత్ర కలిగిన ఇలవేల్పు కాళికా మాత ఆలయంలో శుక్రవారం ఐదో రోజు ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. వంశపారంపర్యంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆలయ ప్రధాన పూజారి భట్టు దేవకృష్ణ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా శ్రీ దుర్గాదేవి అమ్మవారు, శ్రీ కాళికాదేవి అమ్మవారు శ్రీ సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా అమ్మవారికి వివిధ పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. భక్తులు భక్తిపారవశ్యంతో పూజలు నిర్వహించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. సుమారు రెండున్నర శతాబ్దాలుగా గ్రామ ప్రజల ఇలవేల్పుగా పూజలందుకుంటున్న కాళికా మాత ఆలయంలో ఉత్సవాలు సంప్రదాయబద్ధంగా కొనసాగుతుండటంతో గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

రైతులకు 16 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలి

-బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా శాఖ డిమాండ్.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబర్ 16.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బిజెపి పార్టీ కార్యకర్తలు రైతులు పాల్గొని. రైతులకు 16 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో భువనగిరి డీఈ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఎన్నికల సమయంలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రస్తుతం విద్యుత్ కోతలు, లోవోల్టేజీ సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని కిసాన్ మోర్చా నాయకులు విమర్శించారు. విద్యుత్ అంతరాయాలతో పంటలు ఎండిపోతున్నాయని, వోల్టేజీ హెచ్చుతగ్గుల కారణంగా వ్యవసాయ బోరు మోటార్లు, స్టార్టర్లు కాలిపోయి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు నర్సింహా యాదవ్ మాట్లాడుతూ, రైతులకు పగటిపూట కనీసం 12 గంటల త్రీ-ఫేజ్ విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కోతలు, లోవోల్టేజీ కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించడంతో పాటు, కాలిపోయిన ప్రతి వ్యవసాయ మోటారుకు రూ.10 వేల చొప్పున మరమ్మతు ఖర్చులు ప్రభుత్వం భరించాలని కోరారు. తెలంగాణలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను అమలు చేయాలని, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యుత్ రంగానికి సంబంధించిన అప్పులు, ప్రాజెక్టులు, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చొక్కారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తునికి దశరథ, ఉపాధ్యక్షుడు పాండు రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కందుల తానేష గౌడ్, బీజేపీ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం కామారెడ్డి నియోజకవర్గ నూతన కమిటీ ఏర్పాటు

-కమిటీ చైర్మన్ గా ఐరేని నర్సయ్య ఏకగ్రీవంగా ఎన్నిక



కామారెడ్డి ,అక్టోబర్ 16,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి నియోజకవర్గ పద్మశాలి సంఘం నూతనంగా ఏర్పాటు చేసినట్లు దోమకొండ సర్పంచ్ ఐరేని నరసయ్య శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్వీనర్ గా ఐరేని నరసయ్య, కో కన్వీనర్ గా చాట్ల రాజేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నిక అవడం జరిగిందన్నారు. అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు చేనేత సహకార సంఘం అధ్యక్షులు ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారని వివరించారు. నూతనంగా ఎన్నికైన కన్వీనర్ ఐరేని నరసయ్య మాట్లాడుతూ చేనేత సహకార సంఘ సభ్యులకు కార్డులు, పెన్షన్లను ప్రభుత్వం ద్వారా మంజూరు చేసేందుకు కమిటీ ద్వారా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పద్మశాలీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, రాజకీయంగా ఎదగాలని, సహకార సంఘాలు బలోపేతం అయ్యేవిధంగా తోడ్పాటును అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అన్ని మండలాల సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

హెగ్డోలిలో మత్తడి పోచమ్మ నూతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 16.



పోతంగల్ మండలంలోని హెగ్డోలి గ్రామంలోని మత్తడి పోచమ్మ నూతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు మహిళలందరూ కలిసి ఘనంగా నిర్వహించారు. అత్యంత వైభవంగా, గ్రామ మహిళలు గ్రామ పెద్దలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు చేసి గ్రామ మహిళలందరూ కలసి హోమాలు నిర్వహించారు. అనంతరము పోచమ్మ తల్లి విగ్రహానికి, పూలమాలలు, నిమ్మకాయల దండలతో సుందరంగా అలంకరించి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం చేశారు. అమ్మవారి ఎదుట ప్రమిదలతో దీపారాధన చేసి, కొబ్బరికాయలు కొట్టి, పసుపు-కుంకుమలతో మహిళలు విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామ పెద్దలు ఈ సందర్భంగా మాట్లాడుతూ..... అమ్మవారి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని వారు కోరారు.

బాన్సువాడ పట్టణంలో స్వీట్ షాపులు, బేకరీలపై ప్రత్యేక తనిఖీలు



కామారెడ్డి ,అక్టోబర్ 16, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

భారతీయ స్వీట్లు మరియు బేకరీ ఉత్పత్తులపై ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా, ఈరోజు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ విక్రమ్ బాన్సువాడ పట్టణంలోని పలు స్వీట్ షాపులు , బేకరీలలో తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా పలు ఆహార వ్యాపార సంస్థలు రిజిస్ట్రేషన్ / లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్నట్లు గుర్తించడం జరిగింది. అలాగే పలు పరిశుభ్రత లోపాలు కూడా గుర్తించబడ్డాయి. తనిఖీలలో అనుమానాస్పదంగా ఉన్న ఆహార నమూనాలను అక్కడికక్కడే సేకరించి విశ్లేషణ నిమిత్తం ల్యాబొరేటరీకి పంపడం జరిగింది. పరిశుభ్రత పాటించని ఎఫ్ ఎస్ ఏ ఐ లైసెన్స్ / రిజిస్ట్రేషన్ లేని ఆహార వ్యాపార నిర్వాహకులకు నోటీసులు జారీ చేయడం జరిగింది. ప్రజలు పరిశుభ్రత పాటించే దుకాణాల నుండి మాత్రమే ఆహార పదార్థాలు కొనుగోలు చేయాలని, అలాగే కొనుగోలు చేసే ముందు లేబుల్స్ ను సరిగ్గా చదివి తెలుసుకోవాలని సూచించడమైనది.

యూసుఫ్ పేటలో ఘనంగా అట్ల బతుకమ్మ వేడుకలు

-పూల పరిమళాలు.. అట్ల నైవేద్యాలు
-రంగురంగుల పూలతో పరవశించిన యూసుఫ్ పేట..



పాపన్నపేట, అక్టోబర్ 16:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండల పరిధిలోని యూసుఫ్ పేట గ్రామంలో అట్ల బతుకమ్మ వేడుకలను శుక్రవారం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించారు. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలైన ఉత్సవాల్లో భాగంగా అట్ల బతుకమ్మ రోజున ఆడపడుచులు, మహిళలు ఉదయమే లేచి రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. సాయంత్రం వేళల్లో ఆయా వీధుల్లో బతుకమ్మలను ఒకచోట చేర్చి, వాటి చుట్టూ మహిళలందరూ చేరి చప్పట్లు కొడుతూ బతుకమ్మ పాటలు పాడారు. బతుకమ్మ ఆడిన అనంతరం మహిళలు ఆడపడుచులు బతుకమ్మలను భక్తిశ్రద్ధలతో సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల విఫలమైంది

-బిక్కనూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కుంచాల శేఖర్

కామారెడ్డి, అక్టోబర్ 16, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బిక్కనూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కుంచాల శేఖర్ విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం దోమకొండ మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరోగ్యానికి తో పాటు రైతులకు ఇచ్చే సంక్షేమ పథకాలు అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రైతులకు ఉచిత కరెంటు అందించలేకపోతుందని ఫలితంగా రైతులు తమ పంటలను ఎలా కాపాడుకోవాలో అర్థం కాలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలోముత్యంపేట్ సింగిల్ విండో మాజీ చైర్మెన్ కోడిప్యాక తిరుపతి గౌడ్, మండల మాజీ ప్రధాన కార్యదర్శి బొమ్మెర శ్రీనివాస్, దోమకొండ మాజీ పట్టణ అధ్యక్షులు బోరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎటు చూసినా కరెంటు కోతలు,ఎండిన పంటలుచేతికొచ్చిన పంట కరెంటు కోతలతో నీళ్లు పారక ఎండిపోతే పశువులను మేపుతున్న పరిస్థితులు రాష్ట్రంలో రైతులు మరియు ప్రజలు కరెంటు కష్టాలతో అల్లాడిపోతున్నారు. కరెంటు ఎప్పుడు వస్తుందోఎప్పుడు పోతుందోఎవరికి తెలియని పరిస్థితి కరెంటు సరిగ్గా లేక మోటార్లు కాలిపోతున్నాయి, ట్రాన్స్ఫార్మర్లు పేలిపోతున్నాయి. పొలాలకు నీళ్లు పెట్టుకోవడానికి రైతులు అర్ధరాత్రులు కూడా ఎదురుచూడాల్సిన పరిస్థితి. ఇన్ని జరుగుతుంటే మన ముఖ్యమంత్రికి ముందస్తు ప్రణాళిక లేదు. సమస్యను ఎలా పరిష్కరించాలనే చిత్తశుద్ధి లేదు.కరెంటు కోతలన్నింటికీ కారణం ఎల్లీనో అని ప్రకృతి పరిస్థితుల వల్ల ఈ సమస్య వచ్చిందని,ప్రజలను మరియు రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుంది. కెసిఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రం ఎంతో సుభిక్షంగా ఉండేది. అప్పుడు కెసిఆర్ వ్యవసాయాన్ని పండగ చేశారు. కానీ ఈ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయాన్ని దండగ చేసే ప్రయత్నం చేస్తున్నారు. మేము టిఆర్ఎస్ పార్టీ తరపున ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయానికి 18 గంటలు సక్రమంగా కరెంట్ సరఫరా చెయ్. చేతకాకపోతే ముఖ్య మంత్రి పదవికి రాజీనామా చేయ్ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అని కాకుండా రాక్షస పాలన నడుస్తుందనడానికి నిదర్శనం ప్రస్తుత పరిస్థితులు అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు జనగామ నరేష్,అరుట్ల అనిల్, వెన్నెల సిద్దరాములు,మాజీ ఉప సర్పంచ్ గజవాడ శ్రీకాంత్, సలీం,కానుగంటి నాగరాజు,మన్నె సాయిరెడ్డి,ముదాం గంగయ్య,బోరెడ్డి నాగరాజు రెడ్డి,చిట్యాల రాజిరెడ్డి,బుర్రి రవి,కూర చంద్రం, మహేందర్ గౌడ్,నీల శ్రీనివాస్,ఐరేణి రాజేందర్,బొమ్మెర గంగాధర్,బీసు సతీష్,మల్లెబోయిన రాజు, రంగోల్ మైసాగౌడ్, ఆశం యష్పాల్,బెంజరం మధుసూదన్, ఆశబోయిన రమేష్,అంజయ్య,సురేందర్ రెడ్డి,గోపి,చెన్నుగారి నర్సింలు,బొబ్బసాని శంకర్,సాయబుగారి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన సేవలు అందించడంలో రెడ్‌క్రాస్ సొసైటీ ముందుండాలి

-జిల్లాలో రెడ్‌క్రాస్ రక్తనిధి కేంద్రం ఏర్పాటుకు త్వరలో స్థలం కేటాయింపు
-కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి ,అక్టోబర్ 16 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడి హోదాలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిథిగా పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మానవతా సేవలకు ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. సమాజంలోని పేదలు మరియు ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని నూతన కార్యవర్గ సభ్యులకు సూచించారు. రక్తం అవసరమైన వారికి సకాలంలో అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రక్తదానంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ప్రత్యేక రెడ్‌క్రాస్ రక్తనిధి కేంద్రం ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం తరఫున వీలైనంత త్వరగా స్థలం కేటాయిస్తామని కలెక్టర్ ప్రకటించారు. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే అత్యవసర సమయాల్లో రోగులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ పిలుపునకు స్పందించిన జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ నూతన చైర్మన్ ఎం. సంజీవరెడ్డి రక్తనిధి కేంద్రం నిర్మాణ పనుల నిమిత్తం రూ. 5 లక్షల విరాళాన్ని ప్రకటించారు.నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంరెడ్‌క్రాస్ జిల్లా కార్యవర్గంలో చైర్మన్‌గా ఎం. సంజీవరెడ్డి, వైస్ చైర్మన్‌గా గోనేకర్ దస్థిరాం, కోశాధికారిగా గడ్డం రమేష్ రెడ్డి, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యునిగా ముసుకు జైపాల్ రెడ్డి ప్రమాణం చేశారు. వీటితో పాటు కార్యవర్గ సభ్యులుగా దత్తాద్రి, గోవర్ధన్, శ్రీధర్, కృష్ణ, కుసుమ శ్రీకాంత్, సదాశివరెడ్డి, నాగరాజుగౌడ్, వెంకట్ రెడ్డి, బాలచంద్రం, కిరణ్, మరవెని రాజన్నలు ప్రమాణ స్వీకారం చేయగా మొత్తంగా 15 మంది సభ్యులతో కూడిన నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వై.ఎన్. గిరి, జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ డాక్టర్ శశికుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటి, జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్, జిల్లా నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులకు అధికారిక ధ్రువీకరణ పత్రాలు అందజేసి, శాలువాలు మరియు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.

సరస్వతీదేవి అలంకారంలో దర్శనమిచ్చిన జయదుర్గా మాత

-విద్యానగర్‌లో వైభవంగా సామూహిక సరస్వతీ పూజలు. చిన్నారులకు అక్షరాభ్యాసం.

జగిత్యాల,అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక)



జగిత్యాల పట్టణంలోని విద్యానగర్‌లో కొలువైన జయదుర్గా మాత ఆలయంలో శుక్రవారం సామూహిక సరస్వతీ పూజలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. జయదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో అమ్మవారు చదువుల తల్లి సరస్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చి అభయప్రదాయినిగా నిలిచారు. తెల్లని వస్త్రధారణలో, చేతిలో వీణ, పుస్తకం ధరించి హంసవాహినిగా అలంకరించిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం అమ్మవారి నామస్మరణతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ పవిత్ర సందర్భంగా ఆలయ ప్రాంగణంలో చిన్నారులకు సామూహికంగా అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్చకుల ఆధ్వర్యంలో చిన్నారుల చేత పలకలపై అక్షరాలు రాయించి, వారి విద్యాభ్యాసం విజయవంతం కావాలని ఆశీర్వదించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం అమ్మవారిని ప్రార్థించారు.

ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి.

ఈ మహోత్సవానికి హైకోర్టు అడ్వకేట్ అజయ్ రెడ్డి అన్నప్రసాద దాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల మధ్య నిరాడంబరంగా గడిపిన ఆయన స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించి తన భక్తిభావాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ హరిచరన్ రావు, జున్ను రాజేందర్, జయదుర్గా సేవా సమితి నిర్వాహకులు ముసిపట్ల లక్ష్మీనారాయణ, దాసరి దామోదర్, నలువాల శ్రీకాంత్, దాసరి శేఖర్, అలిశెట్టి కిషన్బిట్టు, గాదే కార్తీక్, సింగారావు, నడిపి గంగారాం, ఫణి భూషణ్, ప్రసన్న, శ్రీరామ్, భగీరథ, నాలువాలా భగీరత్, అలిశెట్టి సాయి భూషణ్, సాయి, హరీష్, రామ్ చందర్, ద్యావానపల్లి శంకర్, మాధురి, ఆయాన్స్, ఆధ్వి తదితర యువజన సభ్యులు పాల్గొన్నారు.పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. చిన్నారుల అక్షరాభ్యాసం, సామూహిక పూజలతో ఆలయ పరిసరాలు భక్తిమయంగా మారాయి.

రైతుకి ఎలాంటి సమస్యలు లేనప్పుడే ...దేశం బాగుంటుంది

-ఏఐకేఎస్ మహాసభల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి

మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 16,:(తెలంగాణ పత్రిక):-



రైతులు సమస్యలు లేకుండా సంతోషంగా జీవించినప్పుడే దేశం బాగుపడుతుందని రైతు సంఘం జాతీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సుందరయ్య పార్కులో ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రాతఃకాల వ్యాయామానికి వచ్చిన వారికి జాతీయ మహాసభల కరపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుకు గిట్టుబాటు ధర, అప్పుల నుంచి విముక్తి, సాగునీరు, నాణ్యమైన విత్తనాలు, గౌరవప్రద జీవితం లభించినప్పుడే వ్యవసాయ రంగం బలోపేతమవుతుందన్నారు. నల్లగొండలో జరగనున్న 36వ, ఏఐకేఎస్ జాతీయ మహాసభలు రైతాంగ సమస్యలను జాతీయ స్థాయిలోచర్చించడానికి, భవిష్యత్తు రైతు ఉద్యమాల దిశను నిర్ణయించడానికి ఒక ముఖ్య వేదికగా నిలవనున్నాయన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు ఉద్యమాన్ని బలోపేతం చేయడం ,రైతుల రుణభారాన్ని తగ్గించే చర్యలను కోరడం, ఎరువులు, విత్తనాల ధరల నియంత్రణ కోసం డిమా ండ్, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యలకు పరిష్కారాలు కోరడం, సాగునీరు, పంటల బీమా, పంట నష్టపరిహారంపై ప్రభుత్వాలను ఒత్తిడి చేయడ ం, రైతు సంఘాల మధ్య ఐక్యతను పెంపొందించడం. భవిష్యత్తులో చేపట్టాల్సిన రైతాంగ ఉద్యమాలకు కార్యాచరణ రూపొందించడం జరు గుతుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు సిఐటియు నాయకు డు ఎం రవి నాయక్, సామాజికవేత్త డాక్టర్ జె.రాజు, యోగా గురువు సిద్దయ్య పాల్గొన్నారు.

పాము కాటుకు గురైన వృద్ధురాలు ఎంజీఎంకు తరలింపు

ధర్మసాగర్, అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక):



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం జానకీపురం గ్రామానికి చెందిన కాలేశ్వరం నర్సమ్మ (65) ఇంటి వద్ద పాము కాటుకు గురయ్యారు. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమా చారం అందించారు.సమాచారం అందుకు న్న ధర్మ సాగర్ 108 అంబులెన్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని నర్సమ్మకు ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఈ అత్యవసర సేవల్లో 108 అంబులెన్స్ ఈఎంటీ దినేష్, పైలట్ ప్రవీణ్ పాల్గొన్నారు.

దోమకొండను సందర్శించిన హైదరాబాద్ టీం



కామారెడ్డి ,అక్టోబర్ 16 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ మండలంలో ఉన్న శ్రీ చాముండేశ్వరి మహిళ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ ద్వారా చేపడుతున్న కార్యక్రమంలో హైదరాబాద్ సెర్ప్ ఆఫీస్ నుండి టీం శుక్రవారం రావడం జరిగింది మండలంలోని ఎంపీడీవో మధురిమ ఎమ్మార్వో స్వప్నతో గోదాం కొరకు మొక్కజొన్న ప్రాసెసింగ్ యూనిట్ కొరకు చర్చించడం జరిగింది. గ్రామాల్లో మొక్కజొన్న పండిస్తున్న రైతులతో మాట్లాడడం జరిగినది. మంచి రేటు వస్తే ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని రైతులు తెలుపడం జరిగినది. కార్యక్రమంలో మార్కెటింగ్ సీనియర్ మేనేజర్ మారుతి ,యశ్వంత్ టెక్నికల్ సపోర్ట్ ప్రతాప్ కుమార్, ఏటీఎం శ్రీనివాస్, సీఈవో రవి కుమార్, వివో సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్ఎచ్ఎం ఉద్యోగుల నిరవధిక సమ్మెకు టీఎన్జీఓ
వైద్య ఆరోగ్య ఉద్యోగ సంఘాల సంఘీభావం

జగిత్యాల అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక)



రాష్ట్ర ఎన్ఎచ్ఎం జేఏసీ పిలుపుమేరకు జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులు తమ న్యాయమైన హక్కుల సాధన కోసం చేపట్టిన నిరవధిక సమ్మెకు జగిత్యాల జిల్లాలోని ఉద్యోగ సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా టి ఎన్ జి ఒ, టీజీజేఏసీ జగిత్యాల జిల్లా చైర్మన్ ఎం.నాగేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి సమ్మె శిబిరాన్ని సందర్శించి ఎన్ ఎచ్ ఎం ఉద్యోగులకు మద్దతు ప్రకటించారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు.అనంతరం ఎన్ ఎచ్ ఎం హెల్త్ సొసైటీ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని టిఎన్జిఓ జిల్లా అధ్యక్షుల నాగేందర్ రెడ్డికి ఉద్యోగుల తరపున సమర్పించారు.ఉద్యోగుల సమస్యలను సెంట్రల్ టీజీఇజేఏసీ చైర్మన్ మారం జగదీశ్, కార్యదర్శి ముజీబ్ హుస్సేన్ దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఉద్యోగుల క్రమబద్ధీకరణ, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత, సకాలంలో వేతనాల చెల్లింపు, వార్షిక ఇంక్రిమెంట్లు, ఆరోగ్య భద్రత,పి ఆర్ సి బకాయిల విడుదల తదితర డిమాండ్లను వినతిపత్రంలో పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో టీజీఇజేఏసీ జిల్లా ట్రెజరర్ శ్రీ షాహిద్ బాబా, తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ సెంట్రల్ ఫోరం జిల్లా అధ్యక్షులు, టీఎన్జీవోస్ జిల్లా జాయింట్ సెక్రటరీ ఏనుగంటి రాజేశం, కార్యదర్శి కుతుబుద్దీన్,తెలంగాణ మెడికల్ అండ్ డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ శ్రీకాంత్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏఎంఓ సత్యనారాయణ,ఎ.శ్రీధర్, నరేందర్, శ్యాంసుందర్, మురళీధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్న ఎన్ ఎచ్ ఎం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగ సంఘాల నాయకులు కోరారు.

భక్తిశ్రద్ధలతో గ్రామదేవతల ఆలయాల భూమిపూజ



-కురుమ సంఘం ఆధ్వర్యంలో పూజల్లో పాల్గొన్న పాత్రికేయ మిత్రులు

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం అక్టోబర్ 16,(తెలంగాణ పత్రిక)





శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీలో కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప స్వామి మందిర ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న ఎల్లమ్మ, పోచమ్మ, ఈదమ్మ, చౌడేశ్వరి దేవతల ఆలయాల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కురుమ సంఘం కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన పాత్రికేయ మిత్రులు రాజా రవి, సురభి వెంకటేశ్వరరావు, బోయపాటి రాజేష్, అనిల్ బాబు, రామకృష్ణ ఈ కార్యక్రమానికి హాజరై భూమిపూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కొబ్బరికాయ కొట్టి, భూమాతకు నవధాన్యాలు సమర్పించి, పూలు చల్లి నమస్కరించారు. నూతన ఆలయాల నిర్మాణం ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా సాగాలని, గ్రామదేవతల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థించారు. గ్రామదేవతల ఆలయాల నిర్మాణం ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలవడంతో పాటు, సంప్రదాయాలు, సంస్కృతిని భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. కురుమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ఆలయ నిర్మాణ కార్యక్రమం స్థానిక భక్తుల్లో ఆనందాన్ని నింపింది. భక్తుల సహకారంతో ఆలయాల నిర్మాణం పూర్తిచేసి, భవిష్యత్తులో మరిన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలనే ఆకాంక్షను సంఘం సభ్యులు వ్యక్తం చేశారు.

కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

-తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిన ఆసుపత్రి సిబ్బంది



తెలంగాణ పత్రిక, అక్టోబర్ 16, నాగార్జునసాగర్ టౌన్:

నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్ కాలనీ కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ అనిత రాణి ఆధ్వర్యంలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర ఉద్యోగులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాలు చేసుకున్నారు. దీంతో ఆసుపత్రి ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. విధి నిర్వహణలో నిత్యం నిమగ్నమై ఉండే సిబ్బంది ఒకచోట చేరి సంప్రదాయ వేడుకల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు జీవన విధానానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను జరుపుకోవడం ద్వారా ఆసుపత్రి సిబ్బంది తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ వేడుకలు సిబ్బందిలో ఆనందోత్సాహాలను నింపాయి. ఆసుపత్రి ఆవరణలో సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ వేడుకలు పండుగ వాతావరణాన్ని కల్పించాయి. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని సిబ్బంది పేర్కొన్నారు.

విబిజి రామ్ జీ పథకం ద్వారా అర్హులందరూ ఉపాధి పొందాలి

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక)



విబిజి రామ్ జీ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపాధి పొందాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పిలుపునిచ్చారు. శుక్రవారం భైంసా పట్టణంలోని సురలోక గార్డెన్స్ ఫంక్షన్ హాలులో, జోన్ 4, 5 లకు సంబంధించి విబిజి రామ్ జీ పథకం అమలుపై గ్రామీణ స్థాయి సూక్ష్మ ప్రణాళికపై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఎల్ నినో వల్ల వ్యవసాయం తీవ్ర ప్రభావానికి లోనైందని అన్నారు. పంటల దిగుబడి తగ్గిపోయిందని, వ్యవసాయ రంగంలో ఉపాధి అవకాశాలు కూడా తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఆర్థిక ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు, నీటి సంరక్షణ పద్ధతులను బలోపేతం చేసేందుకు విబిజి రామ్ జీ పథకం ఒక చక్కని అవకాశం అని వివరించారు. జాబ్ కార్డు కలిగిఉన్న ప్రతి ఒక్కరు 125 రోజుల పని దినాలు పొందాలని సూచించారు. దీని ద్వారా పేదలకు ఆర్థిక స్వాంతన చేకూరుతుందని చెప్పారు. విబిజి రామ్ జీ కార్యక్రమం కింద పెద్ద ఎత్తున నీటి సంరక్షణ పనులను చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం అధిక ఉష్ణోగ్రతలు, లోటు వర్షపాతం కారణంగా భూగర్భ జలాలు తగ్గిపోయాయని, జలాశయాల్లో కూడా నీటి లభ్యత తక్కువగా ఉందని, నీటి సంరక్షణ చర్యలు పాటించడం ద్వారా భూగర్భ జలాల సంరక్షణకు తోడ్పడడం తోపాటు భవిష్యత్తు అవసరాలకు నీటి వనరులను కాపాడినట్లవుతుందని తెలిపారు.

విబిజి రామ్ జీ ద్వారా ఉపాధి పొందేలా ప్రజల్ని అధికారులు ప్రోత్సహించాలి:

లిముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ లివిబిజి రామ్ జీ పథకం ద్వారా అర్హులైన ప్రజలందరూ ఉపాధి పొందేలా ప్రజలను అధికారులు ప్రోత్సహించాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. నినో ప్రభావం చేత ప్రస్తుతం ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయని, విబిజి రామ్ జీ పథకం ద్వారా ప్రజలకు ఉపాధి కల్పిస్తే వారికి ఊరట లభిస్తుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు విబిజి రామ్ జీ పథకం గురించి విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఈ పథకం ద్వారా రైతులు తమ వ్యవసాయానికి సంబంధించి పనులను కూడా చేసుకునేందుకు వీలు ఉంటుందని వివరించారు. నీటి సంరక్షణ పనులను చేపట్టేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ సుధాకర్, డిఆర్డిఓ విజయలక్ష్మి డిపిఓ శ్రీనివాస్, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీర్ తుకారాం, తహసిల్దార్ శశిభూషణ్, ఎంపిడివో పుష్పలత, ఇతర అధికారులు, ఆయా గ్రామాల సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు, విబిజి రామ్ జీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

